THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

OFFICIAL REPORT

Fifteenth day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 6th September, 1969.

The House met at Half-Past Eight of the Clock.

(*Mr. Speaker in the Chair*)

ORAL ANSWERS TO QUESTIONS

MISSING OF FILES IN DEPUTY REGISTRAR'S OFFICE VIZAG

421—

* 890 (2569) Q.—Sri R. Mahananda (Darsi) .—Will hon. the Chief Minster be pleased to state·

(a) whether it is a fact that Deputy Registrar of Co-operative Societies, Visakhapatnam reported to the Joint Registrar that 187 Execution Petitions and 112 Arbitration references involving an amount of Rs. 68,000 are missing in the office;

(b) whether it has been detected by any Special Deputy Registrar;

(c) who is responsible for all these missing files; and

(d) whether they have been sagain built up and at what stage the matter stands ?

(The Minister for Finance deputised the Chief Minister and Answered the Questions.)

The Minister for Finance (Sri K. Vijayabhaskara Reddy) :— The Deputy Registrar of Co-operative Societies, Visakhapatnam during physical verification of execution petitions and Arbitration references pending in his Office and with the out-door staff, noticed during 1964-65 that certain Execution Petitions and Arbitration References were missing· After reference to the concerned Societies and Old records it was finally found that 807 Execution Petitions, involving an amount of Rs 1,31,927 and 96 Arbitration References, involving an amount of Rs 29,906 were missing·

(c) Certain Co-operative Sub-Registrars, Sale Officers, Co-operative Inspectors and the section clerks were found responsible, for

the loss of the files. Appropriate disciplinary action is being taken against those responsible.

(d) The Deputy Registrar of Co-operative Societies has entrusted the work of reconstruction of the missing files, wherever balances are outstanding recovery, or taking other appropriate action against four Co-operative Sub-Registrars. The Collector(Co-operation) Visakhapatnam is pursuing action in the matter

(శ్రీ) పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :— ఇవి ఎప్పుడు మిస్ అయినవి ? వారి మీద తీసుకున్న చర్య ఏమి ?

(శ్రీ) కె. విజయ భాస్కర రెడ్డి :—చాల సంవత్సరాలుగా ఉన్నాయి. కాని 64-65 లో డిక్లెక్టు చేయబడింది.

Sri D. Venkatesam :—What kind of action has been taken by the Government against the defaulters and what is the amount that has been recovered at least from those who are responsible for it ?

(శ్రీ) కె విజయభాస్కర రెడ్డి :— వారిపైన ఏక్షను సస్పెండు చేయడమా ఏమిటి అని ఆలోచిస్తున్నారు. కాని రికవరిలో 100 పిటిషనులు ఉన్నాయి కాబట్టి ఎగ్జాట్ ఎమౌంటు చెప్పలేను.

(శ్రీ) కె. గోవిందరావు (అనకాపల్లి) :— 64-65 లో డిక్లెక్టు చేశారు. నాలుగు సంవత్సరాలయింది. వారిపై ఏక్షను తీసుకుని రికవరు చేయకపోవడానికి కారణమేమి ?

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి — దాదాపు 14 గురు సి. యస్. ఆర్ లపై ఇన్స్పెక్టరుల పైన చర్యతీసుకుంటున్నారు ఇవన్ని మిస్ అయినప్పుడు ఒరిజినల్ గా ఏ క్రెడిట్ సొసైటియో తెలుసుకుని దానిపరిస్థితి తెలుసుకోనడానికి ఆలశ్యమయింది. ఇపుడు చర్య తీసుకుంటున్నారు.

(శ్రీ) జి. వెంకటరెడ్డి (పరచూర్) :—లక్ష 29 వేలు రూపాయలు పోయింది. నాలుగు సంవత్సరాలయింది. Is it not the duty of the Government to suspend them immediately and conduct an inquiry keeping quiet for four years without taking any action, is it not bad on the part of the Government ?

Sri K. Vijayabhaskara Reddy :—There is reason for this anxiety. It is not a thing which has happened in one officer's time. The responsibility has to be fixed on all the people concerned. Nearly, 15 to 16 C.S R's and others are involved. To fix responsibility take some time. They are all missing for some years. To find out how many are missing, what is the amount involved, who are responsible and all that takes time. Now action is being taken.

(శ్రీ) పి. ఒ. సత్యనారాయణరాజు (ఎమ్మిగనూర్). — అధ్యక్షా, ఆఫీసరులు చెప్పారు. వారిపేర్లేమి ? వారిమీద తీసుకున్న చర్యఏమి ?

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి :— 16-17 మంది సి. యస్. ఆర్ లు ఇనస్పెక్టరులు ఉన్నారు. వారి పేరులు ఇక్కడ లేవు Collector, Visakhapatnam is personally taking interest and taking action.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు) :— మంత్రిగారు చెప్పేది చూస్తే ఇది ప్రి-ప్లాన్డ్‌గా, మిస్ఎప్రోప్రియేషను చేసినట్లు తెలుస్తోంది. చాలచోట్ల ఇలాంటివి జరుగుతున్నాయి. ఇలాగ జరగకుండా ఏదయినా చేయడానికి ఏమయినా చేస్తారా? డిలె ఇన్ జడ్జిమెంట్ అనేది తమకు తెలుసు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— ఆడిటింగు ప్రతిసంవత్సరము జరిగితే బాగుంటుంది. సొసైటీ ఆడిటింగు ప్రతి సంవత్సరము జరిగితేగాని ఇటువంటివి పోవని నా భావము.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) : — అధ్యక్షా, యీ రిజిస్ట్రారుగారికి ప్రొమోషను ఇప్పిస్తారని తెలుస్తోంది. ఇస్తున్నారేమిటి?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— ఒకరు కాదు 10-14 మంది ఉన్నారు.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—దానిలో 187 ఎగ్జిక్యూషను పిటిషనులు 87 ఆర్బిట్రేషను రిఫరెన్సెస్ మిస్సింగు అంటున్నారు. యీ పరిస్థితులలో తిరిగి ఎగ్జిక్యూషను పిటిషన్స్ ఆర్బిట్రేషను రిఫరెన్సెస్ తీసుకుని కార్యక్రమం కొనసాగింప బడుతుందా? ఎంక్వయిరి తో బాటు కార్యక్రమం కూడ నిలిపివేశారు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— కోటయ్యగారు చెప్పిన విషయం జరుగుతోంది. యీ ఫైల్స్ అన్ని రిబిల్డ్ చేసి ఎవరెవరికి ఔట్ స్టాండింగు ఉంది అనేది చూస్తున్నారు. ఇవన్ని తరువాత పిటిషను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— డిప్యూటి రిజిస్ట్రారు ఇప్పుడు అక్కడే ఉన్నారా లేక మారినారా? ఇందులో రాజకీయనాయకులెవరయినా ఉన్నారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—64-65 లో కనుక్కొన్న డిప్యూటి రిజిస్ట్రారు అక్కడున్నారో లేదో చెప్పలేను కాని అంతకుముందున్నవారు అక్కరలేదు. ఈయన వచ్చి ఇన్ స్పెక్షను సందర్భంలో బయటపడిన విషయాలవి.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :— యీ పిటిషన్సుకు ఒక రిజిస్టరు మెయిన్‌టెయిను చేయాలిఅని రూల్సులో ఉంది. ఆ మాదిరి రిజిస్టరు మెయిన్‌టయిను చేశాక అది కూడా మిస్సింగా?

Sri K. Vijayabhaskara Reddy :—I can't exactly say, Sir, but some difficulties somewhere like that must have led to this thing.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—యీ గోలుమాలు ఒక విశాఖపట్టణం జిల్లాలోనేనా లేక ఇతర జిల్లాలకుకూడ ఉందా అయితే విచారణ ఏమయినా చేస్తున్నారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— విచారణ అవసరంలేదు. సాధారణంగా అక్కడ ఆఫీసు ఇన్ స్పెక్షన్ను సకాలంలో జరుగుతుంటే ఇవన్నీ బయటకు వస్తాయి. 3-4 సంవత్సరములుగా జరగక ఇవి జరిగినాయి. తక్కినచోట్ల పెద్ద ఎత్తున ఉండవని నా ఉద్దేశం.

శ్రీ కె. గోవిందరావు :—ప్రతి సంవత్సరము కో-ఆపరేటివ్ ఆడిట్ వారు ఏమి చేస్తున్నారు ?

శ్రీ కె విజయభాస్కరరెడ్డి :—సొసైటీ లెవెలులో లేదు. సొసైటి నుంచి ఆర్బిట్రేషను రిఫరెన్సెస్ వస్తాయి అవి ఫైలు చేస్తారు. డి. ఆర్. ఆఫీసులో జరిగినమిస్సింగు ఇది.

GRAIN STORAGE SILOS UNDER P. L. 480

422—

* 869 (2408) Q.—Sri A. Madhava Rao :—Will hon the Chief Minister be pleased to state .

(a) at what stage the grain storage in Silos under the P.L. 480 at Tadepalligudem,

(b) is it functioning; if not, why ?

Sri K. Vijayabhaskara Reddy :—(a) The National Co-operative Development Corporation of India sanctioned a loan of Rs. 24.00 lakhs and a subsidy of Rs 3.00 lakhs to the State Government and the State Government passed on this loan subsidy to the West Godavari District Co-operative Marketing Society Limited, Eluru for setting up of a modern rice mill at Tadepalligudem. The construction of six silos along with the rice mill has already been completed

(b) The silos are not functioning for want of enough quantity of paddy for storage in them.

శ్రీ ఎ మాధవరావు.— ఈ loan ఎప్పుడు మనకు వచ్చింది Central Government నుంచి అది ఎప్పుడు పూర్తి చేశారు ఎందువల్ల padday stock లేక పోతే అక్కడ ఇది locate చేశారు.

శ్రీ కె విజయభాస్కరరెడ్డి — మనకు 1965 లో వచ్చిందంటే పని ఎప్పుడు పూర్తి అయింది అంటె, ఆ ఫైల్సు మాత్రం 1968 లో పూర్తి అయినాయి. మిగతాది, rice mill మాత్రం 1,2 సంవత్సరాల ముందే పూర్తి అయింది.

OBJECTION BY REFINANCE CORPORATION

423—

* 594 (6605) Q.—Sri Vavilala Gopalakrishnaiah :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether Agricultural Refinance Corporation have objected to the cultivation of paddy instead of irrigated dry crops to enable the early repayment of their loans. *(Vide* page 30 Journal of the All India Central Land Development Banks Co-operative Union, Hyderabad, March, 1968) ; and

(b) if so, the reasons therefor ?

Sri K. Vijayabhaskara Reddy :—(a) Yes, Sir Under the Nagarjunasagar Project Scheme the Agricultural Refinance Corporation raised the objection.

(b) The Agricultural Refinance Corporation opined that it would vitally affect the refinance facilities already given by the Corporation, if paddy crop is cultivated, as it involves changes in rates of finance and cropping pattern.

(శ్రీ చావిలాల గోపాలకృష్ణయ్య :— ఇది చాల ఆశ్చర్యంగా ఉంది. Agricultural Refinaucing Corporation డబ్బు ఇచ్చింది. దానికి అప్పు తీర్చాల న్నట్లయితే, అక్కడ నీరు ఉంటే, మాగాణి ప్రాంతము అయితే, ఎక్కువ పంట పండుతుంది. త్వరగా డబ్బు తీరుతుంది. కాని మీరు మాగాణి పంట పండించ డానికి వీలు లేదు, Dry paddy మాత్రం పండించాలి అని చెప్పడం ఇది ఎక్కడి న్యాయమో అర్థం కావడంలేదు. ఇది హైలాక్ గారి రాజ్యానికి మించినట్లు వున్నది.

(శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— వారు అన్నమాట వాస్తవమే కాని వారితో చాలా సార్లు సంప్రతించి అదేమీ ఇబ్బంది లేకుండా, ఆహార ధాన్యాలు ఎక్కువ పండించడానికి మరొక సంవత్సరానికి వీలుంటుంది కాబట్టి ఒక 5 సంవత్స రాలు పరిమితి తీసుకొని రైతులు పండించాలని issue చేశాము దానిపైన వారి loaning pattern change అవుతుంది. Irrigated dry కి ఏమో కొంత తక్కువ వుంటుంది. wet కు ఏమో ఎక్కువ ఉంటుంది Irrigated dry కు అని ఇచ్చిన అప్పు, level చేసుకోడానికి దానికే సరిపోతుంది. మరి దాంట్లో wet paddy చేస్తే, మరి loaning pattern change అవుతుందని మనకు రాష్ట్రప్రభుత్వము వారికి చెప్పడం కూడా జరిగింది. ఈ వేళ నీళ్లు ఉన్నాయి. పండించుకొనే శక్తి ఉన్న రైతు ఉన్నాడు అందువల్ల ఆ విధంగా జరిగింది. దాన్నిగురించి మీరేమీ ఆందోళన పడవలసిన అవసరం లేదు.

(శ్రీ పూల సుబ్బయ్య :— ఆందోళన పడకూడదంటే, Rules liberalise చేయాలి కదండి. Rules ప్రకారం పోవాలి కదా. ఏ Rules ప్రకారం వాళ్లు loan ఇచ్చారో దాని ప్రకారం వసూలు చేస్తారు కదా. వాటికి relaxation ఏమైనా చేస్తున్నారా ప్రభుత్వము ?

(శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—అక్క Rules విషయం కాదండి. మనము ఒక scheme Agricultural Refinancing Corporation వారికి పంపించాము, పలానా సర్వేనంబరులో irrigated dry అని ఉంటుంది, పలానా సర్వేనంబరులో irrigated wet అని ఉంటుంది. ఒక G.O. issue చేశాము మొదట 4, 5 సంవత్స రాలు Executive Engineer permission తో irrigated dryగా classiby చేసిన వాటిలో కూడా వరి పండించవచ్చు, దేశంలో ఆహారకొరత వల్ల అని ప్రభుత్వము ఒక G.O. issue చేసింది. దానికి వారి ఆమోదం తో working pattern అది change అవుతుంది. మాకు ముందు అయినా తెలిపి ఉండవలసింది మీరు అనే భావన తప్ప ఇందులో ఇంకొకటి లేదు.

(శ్రీ టి జి. తిమ్మయ్య చెట్టి (ఆదోని) :—ఈ Agricultural Refinancing Corporation ఏ పద్ధతిపైన loan ఇస్తుందో చెప్పగలరా ?

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :—Agricultural Refinancing Corporation ఫలానా ప్రాంతములో ఈ ప్రాజెక్టు క్రింద ఈ విధంగా ఇన్ని ఎకరాలు irrigated dry, irrigated wet ఉన్నదని చెప్పిన తరువాత, ఆ irrigated dry కి ఎంత Loan ఇవ్వాలని, దీనికి ఎంత ఇవ్వాలని వాళ్లు technicalities కు పంపించి, మన ఆఫీసర్లను అంతాకలిసి ఆప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తారు, ఈ scheme approve అయిన తరువాత debentures close చేసి వారు 95 percent contribute చేసి అది Central Land Mortgage Bank కు ఇస్తారు. వారు తరువాత తిరిగి రైతులకు ఇస్తారు.

(శ్రీ) సి. హెచ్. సుబ్బరాయుడు :—(కాడిపత్రి) ఇందాక మంత్రిగారు చెప్పుతూ irrigated dry గా localise చేసినటువంటి నంబర్సు, ఒక 4, 5 సంవత్సరాలు నీరు సంవృద్ధిగా ఉంటుంది గనుక ఆయకట్టు కాని కారణంచేత, ఒక్క నాగార్జునసాగర్ లోని I. D. నే ఒక 4, 5 సంవత్సరాలలో wet గా develop చేసుకోడానికి G.O. issue చేశామన్నారు. అదే మోస్తరుగా H.L.C. క్రింద గాని, ఇతర projects క్రిందగాని, ఆయకట్టు develop కానంతవరకు, full demand avail అయ్యేవరకు అదే మోస్తరుగా G.Os. ఏమైనా ఇస్తారా?

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :—ఆయకట్టు develop కాక ఇచ్చింది కాదండి. నీరు ఉన్నది, అవకాశం ఉన్నది, పండించుకొడానికి. కానీ, సుబ్బరాయుడుగారికి తెలుసు, మొదట 1, 2 సంవత్సరాలు G.O ఉన్నది. మొదటి సంవత్సరం, ఏ project తయారైనా, నీరు ఉపయోగించుకోవడంలో కొంత liberalగా నీరు ఉపయోగించుకోడానికి, తరువాత రైతులు కూడా దానికి అలవాటు పడడానికి కొంత incentives ఉన్నాయండి. ఇటువంటి చిన్న చిన్న permits ఉన్నాయి. కొత్తవి ఇవ్వవలసిన అవసరం లేదు. ఇప్పటికే G.Os. ఉన్నాయి.

(శ్రీ) ప్రగడ కోటయ్య :—ఇప్పుడు loaning patternలో ఏదో మార్పు వచ్చిందని అన్నారు. కాని, ఇంతకు పూర్వము irrigation schemes కు, చిన్న చిన్న minor irrigation schemes అన్నిటికి Agricultural Refinancing Corporation నుంచి తప్పనిసరిగా loans వస్తాయని వాటిని కొన్నిటిని మంజూరు చేసి recommend చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. మరి వాటన్నింటికి కూడా loans ఇస్తున్నట్లు ? లేకపోతే, ఈ patternను ఆధారము చేసుకొని ఈ కొత్త Irrigation Schemesకు loans ఇవ్వడం మానివేశారా Agricultural Refinancing Corporation?

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :—దీనికి దానికి ఏమీ సంబంధం లేదండి. ఇది seperate ఇది ప్రత్యేకంగా నాగార్జునసాగర్ లో కొంత change, అది temporary change. దాన్నిగురించి వారు చెప్పిన objections అని వారు చెప్పుకోవడం వింటున్నాను. కాని localisation ఏ విధంగా చేయాలి అనేది మన రాష్ట్ర ప్రభుత్వముయొక్క విధానము. ఎన్ని నీళ్ళు ఉన్నాయి, ఏ పొలములో దేనిక్రింద classify అనే దాంట్లో వారేమీ జోక్యము కలిగించుకోవడం మంచిది కాదు. అది మనకే వదలివేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి అని వారు చెప్పిన

దానికి దీనికి సంబంధం లేదండి. దానికి దీనికి ముడి పెట్టడానికి అవకాశంకూడా లేదు. అది ప్రత్యేకంగా, on merits, they will be sanctioned.

శ్రీ జి. వెంకటరెడ్డి :— ఇప్పుడు I D. patternలో మా మూలు గా ordinary paddy పండిస్తున్నారు. అదే పాతిక ఎస్తాలు పండిస్తున్నారనుకోండి. అంటె Agricultural Refinancing Corporation వారి అభిప్రాయములో I.D. pattern అంటె ఏయే పంటలు పండించాలని specificగా ఏమైనా directions ఇచ్చినారా అండి.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి : — Specificగా ఏమీ లేదు. Irrigated Dry అంటె సాధారణంగా జొన్నగాని, వేరుశనగగాని, పత్తిగాని పండిస్తారు తప్ప ఇంకేమీ లేదు. కాని గుంటూరు జిల్లాలో వారు చెప్పినమాట వాస్తవమే. Irrigated dry crop గానే paddy పండిస్తున్నారు. మంచి పంటలు వస్తున్నాయి. గత సంవత్సరం 60 వేల ఎకరాలలో వేశారు, ఈ సంవత్సరం కూడా ఎక్కువగా ఉండవచ్చు.

PLANNING CELL IN CO-OPERATIVE DEPARTMENT

424—

* 847 (2261) Q.—Sri Dhanenkula Narasimham (Udayagiri):—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether there is a planning cell in the Co-operative Department; and

(b) if so, the activities of the same?

Sri K. Vijayabhaskara Reddy :—(a) The answer is in the negative

(b) Does not arise.

(a) లేదండి.

(b) ఉద్భవించదు.

శ్రీ డి. నరసింహాము :— ఈ సహకార శాఖ సక్రమంగా పని చేయడం లేదని, అందులో ఈ ప్రణాళికా విభాగము ఏర్పాటు చేయడం సబబుగా ఉంటుందని కొంతమంది మిత్రులు సలహా ఇచ్చినట్లుగా తెలుస్తుంది; అది ప్రభుత్వానికి వచ్చిందా? అది నిజమేనా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— Planning cell ఇప్పుడు ఏమీ లేదండి. అది ఇప్పట్లో చేయాలని ఉద్దేశం కూడా లేదు. కాని మీరు చెప్పిన సలహాలు కూడా వస్తున్నాయి. ఢిల్లీనుంచి, ఇతరచోట్ల నుంచి Planinng Cell ఒకటి పెట్టాలని. కాని Planning Section అని ఒక భాగము ఉన్నది. వారు ఏదైనా మన Plans, Schemes ఏ విధంగా జరుగుతున్నాయి, ఏ విధంగా చేయవలసిందని ఈ విషయాలు చెప్పుతారేగాని, మీరు చెప్పే ఉద్దేశం మంచిదైనా ఇప్పుడు ఉండేటటువంటి పరిస్థితులలో ఇంతలో ఒక నిర్ణయం చేస్తాము అని చెప్పడానికి వీలులేదండి.

CO-OPERATIVE BANKS FOR HARIJANS

425—

* 983 (1525-(V) Q.—Sri D Prakasam (Addanki): Will Hon. Chief Minister be pleased to state :

(a) the number of Central Co-operative Harijan Banks under the Government,

(b) the number of those functioning properly;

(c) whether it is a fact that it is intended to liquidate some of them; and if so, the reasons;

(d) whether there is any proposal to establish a co-operative Harijan bank for each 4 or 5 villages,

(e) if so, when the same will be established, and

(f) the number of those functioning in Ongole Taluk, Guntur District?

Sri K. Vijayabhaskara Reddy —(a) Nil

(b) Does not arise

(c) Does not arise.

(d) No, Sir.

(e) Does not arise

(f) Nil

శ్రీ ఎం. వీరరాఘవరావు (పత్తిపాడు) :— అధ్యక్షా, మంత్రిగారు హరిజనులకు ప్రత్యేకమైన సౌకర్యాలు చేస్తున్నాము అని ఈ ప్రభుత్వం వారు ఎన్నెన్నో ప్రకటనలు చేస్తూ, Co-operative సంస్థలద్వారా ఋణ సౌకర్యాలు కలిగించడం కోసం ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పుతున్నారు. మంత్రిగారి భావము ఏమిటండి? అసలు హరిజనులకు ప్రత్యేకంగా సౌకర్యాలు ఇవ్వడం తప్పా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— తప్పకుండా చేయాలని మనయొక్క ఉద్దేశము. కాని మీరు చెప్పిన విధానము కాదు, హరిజన Banks ఏమైనా పెట్టుకొన్నారా, దానికి సంబంధించి వివరాలు అడిగినారు. అదేమీ లేదు. కాని హరిజనులకు ఇప్పుడు ఉండేటటువంటి సొసైటీలద్వారా, Banks ద్వారా సహాయం చేయడానికి అవకాశం ఉన్నది. ఆ విధంగా చేయాలని మా ఉద్దేశము.

శ్రీ ఎం. వీరరాఘవరావు :—అలా జరగలేదండి హరిజనులకు గ్రామాల స్థాయిలో Co-operative Societiesలో అప్పులు ఇవ్వడం లేదు. ప్రత్యేకమైన orders ఏమైనా జారీ చేస్తారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— ప్రత్యేకమైన orders అప్పుడే, వారి కోసమే Banks కు సంబంధించినంతవరకు ఆ ordersలో పద్ధతిగా చేయాలనేది, వారితో సంప్రదించి వారికి కొన్ని సలహాలు ఇచ్చామండి. ఇంకా ఏద్దైనా

వారికి సహాయం జరగకపోతే. మరి ఏదైనా మార్చడానికి సలహాలు ఇవ్వడానికి అవకాశం ఉన్నది.

(శ్రీ) ఆర్. సత్యనారాయణ :— అధ్యక్షా, అసలు ఈ Co-operative Banksలో హరిజనులకే కాకుండా, agricultural labourకు, భూమిలేని వ్యవసాయ కూలీలకు అప్పులు ఇచ్చే అవకాశాలు లేవు. అవకాశాలు ఇవ్వాలని అనేకసార్లు demandకూడా చేయడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వము వారికి కూడా వ్యక్తిగత హామీలపైన loans ఇచ్చే విషయం ఆలోచన చేస్తారా ?

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి :— ఇప్పుడు ఉన్నంతవరకు security loans అని ఇస్తున్నారు. అది చాల కొద్దిగానే జరుగుతుంది. మరి ఏ విధంగా చేయాలనేదే మా ఆలోచన.

Repairs to Panagalla Kattamguru Road

426—

* 580 (2612) Q.—Sri N. Raghava Reddy (Nakrekal):—Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) the year-wise amount of expenditure incurred so far from 1966 to repair the 6 miles portion from Panagalla to Kattamguru on the road from Nalgonda to Kattamguru; and

(b) the names of the contractors who had been in-charge of the said works?

The Deputy Chief Minister (Sri J. V. Narasinga Rao) :—(a) The year-wise amount of expenditure incurred is given below:

1966	..	Rs. 4,712-00
1967	..	Rs. 22,154-00
1968	..	Rs. 57,303-00
1969	..	Rs. 6,287-00

(b) Sri C. Satyanarayana

Sri K. Venkulu
Sri K. Lachaiah
Sri Mohd. Kasim Ali
Sri M. Ch. Ankineedu

(శ్రీ) బి నరసింహారెడ్డి (కొల్లాపూర్) :—ఆరుమైళ్ల రోడ్‌లో—పేట—వేలు, 6 వేలు, 9 వేలు ఖర్చు చేసే పద్ధతి ఏమిటి ? ఆ కంట్రాక్టర్ పద్ధతి ఏమిటి ? వారిని చెక్ చేస్తున్నటువంటి ఆ ఇంజనీర్స్ పద్ధతి ఏమిటి ?

(శ్రీ) జె. వి. నరసింగరావు :— ఇది మెయిన్‌టెనెన్స్‌నుండి. స్పెషల్ రిపేర్స్ నుండి ఫేమిన్ ఫండ్స్‌నుండి—అప్పుడప్పుడు చేస్తూ పోయారు. ఇది ఒక సంవత్సరముది కాదు. 1968 నుండి జరుగుతున్న వ్యవహారం. ఇందులో కొన్ని లోపాలు ఉన్నవి. ఈ సంవత్సరం పూర్తిగా సవరించి ఆ రోడ్స్ బాగు చేస్తాము.

(శ్రీ) ఆర్. సత్యనారాయణరాజు :—ఒక రోడ్ కంట్రాక్ట్‌కు ఇచ్చినపుడు ఎగ్రిమెంటు ఉంటుంది. ఆ ఎగ్రిమెంటులో ఫలానా తేదీ లోపల పూర్తి చేయాలని ఉంటుంది ఇది ఐదారు సంవత్సరాలనుండి జరుగుతున్న వర్కుగా కనబడుతున్నది. కంట్రాక్టర్ ఎగ్రిమెంటును బ్రేక్ చేసినప్పుడు ఆ కాంట్రాక్ట్ రద్దుచేసి మరొకరికి కంట్రాక్ట్ ఇవ్వటానికి ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఇపుడైనా పూర్తి చేయడానికి చర్యలు తీసుకొంటారా?

(శ్రీ) జె వి. నరసింగరావు :—ఒక్క ఐటమ్‌లో తప్ప కొన్ని వర్క్స్ పూర్తి అయినవి కొన్ని డిపార్టుమెంటల్‌గా చేస్తున్నారు అన్నీ ఆడిగారు గనుక—ఇన్ని సంవత్సరాల భోగట్టా మీముందు పెట్టాను. ఐటమ్ నెంబరు 9 కు సంబంధించి ఒక చిన్న బిట్‌లో ఆ కాంట్రాక్టర్ ఫెయిల్ అయినందుకు అతడికి ఫైన్ వేసి వేరే రూపకంగా దానిని పూర్తి చేయించటానికి ప్రయత్నం చేస్తున్నాము.

(శ్రీ) బి. నరసింహారెడ్డి :—ఈ 6 మైళ్ల రోడ్‌లో యీ మూడేండ్లలోనూ దాదాపు 10 వేల రూపాయల తేడా వస్తున్నది. ఇందులో పెద్ద దుర్వినియోగం జరిగిందనేది ఇప్పటికైనా దృష్టిలో పెట్టుకొని తగిన విచారణ చేసి తగిన చర్యలు తీసుకొంటారా? ఇటువంటిని ముందు జరగకుండా చూస్తారా?

(శ్రీ) జె. వి. నరసింగరావు :— దుర్వినియోగం అన్న ప్రశ్న లేదండి. కొంత డిపార్టుమెంటల్‌గా చేశారు. కొంత చిన్న చిన్న వర్క్స్ చిన్న చిన్న కంట్రాక్టర్స్‌కు ఇచ్చి పూర్తి చేయించారు. ఒక ఐటమ్ మాత్రం కంట్రాక్టర్ బ్రోకెన్ లేదన్నారు. అది పూర్తి చేయిస్తాము. ఇంకా కొన్ని ఫేమిన్ ఫండ్స్ క్రింద చేసిన వర్క్స్ కూడ అసంపూర్ణంగా ఉన్నవి. అవి కూడ పూర్తి చేయిస్తాము.

Yugoslavia aid to Drought

427—

*385 (1581) Q.—Sri P. O. Satyanarayana Raju : – Will the hon Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that the Government of Yugoslavia has agreed to give and to combat the drought condition in our State ; and

(b) if, so, the amount of aid likely to be given ?

The Minister for Revenue (Sri P. Thimma Reddy) :—(a) No, Sir.

(b) Does not arise.

(శ్రీ) చావిలాల గోపాలకృష్ణయ్య :—అసలు మీరు ఏమీ ఆఫర్ చేయ లేదా? లేక ఆఫర్ చేస్తే—ఏమైనా కండిషన్స్ పెడితే తీసుకోలేదా?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—అటువంటి వివరాలు ఏమీ లేవండి.

Collector's Conference

428—

* 321 (7639) Q.—Sri C.V K. Rao :—Will the hon. Minister for Revenue be pleased to state :

whether it is not a fact that at Collector's conference held at Hyderabad in April 1967 it was decided that each Collector be provided a sum of Rs. 5,000 for meeting any emergency of drinking water supply, if so, whether it is implemented by the Collectors in the State, if not the reasons therefor ?

Sri P. Thimma Reddy :— It is not a fact, Sir

(శ్రీ సి. వి. కె. రావు :— 1967 వ సంవత్సరంలో కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో చేసిన రికమెండేషన్స్ ఏమిటి అని అడిగినపుడు అవి మాకు ఇచ్చారు. అందులో డ్రింకింగ్ వాటర్ సప్లయి విషయంలో కలెక్టర్‌కు 50 వేల రూపాయలు ఖర్చు పెట్టటానికి ఒక సూచన క్రింద ఇచ్చారు. అది ఫేక్ట్ కాదు అంటున్నారు. అది ఒకసారి వెరిఫై చేయమంటున్నాను.

Sri P. Thimma Reddy :—He said "It was decided". It was a suggestion. It was not even discussed. One of the Collectors said— ఆ మాదిరిగా డిస్క్రిమన్‌కు ఫండ్ ఉంచే బాగుంటుంది అని ఒక కలెక్టర్ సూచన చేశారు అంతలోనే నిల్చిపోయింది

(శ్రీ సి. వి. కె. రావు :—అది డెసిషన్ క్రింద ఇచ్చారండి. కాన్ఫరెన్స్‌లో చేసుకొన్న నిర్ణయాలు అని—అవన్నీ యూ లేబుల్ మీద పెట్టారు. దానినిబట్టి ప్రశ్న వేశాను.

Sri P. Thimma Reddy :—I must verify, Sir.

Mr. Speaker :—If you have got it, even now you can bring it to his notice.

V. Os. Strike

429—

* 1210 Q —Sri S. Vemayya (Sarvepelli) :- Will the hon. Minister for Revenue be pleased to state :

(a) the manner in which the village officers strike which lasted for two months ended ; and

(b) the terms of the agreement, if any entered into between the Government and the village officers?

Sri P. Thimma Reddy (a) :— The Village Officers of seven districts i.e Srikakulam, Visakha-patnam, West Godavari. East Godavari, Krishna, Guntur andNollore launched non co-operation movement from 15-3-1969 and they have called off the movement un conditionally on 6-5-1969.

(b) Does not arise.

(శ్రీ ఎస్. వేమయ్య :—ఆసలు స్ట్రయిక్ ఎందువలన ప్రారంభించారు? ఆ స్ట్రయిక్ నోటీస్‌లో ఏమి ఉన్నవి? ఆ డిమాండ్స్‌లో కొన్ని అయినా మీరు ఒప్పుకోలేదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—కొన్ని సీజన్స్ వస్తూవుంటాయి, ఆ సీజన్‌లో ఇది ఒక భాగము. గవర్నమెంటు ఏదైనా సహాయపడుతుందేమో, తోడ్పడుతుందేమో, కలిసి వస్తుందేమో అని అప్పుడప్పుడు అందరితోపాటు వారు నోటీసు ఇవ్వటం జరిగింది. ప్రభుత్వం వారినిగురించి చూపవలసినంత శ్రద్ధ చూపుతోంది. తర్వాత వారితో మాట్లాడటం జరిగింది. మాకు న్యాయం కలుగజేయాలని కొన్ని మాటలు చెప్పారు. దానిమీద, తప్పనిసరిగా న్యాయం కలుగచేయటానికి ప్రభుత్వం ఉన్నది అని వారికి చెప్పటం జరిగింది. దానిమీద ఆన్‌కండిషనల్‌గా విత్‌డ్రా చేసుకోవటం జరిగింది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) -తెలంగాణా ప్రాంతంలో కూడా విలేజ్ ఆఫీసర్సు సమ్మె చేసినారని ఇంకా కొంతమంది చేస్తున్నారనే విషయం ప్రభుత్వానికి తెలుసా? ఈ విలేజ్ ఆఫీసర్స్ యొక్క ప్రస్తుతం సిస్టమ్‌లో మీరు ఎంత న్యాయం చేయదలచుకొన్నా వారికి న్యాయం చేకూరదు. ఈ సమస్య ఇంకా చిక్కులలోకి దారితీస్తుంది. అసలు యీ సిస్టాన్ని పునర్‌వ్యవస్థీకరించటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆది పబ్లిక్ నుండి గౌరవసభ్యులనుండికూడ యీ వ్యవస్థను పునర్ వ్యవస్థీకరిస్తే బాగుంటుందనే ఆలోచన ఉంది. కొంతమంది సభ్యులు మైసూరులో మాదిరి యీ మొత్తం తీసివేసి ఏదైనా యూనిట్స్ క్రింద ప్రారంభించి ఎల్.డి. క్లర్క్స్‌లెవల్ నుండి, రెవిన్యూ ఇన్స్‌పెక్టరు లెవెల్‌నుండి పెడితే బాగుంటుందనే సూచన చేశారు. అట్లా చేస్తే ఇంతవరకు గ్రామానికి ప్రభుత్వానికి ఉన్న మంచి సంబంధాలు పోతాయికాబట్టి ఆ విధంగా కాకుండా ఉన్నదానినే పునరుద్ధరణ చేస్తే బాగుంటుందనే సలహాలు ఉన్నవి. ఇందులో బాగా తెలిసిన గౌ. సభ్యులయొక్క సలహాలు తీసుకొని ఏదైనా ప్రయత్నం చేస్తాను.

శ్రీ సి. జంగారెడ్డి(పర్కాల) :—తెలంగాణా ప్రాంతంలో దాదాపు ఆరు నెలలు అయింది-రెవిన్యూ కలెక్షన్స్ లేవు. ఏమీలేంది లేదు. అసలు గ్రామాధికారులు చేస్తున్న సమ్మె ప్రభుత్వ దృష్టికి వచ్చినట్లు మాకు తెలియటం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం దానినిగురించి నిర్దుష్టమైన స్టేటుమెంట్ ఇచ్చి-వారు సమ్మెను విరమింపజేసేదానికి ప్రయత్నం చేస్తుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి .—వారిలో మెజారిటీ వర్గం—పెచ్చుమంది నాతో మాట్లాడారు. నాకు ముందు ఉన్న రెవిన్యూమంత్రి రాజగారితో మాట్లాడారు. ఆవివరాలన్నీ చర్చించటం జరిగింది. వారు విత్‌డ్రా చేశారు. ఒకచిన్న భాగంవారు మాత్రం—ఏమిజరిగినాసరే, మేము చేయవలసినదే—అనేవారు కొంత ఉంటారు. వారు మాతర్పం చేస్తూనే ఉన్నాము అన్నారు. చేసుకోండి-అని మేము అన్నాము.

శ్రీ జి. శివయ్య (పుట్టూరు) :— ఈ 7 జిల్లాలలోని గ్రామాధికారులు వారి న్యాయమైన కోర్కెలు ప్రభుత్వం తీర్చకపోవటంవలన స్ట్రయిక్ చేసినట్లు ఉన్నది. స్ట్రయిక్ చేసిన తర్వాత మన ప్రభుత్వం ఏమీ హామీఇచ్చినదోయాఖున్

తీసుకొన్నదో అర్థం కావటంలేదు. ప్రభుత్వ ఉద్దేశ్యము—డెమోక్రటిక్ సెటప్‌లో ప్రజలయొక్క కోర్కెలు తీర్చకుండా వారిని డిస్ ఆర్డర్ కోసం ఎంకరేజ్ చేయటమా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇవి ప్రజల కోర్కెలు కాదండి. ప్రజలమీద పెత్తనంచేసి ఉద్యోగస్థుల కోర్కెలు ఇవి. అవిఅన్నిమంచివిగా ఉన్నవికాబట్టి ఆలోచనచేసి, చర్చలు చేసినతర్వాత వారు అన్‌కండిషనల్‌గా విత్‌డ్రా చేసుకొన్నారు

శ్రీ పి. సుబ్బయ్య :—వారి డిమాండ్స్‌లో వర్క్‌లోడుబట్టి పేస్కేల్సును పెంచాలని చెప్పారా? ఆ వర్క్‌లోడ్ బట్టి పేస్కేల్సు పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది ఎప్పటినా ఉంటే చెప్పి ఉండేవాడిని. ఆ డిమాండు ఏమీ ఇక్కడ లేదు.

శ్రీ ఎన్. వేమయ్య :— ఈ విలేజ్ ఆఫీసర్స్ సమస్య తీవ్రంగా ఉంటున్నది. దానికి ఉన్నితన్ కమిటీ వేశారు. అయినా ఇంప్లిమెంటేషన్ సరిగా జరగలేదు. రకరకాల ఆలోచన జరుగుతున్నది. రెవిన్యూ కలెక్షన్స్ పంచాయితీ బోర్డులకు అప్పగిస్తామని, విలేజెస్ అన్నీ గ్రూపులుచేసి, వాటిని యూనిట్సుగా పెట్టి ఎల్.డి. క్లర్కులుపెట్టి చేస్తామని- ఇట్లాంటి ఆలోచనలు వస్తున్నవి. దానికి నిర్దుష్టమైన నిర్ణయం తీసుకోలేదు. దానికి స్పష్టమైన నిర్ణయం గవర్నమెంటు ఎంత కాలంలో చేస్తుంది?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— గౌ. వేమయ్యగారి సలహాలు ప్రత్యేకించి నాకు ఉపయోగపడతాయి. ఆ వ్యవస్థను గురించి వారికి బాగా పర్సనల్‌గా తెలుసు. సక్రమమైన మార్పు చేయాలనే ప్రయత్నం ప్రభుత్వానికి ఉంది. చేస్తానని మాత్రం మనవిచేస్తున్నాను.

Aid to Fire Victims

430—

* 290 (7214)Q.—Smt. J. Eswari Bai (Yellareddy) ;— Will the hon. Minister for Revenue be pleased to state ;

(a) whether timely relief was provided to the victims of fire accident at Yellamanchili, on August, 2nd 1968 ; and

(b) what was the loss and how many families were rendered homeless ?

Sri P. Thimma Reddy :— (a) The question of affording timely relief to the victims of Fire Accident at Yallamanchili on 2-8-1968, does not arise as no fire accident occurred on that date in the village.

(b) Does not arise

శ్రీ పి. ఎ. సత్యనారాయణరాజు:— రెండు మూడు జిల్లాలలో ఎలమంచిలి ఉంది? ఏ ఎలమంచిలి ఇది? ఇది ఏ జిల్లాలోది?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇది విశాఖపట్నం ఎలమంచిలి- అనే ఉద్దేశ్యంతో చెప్పబడింది.

శ్రీ ఎ. మాధవరావు :— ఫైర్ యాక్సిడెంట్సు జరిగినప్పుడు జిల్లా కేంద్రాలలో ఈ ఫైర్ యాక్సిడెంట్సు కోసం, విక్టిమ్సుకు యివ్వవలచుకొన్న డబ్బు కలెక్టరు దగ్గర ఉండడం లేదు. అటువంటి ప్రొవిజన్ ఏమైనా చేస్తారా, దానిని గురించి ఆలోచిస్తున్నారా ప్రభుత్వం?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అది ఉన్నదని అనుకుంటాను. ఎక్కడికక్కడ చేస్తున్నారు.

Sri A, Madhava Rao :—I am submitting, it is not there. No amount is earmarked for fire-accident victims and therefore the amount could not be disurbsed.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— వారు చెప్పినది నిజమైతే తగిన చర్య తీసుకుంటాను.

శ్రీ సి. జంగారెడ్డి :— ఫైర్ విక్టిమ్సుకు కేవలం 50 రూపాయలు యిస్తున్నారు. దానివల్ల జరిగేది ఏమి లేదు. కనుక అదనంగా పెంచేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఆలోచన యిప్పుడు ఏమీ లేదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— గౌరవ సభ్యులు వేసిన ఈ ప్రశ్న ఎల్లారెడ్డి, కామారెడ్డి తాలూకాకు సంబంధించినది కావచ్చు. ఫైర్ యాక్సిడెంట్సుకు గురి అయిన కుటుంబాలు సాధారణంగా హరిజన కుటుంబాలు, వెనుకబడిన కుటుంబాలు. ఆ కుటుంబాలకు యిల్లు తగలబడిపోతే మహా పర్యాస, ప్రయత్నంతరువాత 50 రూపాయలు బోర్డు ఆఫ్ రెవెన్యూనుంచి శాంక్షను అయి కలెక్టరుద్వారా తాసిల్దారుగారికి వచ్చేసరకు 10 మాసాలు పడుతుంది. 6 మాసాలు పడుతుంది. ఆ 50 రూపాయలు సరిపోవు. అంత ఆలస్యం మరీ అన్యాయం. ఆ మొత్తాన్ని ఇంక్రీజ్ చేసి కనీసం రు. 500 వరకు చేయడానికి ప్రయత్నం చేస్తుందా? చాల త్వరగా యివ్వడానికి కలెక్టరుగారికి అధికారం యిస్తుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— నాకంటె సభ్యులకు ఎక్కువ ప్రొసీజర్ తెలుసు. బోర్డ్ ఆఫ్ రెవెన్యూకుపోయి వారు శాంక్షనుచేసి అంత ఆలస్యం అయ్యేటట్లుగా ఉంటే నిజంగా చాల దారుణమే. అట్లా ఉన్నచో తెలుసుకొని అలాంటి ఆలస్యం లేకుండా ఉండేదానికి ప్రయత్నం చేస్తాము. 50 రూపాయలు సరిపోతుందా చాలదా అనే విషయం మీకందరికి తెలిసిన విషయమే. ఇంతకుముందు చాల తక్కువ ఉన్నది. 25 రూపాయలు. It has been doubled. అంతకంటె ఎక్కువచేసేదానికి అవకాశం ఉండదేమో అనుకుంటాను.

COMPENSATION TO ZAMINDARS

431—

* 443 (1950) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) what are the amounts of compensation paid to the Ex. Zamindars of Venkatagiri, Chellapalli, Mirjapuram, Vizianagaram, Bobbili, Pithapuram, and Chundi upto 31-3-1968 under the Estates Abolition Act, 1948; and

(b) whether the final compensation has been fixed now, in regard to the above zamin if not, when they will be settled?

Sri P. Thimma Reddy :—(a) The amount of compensation paid upto the end of 31-3 1968 in respect of the seven estates is as follows :—

1.	Venkatagiri	..	Rs. 29,49,819.00
2.	Challapalli	..	Rs. 15,74,196.87
3.	Mirjapuram	..	Rs, 3,82,071.00
4.	Vizianagaram	..	Rs. 44,86,429 63
5.	Bobbili	..	Rs. 15,00,000.00
6.	Pittapuram	..	Rs 26,28,021.38
7.	Chundi	..	Rs. 1,91,102 09

(b) Out of the seven estates mentioned in clause (a) the amount of compensation in respect of Challapalli, Mirjapuram Vizianagaram and Bobbili estates as fixed by the Director of Settlements has been revised by the Board of Revenue under section 39 6) of the Act The revision of compensation of Vizianagaram, Pithapuram and Chundi estates has been under the consideration of the Board of Revenue It will take some more time for these estates to reach the stage of final settlement of compensation under section 54 (B) of the Estates Abolition Act.

(శ్రీ) సి. హెచ్. రాజేశ్వరరావు.—దేశం మొత్తం మైన, రాష్ట్రంలో కూడ ప్రజా సమస్యలు పరిష్కరించడం కోరకు ధనాభావం వల్ల ప్రభుత్వం నూతన విధానాన్ని చేపట్టబోతున్నదనే విషయం స్పష్టం అవుతున్న సందర్భంలో ప్రభుత్వం పెద్ద భూస్వాములకు ఎస్టేట్ దారులకు యిన్ని లక్షల మొత్తాలు నష్ట పరిహారం యిచ్చే కార్యక్రమాన్ని మానుకుంటారా ?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి:—నాకు వ్యక్తిగతంగా తెలుసు. చూచేదానికి పెద్ద మొత్తాలుగా కనబడతాయి. ఒకప్పుడు పెద్ద ఆదాయాలు వస్తూ ఉండి పెద్దఖర్చు లతో కూడిన కుటుంబాలు యివి. కొన్ని చోట్ల కాంపెన్సేషన్ మొత్తాలు ఎక్కువ కనబడినా వాళ్లు అప్పులు తీరకుండా చాల బాధపడుతున్నారు అని మనవిచేస్తున్నాను. It is a policy matter ఇప్పటికి అలాంటి విషయాలు మన ప్రభుత్వం ఏమి యోచన చేయలేదు.

(శ్రీ) సి. హెచ్ రాజేశ్వరరావు :—మన ప్రభుత్వం భారత ప్రభుత్వంలో భాగమేనా, భారతదేశంలో భాగమేనా ?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—అది తెలియదా ?

(శ్రీ) కె. గోవిందరావు :—విజయనగరం ఎస్టేట్‌లో రు. 44 లక్షలు యిచ్చాము అని చెప్పారు. మిగతావి యింకా రిపైజు చేస్తున్నాము, పైనల్ కాంపేన్‌సెషన్ రావడం కోసం అన్నారు, కొన్ని వందలమంది వీరవాళ్ళు, రెండు

ఎకరాలు, మూడు ఎకరాలు, నాలుగు ఎకరాలు తీసుకున్నటువంటి దరిమిలా ఈనాం హోల్డర్స్ ఉన్నారుగదా? వాళ్ళందరికి విడిచిపెట్టి వీరికే అప్పులు ఉన్నాయని భావిస్తున్నారా? వారిని గురించి ఆలోచించవలసిన అవసరం లేదా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి:—దానిని గురించి ఒక ప్రశ్న వేసినా సరే. నాకు డి. ఓ. లెటర్ వ్రాసినా చాలు, మీరు చెప్పినారు. I will act upon that. (Laughter) మీకు మొట్టమొదట పే చేసేటట్లుగా చూస్తాను,

(శ్రీ ఎం. బి. పరాంకుశం (ఉనుకూరు):— రాష్ట్రంలో పై చెప్పిన జమిందారులే పెద్దవారులా కనబడుతున్నారు. నిర్ణయించిన కాంపెన్సేషన్ రివైజ్ చేయవలసినది దేనికి కలిగిందో చెపుతారా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి:—అది చట్టాన్నిబట్టి ఉంటుందని మనవి చేస్తున్నాను

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇది ఏ సెక్షన్ క్రింద చేస్తున్నారు? రివిజనల్ అంటే పెంచడమా, తగ్గించడమా? ఎంత పెంచారు?

(శ్రీ పి తిమ్మారెడ్డి:—గౌరవనీయ సభ్యులకు తెలియనిది ఏమి ఉన్నది? కోర్టుకు పోతే మూడు ఏండ్లు శిక్ష వేస్తే దానిని తగ్గించుకుందాము అని పోతే మూడు ఏండ్లు 18 ఏండ్లు అవుతూ వుంటుంది. అందుచేత రివిజన్‌కు పెట్టుకొన్నప్పుడు పెంచవచ్చు, తగ్గవచ్చు.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇప్పుడు ఏమి అయింది?

(శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఇది ఒకటి కాదు. ఇవి చాల ఉన్నాయి.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అన్నిటి విషయం తగ్గించారా పెంచారా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి:—అన్నిటి విషయం చెప్పలేను. కొన్ని పరిశీలనలో ఉన్నాయి.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అయినంతవరకు చెప్పండి.

(శ్రీ పి. తిమ్మారెడ్డి:—అయినంతవరకు చెప్పలేను. మీకు కావాలంటే వ్రాత పూర్వకంగా యిస్తాను.

(శ్రీ ఎ మాధవరావు:—అడ్వాన్స్ కాంపెన్సేషన్ యిచ్చిన తరువాత అది తిని అరిగిపోయిన తరువాత మళ్ళీ 10 సంవత్సరాలకు మొత్తం డబ్బు కట్టడం అనేది ప్రభుత్వం చేస్తున్నది. అది ఆలోచిస్తారా? దీనిని గురించి ఏదైనా చర్య తీసుకుంటారా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి:—అలాంటిది ఒక ప్రశ్న వేస్తే చాల చక్కగా ఉంటుంది,

(శ్రీ పి. సుబ్బయ్య:—ప్రభుత్వ ఆలోచనే పెట్టుబడిదారీ ఆలోచన అని మంత్రిగారి సమాధానం వల్ల తేలింది. చల్లపల్లి ఎస్టేట్ తీసుకోండి. వారికి

పర్సనలు ప్రాపర్టీ 17 వేల చిల్లర ఎకరాలు పట్టా భూమి ఉంటే ఆ దానకు 15 లక్షల రూపాయిలు యిచ్చి యింకా వాళ్ళ బాకీలు తీరలేదని మంత్రిగారే సమాధానం చెపితే ఈ ప్రభుత్వాన్ని గురించి మేము ఎట్లా అంచనా వేసుకోవాలి? సోషలిస్టిక్ పాట్రన్ అనే దానిలో మీకు నమ్మకం ఉన్నదా?

(శ్రీ) పి. తిమ్మా రెడ్డి :—గౌరవసభ్యుల యొక్క మనగడే పెట్టుబడి లేకుండా జరగాలి అలాంటి పరిస్థితులలో పెట్టువిడి, పెట్టుబడి అంటే పెట్టుబడి లేకుండా ఏమి జరుగుతూ ఉన్నది?

EXTENSION TRAINING CENTRES

432—

* 37 (6664) Q.—Sarvasri T C Rajan and Agarala Eswara Reddy :—Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether the Government have any proposals to make use of the experience of the Instructresses in Extension Training Centres of Mukhya Sevikas and Social Education Organisers (Block Assistant Public Relations Officer) who were deputed to U. S A for training in the Celeveland International Programme (now called the Council of International Programme) for youth leaders and social workers; and

(b) if so, how?

The Minister for Panchayati Raj (Sri T. Ramaswamy) :—(a) No, Sir.

(b) Does not arise.

(శ్రీ) టి. సి. యస్. రాజన్ :—ప్రభుత్వం వీరిని అదేపనిగా శిక్షణకొరకే అమెరికాకు పంపిస్తున్నది కాని అక్కడ శిక్షణ పొందిన వారిని ఎట్లా ఉపయోగించుకోవాలనే ఆలోచనే లేదు అంటున్నారు. ఇలాగ ఎంతమంది స్త్రీలను పంపించారు, పురుషులను పంపించారు? వారి పేర్లు ఏమి? వారిని యికమీద ఏ విధమైనా ఉపయోగం చేసుకొనే దానికి ఏదైన ప్రణాళిక ఆలోచనచేస్తున్నారా?

(శ్రీ) టి. రామస్వామి :—ఇద్దరు పురుషులను, ఒక స్త్రీని పంపించాము. వి. సూర్యనారాయణ, ఇ. రామకృష్ణయ్య, కుమారి వి సీతాలక్ష్మి. వీరిని పంపించాము. వారు వారి ఖర్చులమీదే వెళ్ళారు లేకపోతే అక్కడ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్ నేషనల్ ప్రోగ్రామ్‌వారు ఖర్చులు పెట్టినారు మన గవర్నమెంటు ఏమి ఖర్చు పెట్టలేదు. వారికి శెలవు మాత్రం ఎలిజిబిలిటి ఉన్నది.

(శ్రీ) సి. హెచ్. రాజేశ్వరరావు :—ఎక్సటెన్షన్ ట్రయినింగ్ అనే దాని ద్వారా ముఖ్య సేవికలే గాని, గ్రామసేవికలే గాని, వీరు చేస్తున్నటువంటి ప్రచారము, సంపాదించిన అనుభవాన్ని చూస్తే కేవలం అడుగుకొని తినడం నేర్చుకొవడమే తప్ప ప్రజలలో యింకే ప్రబోధం లేదు. ఇది అనుభవంలో తేలిపోయిన తరువాత యిలాంటి ఎక్సటెన్షన్స్ కార్యక్రమాలు వదలుకొని మౌళిక విషయాలపైన, గ్రామసీమలలో మార్పులు తెచ్చే విషయాలపైన ఆలోచన చేస్తారా?

(శ్రీ) టి. రామస్వామి.—గౌరవ సభ్యులతో నేను ఏకీభవించను. ఎక్సెలెన్షన్ ట్రయింగ్ చాల అవసరం. అది ఉపయోగకరం కూడ.

RURAL WATER SUPPLY SCHEME TO YELLAREDDY

438—

* 146 (1850) Q.—Smt J; Eshwari Bai.—Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) whether there is any proposal to provide a rural water supply scheme for Yellareddy and Kamareddy, and

(b) if not, the reasons therefor?

Sri T. Rama wamy:—(a) The Kamareddy P. W. S. Scheme has been completed and handed over to the Panchyat. Yellareddy P W. S, Scheme has also been commissioned and handed over to the Gram Panchayat. Some works left over to complete this are being attended to;

(b) Does not arise.

(శ్రీ) సి. బంగారెడ్డి.—గ్రామ పంచాయితీలు మెయిన్ టెయిన్ చేయని నీటి సరఫరా పథకాలను ప్రభుత్వమే స్పెషల్ జి.ఒస్ యిచ్చి, మెయిన్ టెయిన్ చేయడానికి ప్రయత్నిస్తుందా?

(శ్రీ) టి. రామస్వామి:—మెయిన్ టెనెన్స్‌గా గ్రామపంచాయితీలే చేయాలి.

SCALE OF TELUGU PANDIT

434—

*670 (943) Q.—Sri Vavilala Gopalakrishnayya:—Will the hon. Minister for Education be pleased to state:

(a) whether the Government are aware of the notification of the South Central Railway Andhra Jyoti (Weekly 27-9-69) stating that scale of pay prescribed for Telugu Pandit was Rs. 160-300 and for the Pandit Tamil 170-380 and for the Hindi and Marathi Pandits as Telugu Pandit, and

(b) if so, whether Government wrote to the South Central Railway for the discrimination in the range shown?

The Minister for Education (Sri P. V Narasimha Rao) — (a) According to the information furnished by the South Central Railways, Secunderabad the following scales are applicable to the language teachers irrespective of the language they teach.

Type of School	Classes to be handled	Qualification	Scale of pay
Middle Schools (Upper Primary Schools in the Revised set up	VI to VIII / VI to VII as the case may be	Trained graduate	Rs 160.300
High Schools	VI to X	Trained graduate	Rs. 170 380

(b) Since different scales are sanctioned for teaching in Middle and High Schools irrespective of the language they teach, the question of addressing the South Central Railway in this regard does not arise

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అసలిదంగా క్లారిఫికేషన్ ఎట్లా వచ్చింది? జీతాలు ఆవిధంగా యిస్తామని అడ్వర్ టైజ్ మెంట్ వచ్చింది. టమిల్ పండిట్స్‌కు 170-380 ; తెలుగు పండిట్స్‌కు 160-300 యిస్తామని అన్నారు. ఆంధ్రదేశంలో హైదరాబాదు సిటీలో, ఈ డిస్ పారిటీ ఎందుకు వుండాలి ?

శ్రీ పి. వి. నరసింహారావు :—దానిని వారు స్పష్టీకరించారు. లాంగ్వేజ్ టైజ్ కాదు, క్లాసెస్ టైజ్‌గా యీ స్కేల్సు యిస్తున్నామన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారి అనౌన్స్‌మెంటు మాత్రం లాంగ్వేజ్ టైజుగానే యిచ్చారు.

Sri P V. Narasimha Rao —We have got the information from the South Central Railway itself The Employers themselves have said that these scales are classwise. If there had been any mistake in that advertisement, I cannot say But they have clarified since There is no difficulty.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు యీ విధంగా యిస్తామని పత్రికలో ప్రకటన చేశారు. వారి ప్రకటనను ఆధారంగా తీసుకునే నేను యీ ప్రశ్న వేశాను. తరువాత, వారు క్లారిఫై చేశారంటున్నారు మంత్రిగారు. ఆ క్లారిఫికేషన్‌ను కూడా వారు తిరిగి అనౌన్స్ చేశారా ? మొదట లాంగ్వేజ్ టైజ్‌గా అనౌన్స్‌చేసి తరువాత అందులో మార్పులు చేసుకొచ్చి, క్లాస్ టైజ్‌గా చేశామని చెబుతూ వారు జస్టిఫై చేసుకుంటున్నారు.

Sri P V Narasimha Rao:—Whatever their policy of employment is, they have clarified what it is. In the light of the clarification given by them, there does not appear to be anything wrong.

School Boards

435—

*960 [0530(X]Q.—Sri Tulabandula Nageswara Rao (Mangalagiri :—Will the hon. Minister for Education be pleased to state —

(a) whether it is a fact that the recent Conference (April, 1968) held at New Delhi of Secretaries of the Education Departments took a decision to set up School Boards in all districts,

(b) if so, the nature, purpose and composition of the same;

(c) whether it has been decided to set up such Boards in our State also; and

(d) if not, the reasons therefor?

Sri P V. Narasimha Rao :—(a) and (b) The Conference of Education Secretaries of States and Union Territories was held at New Delhi from 18th to 20th March, 1968. Their recommendation on the subject is as below:—

District School Boards:

The Panchayati Raj administration had not been very successful in developing Elementary Education on satisfactory lines and had

often resulted in mis-management and mis-use of power It was therefore felt that District School Boards on the lines suggested by the Education Commission should be established. '

(c) No, Sir.

(d) There are sufficient provisions in the existing statutes to check mis-management and misuse of power. There is therefore no need to have any new agencies in this regard.

SCALES OF LOCAL LIBRARY EMPLOYEES

486—

*643 (7281) Q —Sri G. Venkata Reddy.—Will the hon. Minister for Education be pleased to state:

(a) whether it is a fact that Government has revised the scales of employees employed under Local Library Authorities in G. O Ms. No. 2807, dated 26-9-66,

(b) whether it is applicable to employees working under Government control, and

(c) if not, the reasons thereof?

Sri P. V. Narasimha Rao — (a) Yes, Sir.

(b) No, Sir.

(c) The Govt. libraries are under the control of the Government and the District Central Libraries and Branch Libraries are under the control of Zilla Grandhalaya Samasthas Taking into consideration the work of the librarians working under the Zilla Grandhalaya Samstha the Govt. have revised the scales of pay of the Librarians under the Zilla Grandhalaya Samsthas

The Librarians working in Government Libraries have given a representation for revising their scales of pay also. The Govt. have since revised the scales of pay of all Government servants except teachers in G. O. Ms. 173 Finance dated 13-6-69

(శ్రీ) జి. వెంకటరెడ్డి:—లోకల్ లైబ్రరీ ఆథారిటీస్ క్రింద పనిచేసే వర్కర్సుకు, గవర్నమెంటు క్రింద పనిచేసే వర్కర్సుకు పే లో డిఫరెన్స్ ఎంత ఉంటుంది? ఆ డిఫరెన్స్ ఎందుకట్లావుంచారు? ఈక్వలైజ్ చేయడానికి ఎందుకని ప్రయత్నం చేయడంలేదు?

(శ్రీ) పి. వి. నరసింహారావు:—వేరువేరు సమయాలలో యివి రివైజ్ చేయడం జరిగింది. Assistant Librarians and Superintendents, Technical-their existing scale is Rs 180 300-875 and their revised scales of Rs. 200-320-400. It is a long list and I can pass the list to the hon Member

(శ్రీ) కె. గోవిందరావు:—లోకల్ లైబ్రరీఅథారిటీస్ క్రింద పనిచేస్తు ఉద్యోగులకు, గవర్నమెంటు క్రింద పనిచేస్తున్న ఉద్యోగులకు స్కేల్సులో తేడా ఉండవలసిన అవసరమేమిటి? వీటిని యీక్వలైజ్ చేసుడానికి ప్రయత్నిస్తారా?

(శ్రీ) పి. వి. నరసింహారావు:—వారు చేసే లెవెల్ వేరు; వీరు చేసే లెవెల్ వేరు. ఆ లెవెల్‌లో పనిచేసే వారు గవర్నమెంటులో లేరు. వారి డ్యూటీస్ వేరు; వారి ఎక్స్టెంట్ ఆఫ్ జూరిస్ డిక్షన్ వేరు. కాబట్టి భేదం వున్నది.

CITRUS DEVELOPMENT CENTRE

437—

* 1187 Q.—Sii Agarala Eswara Reddy (Tirupathi) :—Will the hon Minister for Agiiculture be pleased to state

(a) whether A. P Agricultural University located a Citrus Training and Development Centre a tTirupathi, and

(b) if so, the p ogress made by this Unit so far ?

The Minister for Agriculture (Sri K Venkataratnam) :—(a) The answer is in the negative. లేదు.

(b) Does not arise. ఉద్భవించదు.

LORRY SERVICE BY R.T.C.

438—

* 1367 Q.—Sri Dhanenkula Narasimham — Will the hon. Minister for Transport be pleased to state .

(a) whether the Road Transport Corporation has decided to run lorry service also; and

(b) if so, when ?

The Minister for Transport (Dr M N. Lakshminarasiah) :—(a) No, Sir.

(b) Does not arise.

(ఎ) లేదు.

(బి) ఉద్భవించదు.

(శ్రీ) ధనేంకుల నరసింహాం —ఈ రోడ్డు రవాణా సంస్థవారు బస్సులను నడపడంలో లాభాలు బాధలు గడిస్తున్నారని, అలాగే లారీలను కూడా నడిపితే యింకా అధికంగా లాభాలు గడించవచ్చునని ఎవరయినా ప్రభుత్వానికి సలహా యిచ్చారా ?

డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య :—ప్రభుత్వానికి సలహా యిచ్చారో, లేదోగాని ప్రస్తుతం మాత్రం కార్పొరేషన్ వద్ద అటువంటి స్కీము లేదు.

URBAN DEVELOPMENT SCHEME

439—

* 820 (2092) Q —Sri R. Mahananda :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) what is the amount sanctioned under Urban Development Scheme to the Municipalities in 1967-68 ;

(b) what is the amount allotted to Nellore and Guntur Municipalities in 1967-68 towards the construction of Markets, Shops, Stalls, Slaughter Houses, Dhobhikhanas ; and

(c) whether any works have been taken up under these items in the above said Municipalities ?

The Minister for Municipal Administrtion (Sri N Chenchurama Naidu).—(a) During 1967-68 a sum of Rs 2.02 lakhs was sanctioned to 10 Municipalities under Urban Development Schemes.

(b) (1) Nellore .. Rs. 27,000
(2) Guntur .. Rs 45,000

(c) No, Sir.

STAFFING PATTERN OF MUNICIPALITIES

440—

* 706 (1375) Q —Sarvasri C. V. K. Rao and Vavilala Gopala Krishnayya :—Will the hon. Minister for Municipal Administration be pleased to state

(a) whether the staffing patterns of the municipalities in Andhra and Telangana are uniform, if not, what are the reasons therefor,

(b) whether the Director of Municipal Administration has suggested uniformity of the staffing pattern and if so, what are his reasons, and

(c) whether the Director of Municipal Administration has consulted the municipalities in Andhra and Telangana and if so, what are their re-actions ?

Sri N Chenchurama Naidu —(a) The staffing pattern of municipalities in Andhra & Telangana regions is not uniform. The reasons are :

(i) The municipalities in Andhra region are maintaining elementary and secondary schools, hospitals, maternity centres, libraries, Radio Broadcasting centres, etc., andthe Telangana region are not having such institutions.

(ii) The income of the municipalities of similar grades in both the regions vary with each other.

(b) In order to have a uniform pattern of posts in all municipalities in the State, to tone up the administration, the Director of Municipal Administration has suggested to constitute a municipal service consisting of Managers, Accountants, Revenue Officers Upper Division Clerks, Lower Division Clerks & Revenue Inspectors.

(c) The Municipal Councils in the State have been requested by the Government to offer their opinion and replies received from the municipalities are being examined.

(శ్రీ) సి. వి. కె. రావు :—ఈ మునిసిపల్ సర్వీసెస్‌ను యూనిఫార్మ్ చేయడానికి డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషను మునిసిపల్ కౌన్సిల్‌కు ఎప్పుడు తమ సలహాను యిచ్చారు? అందులో ఎన్ని అనుకూలంగా వున్నాయి ; ఎన్ని వ్యతిరేకంగా వున్నాయి ? ఎందుచేత ?

(శ్రీ) ఎన్. చెంచురామానాయుడు :—మునిసిపాలిటీస్‌కు ఒపీనియన్స్ యిచ్చారు. అవి ఎగ్జామిన్ చేస్తున్నారు.

INCENTIVES TO TELUGU TYPISTS

441—

*1014 (2422)-(B) Q —Sri Vavilala Gopalakrishnayya :— Will the hon. Minister for Finance be pleased to state :

(a) whether the G O. Ms No. 34 Finance (T.A) Department, dated 3-2-1969 applies also to the Telugu Typists ; and

(b) if not, what is the incentive the Government proposes to give to the Telugu Typists in view of the implementation of Telugu as Official language ?

Sri K. Vijayabhaskara Reddy.—(a) No, Sir.

(b) Government have sanctioned the payment of Special Pay at the following rates to such of those Typists who are qualified and attend to the work of both English and Telugu Typewriting ;—

(1) Typist who possess Lower Grade Qualification in Typewriting both in English and Telugu. Rs 7-50

(2) Typists who possess Higher Grade Qualification in Typewriting both in English and Telugu Rs. 15-00

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఒక ప్రక్కన తెలుగును అధికార భాషగా చేస్తామని చెబుతూ .. .. తెలుగు నేర్చుకుంటే డిస్ క్వాలిఫికేషన్, ఇంగ్లీషు నేర్చుకుంటే క్వాలిఫికేషన్‌గా టీర్చిట్ చేస్తున్నా రేమిటి ? తెలుగు నేర్చుకుంటే అతనికి డబ్బు యివ్వరు ; ఇంగ్లీషు నేర్చుకుంటే యిస్తారు. ఇదేమి పాలసీ. ఇది తెలుగును అధికార భాషగా అమలు చేయడానికా, లేక చంపడానికా ?

(Sri G. Venkata Reddy in the Chair)

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి :— నేను యిప్పుడు వున్న పరిస్థితి చెప్పాను. కాని, తెలుగు నేర్చుకున్నవారికి కొంత యిన్ సెంటివ్ యివ్వాలని మా ఉద్దేశ్యం. త్వరలోనే సహాయం జేయాలని ... ..

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—వారి ఉద్దేశాలు బాగానే వుంటాయి కాని, అమల్లో మాత్రం సున్నా. మూడు సంవత్సరాలనుంచీ జరుగుతున్న సమస్య. ఏ డిపార్టుమెంటుకు చెప్పినప్పటికి, దిక్కూ లేదు మొక్కూ లేదు. ఇంగ్లీషు నేర్చుకున్న వాడికి అదనంగా యిస్తారట, తెలుగు నేర్చుకుంటే ఇవ్వరట. తెలుగు నేర్చుకున్న వారికి యిస్తారా ? అని అడిగితే ఇంగ్లీషు నేర్చుకున్నవారికి యిస్తామని స్టేటు మెంటు యిస్తున్నారు. ఏమిటి యీ ప్రభుత్వ పాలసీ ?

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి :—ప్రశ్నలో ....

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—నేను వేసిన ప్రశ్న మీవద్దకు వచ్చేటప్పటికి సగం పోయింది. ఇక్కడికి వచ్చేటప్పటికి సమాధానం యీ విధంగా వున్నది. ఇప్పుడు స్పెషల్ కోర్సెస్ పెట్టడం జరిగింది. అధికార భాషగా అమలు జరుపుతామని ఒక ప్రక్కన చెబుతున్నారు అటువంటప్పుడు తెలుగు

నేర్చుకుంటే డిస్ క్రెడిట్ గా ఎందుకని ట్రీట్ చేస్తున్నారు? ఎందువలన తెలుగు పై యీ విధంగా సవతితల్లి ప్రేమ చూపుతున్నారు?

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి :—అతి త్వరలోనే దానిని నేను డిసైడ్ చేస్తాను. Within a few days we will be able to take a decision.

(శ్రీ) ని. వి. కె. రావు :— ఇంకా కొద్ది రోజులలో డెసిషను తీసుకుంటామన్నారు. ఇంగ్లీషు పార్టుహోండు వచ్చినవారికి అలవెన్సు యిస్తున్నారు. తెలుగు పార్టుహోండు వచ్చినవారికికూడా అలవెన్సు యిచ్చే నిర్ణయం తీసుకుంటారా? తెలుగు టైపురైటర్సులో కొత్త కీబోర్డు మీద పనిచేసేవారికి అలవెన్సు యివ్వాలన్నారు. పాత కీబోర్డువున్న రైటర్సుమీద పని చేసేవారికికూడా ఆ అలవెన్సు వర్తింపచేసినట్లు చేస్తారా? ఇంగ్లీషు అంటే ప్రత్యేక అభిమానం, తెలుగు అంటే సవతితల్లి ప్రేమ మాపించ వద్దు దయచేసి పరిశీలిస్తామని చెప్పండి.

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి :—పరిశీలన చేస్తామని చెబుతున్నాను. మొన్న మేము డిస్కస్ చేసినప్పుడు ఆ డిస్పారిటీ వున్నట్లు కనబడింది. వెంటనే చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. చేస్తామని చెప్పాను. మిగతావి ఆలోచించవలసివుంది.

(శ్రీ) పి. గున్నయ్య :— ప్రతి జిల్లాలోను తెలుగు టైపు రైటింగుకు ప్రొయినింగు సెంటర్సు పెట్టి వందమందికి ప్రొయినింగు యిచ్చే ఏర్పాటు చేస్తారా?

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి :—నిన్ననే ఆ ప్రశ్న ఆన్సరు చేశారు. విద్యా మంత్రిగారిని అడగాలి.

MEMBERS OF T.T.D. TRUST BOARD

442 –

* 143 (1832) Q.—Sri D. Venkatesam (Kuppam):—Will the hon Minister for Endowments be pleased to state :

(a) the district-wise number of members of the Trust Board of the Tirumala Devasthanam ;

(b) the expenditure incurred during 1967-68 and 1968-69 by the T. T. Devasthanam on T. A. and D. A for the members of the Trust Board , and

(c) the amenities provided to the members of the Board at the time of meetings ?

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాద్)—అధ్యక్షా, నిన్నటి రోజు విద్యాశాఖామంత్రిగారు తమ చర్చకు సమాధానంచెబుతూ కొన్ని విషయాలు తెలంగాణా ఉద్యమం గురించి చెప్పరానివిషయాలు చెప్పారు. తమకుతెలుసు, అంతా చర్చించారు పార్లమెంటులోకూడ చర్చించారు. హోం మినిస్టరుగారు ప్రధానమంత్రిగారుకూడ చెప్పారు తెలంగాణా ఉద్యమం ప్రజా ఉద్యమం ఇది కేవలం పిల్లకాయల ఉద్యమంకాదు ఇది ఒక స్పాంటేనియస్ మూమెంట్ అని. యావత్ దేశం అంగీకరించిన విషయమది అటువంటి ఉద్యమాన్ని నిన్న గౌరవనీయ మంత్రిగారు, అందులో విద్యాశాఖ మంత్రిగారు ఈ విధంగా ఇదేదో Urchins movement అని, దీనిని ఏదో politicians exploit చేస్తున్నారని అనడం, ఇది సరియైన విషయం కాదు, అధ్యక్షా. వారు ఆ పదాలను విరమించుకోవాలని తమ ద్వారా నేను కోరుతున్నాను.

విద్యాశాఖ మంత్రి (శ్రీ పి. వి. నరసింహారావు):—అధ్యక్షా, నేను నిన్న ప్రత్యుత్తరం మనవి చేసిన సందర్భంలో గౌరవ సభ్యులు నేను ఏ పంథాలో, ఏ order లో, ఏ క్రమంలో మాట్లాడదలచానో, ఆవిధంగా మాట్లాడ నివ్వకుండా, సూటిగా ఒక ప్రశ్నకు అన్నిటి కంటె ముందు జవాబు చెప్పాలి అని వారు insist చేయడం, అంతే కాకుండా కేవలం నేను మాట్లాడకుండా ఉండేటటువంటి పరిస్థితులు కల్పించడానికి ప్రయత్నం చేయడం, దాని మూలాన criptic గా ఒకే answer నాకు చెప్పవలసి వచ్చింది. దానిని ఉపసంహరించుకొనేటటువంటి ఆవశ్యకత నాకేమి కన్పించడం లేదు. అందుకని నేను ఏమి చెప్పబోతున్నానో, దానిని పూర్తిగా వినిన తరువాత ఆ context లో దానిని అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. Out of context ఏదైనా ఒక మాట మీరు తీసుకొని దానిని withdraw చేసుకొమ్మని చెప్పడం న్యాయం కాదు. అందుకని నేను తమ అనుమతితో నిన్న ఈ debate కు ప్రత్యుత్తరం చెప్పడానికి లేచాను. తాము అనుమతి ఇచ్చినారు అందుకని ఈ విషయాలన్నిటిని కూడా నేను ఏ క్రమంలో చెప్పడానికి తయారుగా ఉన్నానో, ఏ క్రమంలో నేను చెప్పడం సమంజసమని నేను అనుకొంటున్నానో, ఏ క్రమంలో చెప్పితే నా అభిమతం గౌరవ సభ్యులకు ఈ సభవారికి బాగా బోధపడుతుందని నేను అనుకొంటున్నానో ఆ క్రమంలో నన్ను చెప్పనిస్తే బాగుంటుంది. కనుక ఈనాడైనాగాని ఆ క్రమంలో చెప్పేదానికి అవకాశము నాకు దొరికితే నేను తప్పకుండా అన్నివిషయాంపైన తుణ్ణంగా

నాకు తెలిసినంతవరకు నా అభిమతాన్ని, నా అభిప్రాయాన్ని చెప్పుతాను. గౌరవ సభ్యులు చర్చల సందర్భంలో లేవదీసినటువంటి అన్ని ప్రశ్నలకు వీలైనంతవరకు ఇచ్చినటువంటి సమయంలో నేను ప్రత్యుత్తరం చెప్పడానికి ప్రయత్నం చేస్తాను.

Mr. Speaker :—The Minister has promised that he will refer to everything and then give his reply.

Sri Konda Lakshman Bapuji :—There must be something. ఏమీ సందర్భం లేకుండా వారు చెప్పారు. Urchins ను, students ను కొందరు politicians తమ vested interests కొరకు వాడుకొనిన ఫలితంగానే జరిగినటువంటి ఈ చావులకు వారు బాధ్యులు అనే భావము వారు స్పష్టంగా చెప్పారు. మీరు proceedings చూడండి. ఏ context లో తెలిపినా, గుండ్రంగ త్రిప్పి మరల చెప్పాలని అనుకొనినా, ఆ భావముమాత్రం, ఆ allegation మాత్రం clear గా ఉన్నది. కనుక దానికి మేము చెప్పేది, అది అతను withdraw చేసుకోవాలి లేకపోతే judicial enquiry కొరకు ఒప్పుకోవాలి ; గవర్నమెంటు పక్షము నుంచి. ఎందుకంటే మేము దానిమీద allegation పెట్టినా, investigation మమ్ములను చేయమని అనడానికి గవర్నమెంటువాళ్ళకు లేక వేరేవాళ్ళకు అవకాశం లేదుకదా. Investigation చేసే బాధ్యత అంతా గవర్నమెంటుపైన ఉంటుంది. Government పైన మేము పెట్టిన charge అది correct కాదు అనడం ఒకటే కాదు, తిరిగి వేరేవాళ్ళమీద charge పెట్టడం అది ఒకటి. వేరే వాళ్ళమీద charge Government పక్షము పెట్టినప్పుడు, అది authentic investigation కావాలి. So that everybody should know what the Government says and there should be no dispute. దానివలన మాకు సంతృప్తి కలుగుతుంది. అందుకుగాను judicial enquiry పెడితే, who are responsible for these students to take part in the political issue, whether we have utilized because there can be no other opinion. We are in the field, we are the elderly persons that misused them and they forced the public and the elderly persons to come into the field to save the interests of the public. ఇది ఒక issue గా ఉంటుంది. కనుక ఏమీ ఘర్షణ ఉండదు. Murders జరిగినా, ఏది జరిగినా, ఎవరు దానికి responsible అనేది అంటే misuse చేసినఫలితంగా జరిగిందా లేక Government మిస్సీఫా లేక గవర్నమెంటు తన use కొరకు వాళ్ళను రెచ్చగొట్టడం జరిగిందా, ఇది enquiry కావాలి. అందుకని దానిని మీరు ఒప్పుకోంటే మేము అభ్యంతరం పెట్టము. లేకపోతే you must withdraw.

Sri P. V. Narasimha Rao :—I have clearly stated under what circumstances I had to make that statement and I stand by that statement. There is no need for withdrawing it and there is no occasion for going into the whole thing by ordering a judicial enquiry. That does not arise.

Sri K. Lakshman Bapuji :—We would not allow this allegation unless it is proved, when it is levelled on the floor of the House, we do not allow him to proceed further whatever the consequences may be. The Government must know the facts. We are not going beyond the scope of any law. Hundreds of firings took place and hundreds died and not a single enquiry was ordered. On what basis

this Minister or any Minister can say that everything was very quiet and according to the justice required? Let them order an enquiry and we are prepared

श्री बदरी विशाल पित्ती —अध्यक्ष महोदय। मैं आप के द्वारा विद्या शाखा मत्री से एक अपील करता हूं। सडक पर एक कुत्ता मर जाता है तो जाने वाले आदमी के मुंह से सहानुभूति निकल जाती है। यहां ३०० आदमी मर गय और मत्री जी के मुख से सहानुभूति का एक शब्द भी नही निकला।

श्री पी बी नरसिंहाराव —मेरे पास सहानुभूति के इतने शब्द है लेकिन आप के पास ही उन को सुनने के लिए सब्र नही।

श्री बदरी विशाल पित्ती .—अगर सहानुभूति के शब्द है तो फिर आप उन को व्यक्त क्यों नहीं करते।

श्री पी. वी. नरसिंहाराव —मुझे उन को व्यक्त करन का मौका ही नही दिया जा रहा है मै अपनी राय बिला किसी मुबालेगे के, बिना किसी बात को छुपाए कहना चाहता हूँ लेकिन आनरेबल मेबर्स मुझ कहने नही दे रहे हैं इस लिए मुझे मजबूरी है।

श्री बदरी विशाल पित्ती :—सहानुभूति व्यक्त करना किस समय आता है इसका सवाल नही है। कल जो चीज हुई मत्री महोदय को उसका एहसास होगा। वह कम से कम सहानुभूति तो व्यक्त कर सकते थे। आप यह कहते है कि जब मौक करूकरूगा, तो फिर ठीक है, हम भी अपना कार्य करन पर मजबूर हैं, इनक्वाइरी भी नहीं करवाएगें क्योकि इसमें आप के पाप खुल कर सामन आजाएग लेकिन कम से कम आप इतना तो कर सकते थे।

Mr. Speaker :—I will do one thing. I will request all of you to hear the Minister's reply till the end. If still you are not satisfiied you can ask him to clarify certain things. As far as I am concerned, I will consider if there is anything which he should be asked to withdraw, finally So. first let us hear him till the end. Let us see what he has got to say. It is true that a number of students have lost their lives during the last 8 or 9 motihs. I think he will refer to that, and what explanation he is going to give on behalf of the Government let us hear him. Please hear him till the end.

Sri K. Atchuta Reddy (Kodangal) :—He has already given the explanation He has levelled the charge against the people, against the vested interests, against the politicians, who are exploiting the urchins, he has already levelled the charge. What is the explanation now? Unless this charge is withdrawn, no other explanation need be given. He has started with the charge.

Sri P V. Narasimha Rao :—I was made to start with that explanation. That is all. I had my own way of dealing with the points raised by the hon Members. I was not allowed to go my own way. I was not allowed to follow my own order. It was insisted that I should answer the question. I answered it. That is all.

(శ్రీ సి పొచ్. రాజేశ్వర్‌రావు .—అధ్యక్షా, మళ్ళీ charges, counter charges వాతావరణంలోకి పోకుండానే మంత్రిగారు, నా అభిప్రాయంలో, చని పోయినటువంటి బిడ్డలగురించిగాని, లేకుంటే జరిగినటువంటి అన్యాయాలు, అక్ర మాలు లేక మరణాలు జరిగినా, వాటినిగురించి సానుభూతి తెలుపకూడదనేటు వంటి అభిప్రాయంలో మంత్రిగారు ఉంటారని నేను అనుకోవడంలేదు. కాని ఏ పరిస్థితులు వచ్చినా, ఏ ఒత్తిడి వచ్చినా అంత sweeping statementవారినుంచి మొట్టమొదటే రావడం దురదృష్టమని నేను అనుకొంటున్నాను. అయినప్పటికీ వారు సమస్యను సంపూర్ణంగా మొదటినుంచి ఆఖరువరకు పరిశీలనచేస్తూ ఆ సందర్భశుద్ధిగా వారు చెప్పవలసిన అభిప్రాయముచెప్పవలసియుండెనుగాని సభలో లేక దేశంలో యీ వాతావరణము ఉన్నప్పుడు వారు అది చాలా సంక్షిప్తంగా ఒక అభిప్రాయాన్ని ఏ వాతావరణంలో చెప్పినా అది సరిగా ఉండదు. కాబట్టి తమరు సెలవిచ్చినట్లు వారిని సంపూర్ణంగా వినిన తరువాత వారి ఉపన్యాసము తరువాత, ప్రశ్నలు వేయడం బాగుంటుందని నేను అనుకొంటున్నాను.

(శ్రీ పి. నరసింగరావు .—ఇపుడు మంత్రిగారు మాట్లాడుతూ "నాకు అవకాశం దొరకలేదు ; నన్ను మాట్లాడనివ్వకుండానే ఇంటరప్షన్స్ చేశారు" అన్నారు. అధ్యక్షా, తమరు వారికి 84 పేజీల నోట్ యీ టేబుల్‌మీద పెట్ట టానికి అవకాశం ఇచ్చారు. ఈ 84 పేజీలలో ఒక్క సానుభూతివాక్యం చెప్ప లేదు. వారికి అవకాశం లేదని చెప్పటం సరైనదికాదు. తెలంగాణాలో ఈ 8 మాసాలనుండి జరిగిన విషయాలను వారు మరచిపోయారు.

Sri Konda Lakshman Bapuj. .—Either remove from the proceedings his remark—టేప్ రికార్డర్ నుండి కరెక్టు వర్షన్ తీసుకొని—

Mr Speaker :—I will consider about it

Sri Konda Laksiman Bapuji —He has said there is no question of giving an explanation.

Mr. Speaker :—I will take from the Tape recorder and consider.

(Mr. Deputy Speaker in the Chair)

(శ్రీ ఎం. మాణిక్‌రావు (తాండూర్) :—అధ్యక్షా, నిన్న ఏమి జరిగిం దంటే—మిత్రులు నరసింగరావుగారు మంత్రిగారిని సానుభూతి చెప్పాలని చెప్పారు. కాని మంత్రిగారు ఏమి అన్నారంటే—నేను స్టేజ్ బై స్టేజ్ మాట్లాడి చెబుతాను—అన్నారు. వారుపెట్టిన ఎలిగేషన్స్ ముఖ్యముగా మాకు కాకుండా—ఇది మొత్తం స్టూడెంట్స్ కమ్యూనిటికి, తెలంగాణా ప్రజలకు ఒక దెబ్బ అని నేను చెబుతున్నాను. ముఖ్యంగా నేను మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే—మీరు తెలంగాణా మంత్రిగా ఉండి, తెలంగాణాలో విద్యార్థులకు అట్లా చార్జెస్ పెట్టటం మంచిదికాదు, మీరు దయచేసి విత్‌డ్రా చేయమని మనవి చేస్తున్నాను. ఇది బాగుండదు అని వారికి చెబుతున్నాను. మీరు ముందు విత్‌డ్రా చేసుకోండి. నేను విత్‌డ్రా చేయను—అంటే బాగుండదు. వారు విత్‌డ్రా చేసిన తర్వాతనే మాట్లాడాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్—కొండాలక్ష్మన్‌గారు ఎక్స్‌పంజ్ చేయమని కోరారు. స్పీకర్‌గారు చేవ్‌రికార్డర్ తెప్పించి ఎగ్జామిన్ చేస్తారు. దాంట్లో అట్లా గనుక ఉంటే నేను విచారణ చేస్తాను అన్నారు.

(శ్రీ) కొండా లక్ష్మన్ బాపూజీ:—అది ఎక్స్‌పంజ్ అయిన తర్వాతనే మనం ప్రొసీడ్ అవుదాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—తమరు అట్లా కోరలేదుకదా.

श्री बदरी विशाल पित्ती :—अध्यक्ष महोदय । यह जो एक्सपज करने की बात है, कोई चीज असंसदीय हो या अनपारलियमेंटरी हो तो आप उस को वहां से एक्सपज कर सकते हैं ।

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఎక్స్‌పంజ్ చేయటానికి స్పీకర్‌గారికి రూల్సులో అధికారాలు ఉన్నవి. ఏ సమయంలో, ఏ పదాలు ఎక్స్‌పంజ్ చేయాలో, చేయకూడదో, వారికి పూర్తి సంపూర్ణమైన అధికారం ఉంది. కేవలం అన్‌పార్లమెంటరీ వర్డ్ యే ఎక్స్‌పంజ్ చేయాలని లేదు. తమరు కావాలంటే మళ్లీ పరిశీలించండి.

श्री बदरी विशाल पित्ती —अध्यक्ष महोदय । आप जरा इस को देख लें । मुझ बहुत अफसोस है कि शिक्षा मंत्री एसा रवैय्या एखतियार किये हुए है । उस को दृष्टि में बहुतअफ सोस है कि शिक्षा मत्री एसा रवैय्या एखितयार किय हुए हैं । उस को दृष्टि में रखते हुए मेरे सामनें दो ही तरीख रह जाते है । एक तो यह कि मैं उन को बोलने न दू । या जब वे बोलते है तो मै उस को न सुनू । कल तो हमने उन को बोलनें न दिया । और आज मै उनकी बात न सुनूगा । इस लिए मै सदन से बाहेर जाऊगा. . . . . .

Mr. Deputy Speaker :—Let him speak.

श्री बदरी विशाल पित्ती —वे वही बोलेग जो अब तक बोलते आये है । वे शिक्षा मत्री है और उन्हे इतनी भी सहानुभूति नही । उन के इस रवैये पर मै अपना विरोध करते हुए सदन से बाहर चला जाता हू ।।

(Sri Badri Vishal Pitti left the Assembly Chambers)

Mr. Deputy Speaker :—The Minister to take the consensus of the House that they felt—వారికి ఏదో అనిపించింది కాబట్టి—దానినిగురించి తమరు యీ సర్‌కమస్టెన్సెస్‌లో...

(శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజీ:—అధ్యక్షా, సానుభూతి వత్తిడిచేసిచెప్పిస్తే ఏమి లాభం? వారు ఏమి చార్జి అయితే చేశారో, అది వారు విత్‌డ్రా చేసుకోవాలి. లేకపోతే జ్యుడిషియల్ ఎంక్వయిరీకొరకు ఎగ్రీకావాలి. లేకపోతే ఎక్స్‌పంజ్ అయినా చేయండి. అది ఎక్స్‌పం చేసే విషయంలో రూల్సులో ఉన్నదా? లేదా? అది ఎక్స్‌పంజ్ చేస్తానంటారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఎక్స్‌పంజ్‌కొరకు—ఇపుడు స్పీకర్‌గారు తమకు సెలవిచ్చి వెళ్లారు.

(శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజీ:—ఎగ్జామిన్ చేస్తామన్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఎగ్జామిన్ చేసి, అందులో అట్లా ఉంటే, అది మేము తీసివేస్తాము అన్నారు

(శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజీ :—ఎగ్జామినేషన్ అయ్యేంతవరకు యీ సమస్య పోస్ట్‌పోన్ చేయండి. వేరే విషయం తీసుకోవచ్చును.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వేరే సమస్య అంటే—రెవిన్యూ డిమాండ్ ఉంది.

(శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజీ :—ఎడ్యుకేషన్ డిమాండ్‌పై రేపు సమాధానం ఇస్తారు. ఏమి తొందర వచ్చింది ? ఇపుడు రెవిన్యూ డిమాండ్ తీసుకోండి. ఒకవేళ అది ఎక్స్‌పంజ్ కాకపోతే—we have to act.

(Mr. Speaker in the Chair)

Mr Speaker .—I willget it verfieid from the tape recorder and the proceedings. As to what portions should be expunged, I will consider about it. Now, leave it to me.

(శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజీ :—ఒకవేళ తమరు ఎక్స్‌పంజ్‌చేయటానికి రూల్సులో రాను అంటే...

Mr. Speaker :—After all, I might get the portions which are objectionable expunged.

(శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజీ :—రూల్సుప్రకారం ఒర్మిట్ చేయవచ్చును అని తమరి అభిప్రాయ ఉండవచ్చునుగాక. రూల్సు ప్రకారం పర్మిట్ చేసినా గాని—ఆ అబ్‌జక్షన్—మేము ప్రొటెస్టు చేయటానికి మాకు హక్కు ఉన్నదికదా.

Mr. Speaker .—You have already protested and voiced your objection

Sri Konda Lakshman Bapuji :—That is not enough, By allowing him to speak. without knowing whether they will be expunged or whether a judicial enquiry will be made or whether he will withdraw or not.. ..

Mr. Speaker :—As to what portion of that proceedings should be expunged I will consider.

(శ్రీ) సి. వి. కె. రావు : —అధ్యక్షా, 241 రూలుక్రింద నేను ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తున్నాను. ఇప్పుడు గౌరసభ్యులు చెప్పేదానిలో భిన్నాభిప్రాయం ఇంకోటి అని నేను చెప్పటం లేదు. మంత్రిగారికి సంబంధించిన డిమాండ్ మీద సమాధానం ఇచ్చేటప్పుడు మధ్యన మాకు " ఫలానిది విత్‌డ్రా చేయమని, ఎక్స్‌పంజ్ చేయమని " అడగటానికి హక్కు ఉన్నదా ? మీరు దాని మీద ఉన్నదని చెబితే — వాకు కూడ కొన్ని విషయాలు అడగవలసినని ఉంటుంది. A point of order may be raised in relation to the business before the Assembly at the moment. బిజినెస్ ఏమిటంటే యీ రోజున ఎడ్యుకేషన్ డిమాండ్ మీద సమాధానం ఇవ్వాలి. ఆ సమాధానాన్ని మేము పిన్ పాయింట్ చేయాలి.

Sri P. Narasimga Rao :—Sir, I have a point of order on his point of order.

Mr. Speaker :—Both of you do not have any point of order because a point of order relates only to interpretation of the rules There is no question about it. After all, Mr. Bapuji, yourself, and all of you are taking objection to a portion of the remark made by Mr. Narasimha Rao on the ground that it was not justified.

Sri C. V K. Rao :—They want him to withdraw that They want you to expunge that.

Sri V. B. Raju (Siddipet) :-Sir, may I suggest a way-out which I hope will be acceptable ? Two issues seem to be involved in it. One is an expression of sympathy and passing condolences to those who have lost their lives. Sir, the House has already passed a resolution and I do not think the Minister in the heat of the moment has said anything contrary to that. I do not think he will have any objection in condoling the loss of lives since the House has passed a resolution extending its sympathy and all those things. The second point is, throwing an aspersion. It is not for the person who throws the aspersion to decide whether it is an aspersion or not, it is for the person who has actually felt about it Some friends feel that it is an aspersion. Supposing the hon. Minister makes an aspersion, he should not stand on prestige Let me submit, it is not actually the words, but the spirit behind the words or the context which mostly counts, as the hon Minister put it or the atmosphere in the House in which actually the words have been received. All put together. some hon. members feel thpt outside the House and inside the House there is a feeling that the words are actually leading to an asperson and therefore the words are not happy. When they say so, I think in all fairness, in order to create a good atmosphero the hon. Minister would give consideration for this. What exactly the hon. members want is when this has been a preface for today's actual debate, when this has been raised, the matter should be cleared. If it is cleared, I think, the debate can go on and voting can go on. After all, there shall be no prestige on the part of anybody. It is the question of actually creating a good atmosphere here and making everybody who participates here to feel happy about it. It is the responsibility of the Government first to create such conditions because it is in their own interests that they should get their money, they should get the demand passed and they should get the co-operation of every member.

(శ్రీ) సి. వి. కె. రావు :—మీతో లక్ష్మణ్ బాపూజీగారు అంగీకరిస్తారేమో అడగండి.

(శ్రీ) సి. జంగారెడ్డి :— విద్యామంత్రిగారు చెప్పినదానిలో కొంతవరకు యథార్థం ఉన్నది. ఎందుకంటె వారి ప్రక్కన కూర్చున్న బెంచిలో వాళ్లే ఎక్స్ ప్లాయిట్ చేసి మంత్రులు అయినారు. కాబట్టి వారు అన్నదానిలో — వారికి వారికి ఉండవచ్చు, ఫ్రెటివారికి కూడ వర్తిస్తుంది కాబట్టి వారు విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం లేదు.

(శ్రీ) కె. ఎస్. నారాయణ (సికింద్రాబాద్) :—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు చేసినది చాల సీరియస్ డెలిగేషన్ అనే బాధ మా అందరి మనస్సులో

యున్నది. ఎవరు ఈ కిల్లింగ్‌కు బాధ్యులు అని అంటే కొంతమంది వెస్టెడ్ ఇంట రెస్ట్స్ కలిగినటువంటి పొలిటీషియన్స్ అని అన్నారు. కాని ఫాక్ట్స్ వేరే విధంగా చెపుతున్నాయి. ప్రభుత్వం యిచ్చిన ఫైరింగ్స్‌లలో ఎంక్వయిరీ వేయలేదు గాని రెండు విషయాలలో గవర్నమెంటు ఎంక్వయిరీ ఆర్డరు చేసినది. ఒకటి సికింద్రా బాద్‌లో ఏప్రిల్ 4వ తేదీనాడు జరిగిన పోలీస్ ఫైరింగ్. 2. ఖంషాబాద్‌లో జరిగినది, ఆ డేట్ నాకు జ్ఞాపకం లేదు. ఈ రెండు పోలీస్ ఫైరింగ్స్ మీద ఎంక్వయిరీ గవర్నమెంటు వేసినది. జిల్లా కలెక్టరు, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌ను ఎంక్వయిరీ చేయమని అన్నారు. రెండు ఫైరింగ్‌లలో పోలీసు అన్యాయంగా వారి హద్దుకు మించి ఫైర్ ఓపెన్ చేసినారు గవర్నమెంటు బాధ్యత పోలీసు బాధ్యత అని రిపోర్టు యిచ్చినారు. ఇంతమటుకు ఆ స్టేట్‌మెంటు కూడ ప్రభుత్వం రిలీజ్ చేయలేదు. రిపోర్టు మార్చమంటే మార్చనందుకు ఆ అధికారిని ప్రభుత్వం వారు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆఫీసరు ఎంక్వయిరీ చేసిన రిపో ర్టులోనే ప్రభుత్వం బాధ్యత వహించాలి, పోలీసువారు బాధ్యులు పోలీసు ఫైరింగ్స్‌కు కిల్లింగ్స్‌కు అని అన్నప్పుడు మంత్రిగారు ఎవరో పొలిటీషియన్స్ దీనికి బాధ్యులు అని చెప్పడం సరైనది కాదు.

(శ్రీ డి. వెంకటేశం :— పెద్దలు ఎక్స్ మినిష్టరుగారు కొండాలక్ష్మణ్ బాపూజీగారు మాట్లాడుతూ "I won't allow the Minister to proceed further. I am prepared to face whatever the consequences may be." అని సభా మర్యాదలను కూడ కాపాడకుండా తమ పర్మిషన్ లేకుండా మాను ఒక డిక్టేటెడ్ టరమ్స్‌తో యివ్వడం సభా మర్యాదకే సరిపోని విషయం. దీనిని గురించి స్పీకరుగారు ఆ పదాలను ఎక్స్‌పంజ్ చేయడంలేదు వారి యొక్క అభి ప్రాయం తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

Mr. Speaker :—You leave it to me.

Sri Konda Laxman Bapuji :—It is a misinterpretation.

Mr. Speaker :—He did not speak without my permission. He had my permission when he spoke all that.

(శ్రీ కె. రాజమల్లు (చెన్నూర్) :—ఒకవైపు వాతావరణం సరిగా లేదు. ఇటువంటి పరిస్థితులలో నేను ఏదో మాట్లాడవలసింది మాట్లాడినా దానిని వాపస్ తీసుకొనేది లేదని చెప్పడం జరిగింది. అటువంటి పదాలు ఏమైనా ఉంటే వాటిని ఎక్స్‌పంజ్ చేయవలసి ఉంటుందేమో చూస్తానని మీరు చెబుతున్నారు,

మిస్టర్ స్పీకర్ :—కరెక్ట్‌గా నేను విన్న విషయాలు చెప్పవలసి వస్తే— నరసింగరావుగారు ఏమి చెప్పారో నాకు జ్ఞాపకం లేదుగాని, ఈశ్వరీబాయిగారు చెప్పినది నాకు బాగా జ్ఞాపకం ఉన్నది. 800 మందిని మీ పొట్టలో పెట్టుకొన్నా రని అట్లా అని అన్నారు. అప్పుడు బహుశః ఆయన ప్రొవోక్ అయి ఆయన కూడ ఒక విధంగా చెప్పి ఉంటారు.

Sri P. V. Narsimha Rao :—I only said that I refute the allegation

మిస్టర్ స్పీకర్ :—ఆ పరిస్థితులలో వారు చెప్పవలసి వచ్చినది గాని ఏ పోరస్స్ ఎక్స్‌పంజ్ చేయవలసివస్తే, ఆ కాంటెక్ట్స్‌లో ఉన్నటువంటివన్నీ ఎక్స్ పంజ్ చేయవలసి వస్తుదేమోనని నేను అనుకుంటున్నాను. Personally, Mr Narsimh Rao will not be responsible; the Government may be responsible. That is a different matter

Sri V. B. Raju ;—It is not the words that matter. When there is a feeling, it is better to clear that feeling.

Mr. Speaker .—Let him have his say. That is why, you please allow the Minister to give his reply. To whatever he has stated, he must be in a position to explain. Let us hear him. I am not trying to justify what he has stated, but what I am saying is, in what context—ఏ సందర్భంలో ఏ విధంగా చెప్పారనే విషయం కూడ మన దృష్టిలో ఉంచుకోవాలి, జ్ఞాపకం ఉంచుకోవాలి,

(శ్రీ) కె. రాజమల్లు :—ఏ కాంటెక్ట్స్‌లో చెప్పనివ్వండి, ఆ చెప్పవలసిన మాటలు అన్నీ చెప్పినతరువాత ఆ చివర చూసేది ఉంటే బాగా ఉండేది మొదలే....

మిస్టర్ స్పీకర్ :—రాజమల్లుగారు, వారు ఏమి చెపుతారో వారి సమాధానం విందాము. ఆ విషయాన్ని గురించి మీరింతమంది ఆందోళన పడుతున్నారు కాబట్టి రాజుగారు కూడ ఏదో సలహా చెప్పారు కాబట్టి వారు ఏమి చెపుతారో విందాము. Let us hear his reply.

(శ్రీ) కె. రాజమల్లు :—ఇదివరకు వారు ఏవైతే మాటలు చెప్పినారో, మీరు చెప్పినారు గదా. ఎక్స్‌పంజ్ చేయడానికి వీలు ఉండేది ఉంటే చేస్తామని. 15 నిముషాలు, అరగంట అక్కర్న్ చేయండి, ఆ రికార్డు చూడండి. ఆ తరువాత మళ్లీ....

మిస్టర్ స్పీకర్ :—వారు చెప్పినతరువాత ఆ విషయం ఆలోచిస్తాను.

(శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజీ :—వారి స్పీచ్ పూర్వం ఎక్స్‌పంజ్‌చేసే దానికి ఎగ్జామిన్ చేయమంటే తమరు అది ఒప్పుకోవడం లేదు. ఎంక్వయిరీకి కూడ సిద్ధంగా లేరు. అందుచేత దీనికి వ్యతిరేకంగా వారి స్పీచ్ మేము బ్రొటెస్ట్ చేసి వాకౌట్ చేస్తున్నాము.

(Sri Konda Laxman Bapuji accompained by some other members left the Assembly Chambers)

(Sri M. Manik Rao while leaving the Assembly Chambers '—Jai Telangana', 'Jai Telangana'. * * * * * * * *)

Mr. Speaker.—That will not be on record. It won't form part of the record.

Sri M. Manik Rao :—(While going out) Let us prove it, let us face it.

---

* * * Expunged as ordered by the chair.

ANNUAL FINANCIAL STATEMENT
(BUDGET) FOR 1969-1970

VOTING OF DEMANDS FOR GRANTS
DEMAND NO No XVII EDUCATION Rs. 52,93,92,900/—

(శ్రీ) పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, ఈ చర్చ సందర్భంలో 24 మంది గౌరవ సభ్యులు పాల్గొన్నారు. నేను వీన్న మనవి చేసినట్లు చాల చక్కని సూచనలు చేసినారు. వారికి నేను యిదివరకే నా ధన్యవాదాలు సమర్పించు కొన్నాను. అనేక విషయాలతోపాటు విద్యా రంగానికి సంబంధించిన ..

(శ్రీ) పి. నరసింగరావు :—నేను కోరినా గాని, తమరు కోరినాగాని ..

(శ్రీ) పి. వి. నరసింహారావు :— నేను ఏమి చెపుతున్నానో వినను కూడ వినకుండా యిట్లా చేస్తే ఏమిటి? నా రెండవ సెంటన్స్ అయినా వినరుగదా.

(శ్రీ) పి. నరసింగరావు :—నేను వాకౌట్ చేస్తున్నాను

(Sri. P. V. Narasinga Rao and another member then left the Assembly Chambers)

(శ్రీ) పి. వి. నరసింహారావు :—వారు సూచించిన అన్ని విషయాలతోపాటు చర్చలోకి వచ్చిన అనేక సమస్యలతో పాటు, ప్రస్తుతం కొన్ని మాసాల నుంచి ఆంధ్రప్రదేశ్ లో ఒక పెద్ద భాగం అయిన తెలంగాణ ప్రాంతంలో విద్యాలయాలు మూసివేత, పరీక్షలు జరగకుండా ఉండడం దానివల్ల విద్యార్థులకు కలిగినటువంటి నష్టం, ఆ నష్టం మూలాన తల్లితండ్రులకు కలుగుతూ ఉన్నటువంటి ఆందోళన, అనేక పరిస్థితులలో కొందరు విద్యార్థులు అసువులు కోల్పోవడం యిన్ని విధాల నష్టంలు జరగడాన్ని గురించి కూడ గౌరవ సభ్యులు చెప్పినారు. గౌరవ సభ్యులు చెప్పిన అన్ని విషయాలలో కల్లా మొట్టమొదట నిన్నకూడ గౌరవసభ్యులకు ముందు రిఫర్ చేసి ఈ విషయాన్ని మొట్టమొదట చెప్పాలని అనుకొన్నాను. నిన్నటి పరిస్థితులలో అది సాధ్యం కాలేదు నేను నిన్న అనుకొన్న ప్రకారం మొట్టమొదట ఈ విషయాన్ని గురించి మనవి చేస్తాను

అధ్యక్షా, ఇదివరకే పూజ్యులు రాజుగారు చెప్పినట్లుగా, యీ ఉద్యమం సందర్భంలో జరిగినటువంటి ప్రాణనష్టాన్ని గురించి, యితర నష్టాలను గురించి యీ సభ ఒక తీర్మానాన్ని ఆమోదించి వుంది. ఈ సందర్భంలో, ముఖ్యంగా యీ ప్రాణాలను కోల్పోయిన విద్యార్థులెవరైతే వున్నారో అనేక తరగతుల విద్యార్థులు—వారిపట్ల సానుభూతి తెలపడం—సానుభూతేకాక : నాకు వున్నటువంటి ప్రగాఢ సంతాపాన్ని, దుఃఖాన్ని తెలుపడం, విద్యా మంత్రి హోదాలో నాకర్తవ్యంగా భావిస్తాను. అందుకని నా ప్రగాఢమైన దుఃఖాన్ని తెలుపు తున్నాను (సభలో హర్షం)

విద్యారంగంలో, పాపం, ఏ దోషంలేక ఏ విధమైన బాధ్యత కొందరికి తెలిసి, కొందరికి తెలియక, ఏదో ఒక సందర్భంలో మనకు అన్యాయం జరిగిందని యీ ప్రాంతీయవాసులకు అన్యాయం జరుగుతూవచ్చిందని, ఆ అన్యాయాన్ని

ఎదుర్కొనడానికి యింక ఎవరూలేరు, మన ముమాత్రమే వున్నామనే ఉత్సాహముతో-ఆ పరిస్థితులలో కొందరు విద్యార్థులు, వారిలో వుండేటటువంటి స్వాభావిక అదర్శవాదతత్వాన్ని పురస్కరించుకుని - 'ఇన్సెట్ ఐడియలిజం' ను పురస్కరించుకుని, రావడం జరిగింది. అయితే యిది విద్యార్థులనరకే మనం చానిని-వారికి సంతృప్తి కలిగించడానికి ప్రయత్నిస్తే యీ పరిస్థితులు యిట్లా రాజకీయాలలోకి పోవునేమో, ఆ విధంగా కొంతమంది 'ఇస్వాట్ ఐడియలిజం' లో ప్రారంభమైనది. అది అట్లా అట్లా పెరిగి విద్యార్థులు కానివారు అందులో రాజకీయాలలో వున్నవారు కొందరు--నేను వారిని పేరు పెట్టి చెప్పడంలేదు-యిది అధ్యక్షతకు సంబంధించిన విషయం-కొత్తగా నేను చెప్పే విషయం కూడా ఏమీ లేదు కాబట్టి, నడుస్తున్న బండిలో కొందరు ఎక్కడం జరిగింది. కాని దురదృష్టవశాత్తు, నడుస్తున్న బండిలో ఎక్కడమేగాని, ఆ బండికి బ్రేకులు లేకుండా చేశారు. స్టీరింగ్ ఒకడికి చేతిలో లేకుండా పోయింది ఈ పరిస్థితులలో యీ నాడు విద్యారంగంలో జరిగినటువంటి అవకతవక, జరిగినటువంటి ఆల్లకల్లోలం దానికంతటికీ మనం మన సంతాపాన్ని తెలుపుకోకతప్పదు. నేను నా సంతాపాన్ని తెలుపుతూ ఒక విషయం మనవిచేస్తాను. పరీక్షలు జరగనిదే విద్యార్థులను ప్రమోట్ చేసి పై క్లాసులకు పంపించలేదు కాబట్టి, పందలు వేలమంది విద్యార్థులు మూకెరిగార్స్ చెడిపోతున్నవి, ఏ కొద్ది మందో విద్యార్థులు, విద్యార్థులలో లేనటువంటి యితరులుకూడా మమ్ములను ప్రతిఘటించడంమూలంగా, మమ్ములను అపడం మూలంగా మేము బళ్లలోకి వెళ్లే పరిస్థితి లేకుండా చేశారు. ఇప్పటికైనా మొట్టమొదట పరీక్ష 11 వ మార్చిన ప్రారంభం కావలసినది పబ్లిక్ ఎగ్జామినేషన్. ఎప్పుడైతే విద్యార్థులు 11 వ మార్చికి పందు. మూడు రోజులకు ముందు 8, 9 మార్చిన రెడ్డివోస్టల్‌లో సమావేశమై మనమంతా బళ్లకు వెళ్లకూడదు అని అనుకున్నప్పుడు, సరే కొద్ది రోజులలో వారిని మనం వారిని బళ్లకు పంపించవచ్చును నచ్చజెప్పి అనే ఉద్దేశంతో..... అనాడే ఖచ్చితంగా అదే మూడు రోజులలో గనుక పరీక్షలు మొదలుపెట్టినట్లయితే అది కొంతవరకు ప్రొవొకేటివ్ అవుతుందనే ఉద్దేశంతో వెంటనే తేదీలు మార్చి ఒక నెలరోజులు సమయం యిచ్చి, పదిహేను ఏప్రిల్‌లో జరుపుతామని ప్రకటించడం జరిగింది. అధ్యక్షా, ఆ సరుగత పరిస్థితులు కొంతవరకు తీవ్రరూపం దాల్చినవి. కాబట్టి, 15 ఏప్రిల్ నాడయినా పరీక్షలు జరుగుతాయా? లేదా అనే సందేహం వచ్చినప్పుడు పన్నెండవ ఏప్రిల్ వరకు కూడా వేచి వుండి, ఈ పరిస్థితులు ఎట్లా వున్నాయో క్షుణ్ణంగా అవగాహన చేసుకొని, అన్నివిధాలా ఆలోచన చేసి, చానివల్ల కష్టనష్టాలు ఎంతమందికి వస్తాయి? అనేది బాగా పరిశీలించి, ఏమైనాసరే మళ్లీ ఒక పోస్ట్‌పోన్ మెంట్ తప్పదనే పరిస్థితిలో అది చేయడమే సమంజసమనుకొని 15 వ ఏప్రిల్ నుంచి 3 వ జూన్ వరకు -- అంటే నెల పదిహేను రోజులపైన మూడు రోజులు -- క్షైము తీసుకుని జూన్ 3 అని పెట్టడం జరిగింది. అధ్యక్షా, యిన్నిసార్లు వాయిదాలు వేస్తూకూడా పరీక్షలు పెట్టాలనే నిశ్చయం ఎందుకు చేయవలసివచ్చిందీ అంటే -- పరీక్షలలో వీరు కూర్చోకపోతే, యిందులో అనేకులు ఓవర్ ఏజ్ అయిపోతారు.

ఐ. ఐ. టి. మొదలైన ఉన్నత విద్యలకు, యితర చోట్లకు వెళ్ళవలసినవారు ఆ అవకాశాన్ని సంపూర్ణంగా, శాశ్వతంగా కోల్పోతారు. కాబట్టి, యీ పరిస్థితులన్నీ ఆలోచించి, పరీక్షలు పెట్టుకోక తప్పదు, పరీక్షలు పెట్టాలి. పరీక్షలు ఎవరికోసరం? అంటే—పరీక్షలు వ్రాసి, పాసై బాగుపడదామనుకునేవారికి—పెడతామేగాని, వారిలోనిద్యార్థులుకానివారు, మిమ్మల్నివెళ్లనివ్వము అనేవారు, లేదా విద్యార్థులలోకూడా కొందరు మరీ యీ ఉద్యమంతో యిన్‌వాల్వ్ అయిమనం పోగూడదని అనుకుంటే, వారికోసరకు కాదుపరీక్షలు. కాబట్టి, పరీక్షలకు ఎవరైతే పోవాలనుకుంటున్నారో—అశేష విద్యార్థిలోకం వున్నది, చాలా పెద్ద, ఓవర్ వెల్మింగ్ సంఖ్యలోనే వున్నారు వెళ్లాలనుకునేవారు: అందుకని పరీక్షలు పెట్టాలనుకోవడం జరిగింది. అయితే, మూడవనాడు పెట్టిన పరీక్ష మళ్లీ వాయిదా వేయగూడదా? అని మళ్లీ ఆలోచించవలసివచ్చినప్పుడు అది వాయిదావేస్తే ఒక సంవత్సరం నష్టమైపోతుంది, విద్యార్థులు ఆనాటి పరీక్షలలోగనుక కూర్చోకపోతే మళ్ళీ రిట్రీవ్ చేయలేము పరిస్థితిని, అప్పుడు పెట్టీ ఒకటే, తరువాత పెట్టినా పెట్టకపోయినా ఒకటే అనే అభిప్రాయానికి వచ్చాము కాబట్టి, యీ నిర్ణయానికి వచ్చిన తరువాతనే చాలా బాధ్యతతో ముఖ్యమంత్రిగారు, కాబినెట్, మినిస్టర్సు అంతాకూడా ఆలోచించి యింక వాయిదా వేయడం తప్పదు, విద్యార్థులకు ఒక సంవత్సరం నష్టం కాకుండా వుండాలని మనం అనుకున్నట్లయితే మూడవ జూన్‌న పరీక్షలు పెట్టక తప్పదు అనుకున్నాం ఆంధ్ర ప్రాంతంలో 15 వ ఏప్రిల్ నాటి పరీక్ష అట్లాగే కొనసాగిపోయింది, అక్కడ రిజల్ట్సు వచ్చాయి. అక్కడ జూనియర్ కాలేజెస్‌కు విద్యార్థులు వెళ్ళారు అడ్మిషన్స్ దొరికినాయి. అక్కడ సాఫీగా జరిగిపోతూవుంటే యిక్కడ, తెలంగాణా ప్రాంతం విద్యార్థులకు తీరని నష్టం జరగడం యిష్టం లేకనే దానిని ఏవిధంగానైనా సరే ఎవాయిడ్ చేయాలనే ఉద్దేశంతో యీ విధంగా చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. కాని, దురదృష్టవశాత్తూ హైదరాబాద్‌లో జూన్ 3, 4 తేదీలలో జరిగినటువంటి సంఘటనలకు యిందులో విద్యార్థుల బాధ్యత వున్నదని నేను ఎప్పుడూ అనడంలేదు. కొన్నికొన్ని సెంటర్సులో పరీక్షలకు కూర్చోవలసిన విద్యార్థులలో 70 పర్సెంట్, 80 పర్సెంట్ ట్విన్ సిటీలో కొన్ని సెంటర్సులో నూటికి నూరుశాతం విద్యార్థులు వెళ్లి పరీక్షలు యివ్వడానికి ప్రయత్నం చేశారు. రెండు రోజులు పరీక్ష యిచ్చారు. కాని, మరి, మనకు లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెం అంటూ ఒకటి క్రియేట్ చేయబడినప్పుడు యీ ముక్కుపచ్చలారని విద్యార్థులను యీ కల్లోలంలో యిన్‌వాల్వ్ చేసినట్లయితే—పరీక్ష మిషమీద, పరీక్షల కార్యక్రమంలో నిమగ్నులైన విద్యార్థులకు గనుక నష్టం జరిగితే—యిది మంచిది కాదు, ప్రాణహానికూడ జరిగే ప్రమాదం ఆనాడు కనిపించింది కాబట్టి మరి పరిస్థితి? లే-పోతే ప్రాణహానా? అని యీ రెండింటిలో మళ్ళీ చాయిస్ చేసుకోవలసివచ్చింది కాబట్టి పరీక్షలు మళ్లీ పోస్టుపోన్ చేయడం తప్పనిసరి అయింది. ఈనాడు ఎంతో ప్రయత్నం చేస్తున్నాం. విద్యార్థులు వందలువందలు సంఖ్యలో; వేలవేల సంఖ్యలో అప్పుడప్పుడూ వచ్చి చెబుతున్నారు—మాకు పరీక్షలు కావాలి, స్కూల్సు తెరవండి, కాలేజెస్ తెరవండి, మేము వెళ్లడానికి సిద్ధంగా వున్నాం

అని కొందరు వెడతాము అంటూవుంటే, మరికొందరు డిటర్‌మిండ్ మైనారిటీ కొంత మంది వారు వెళ్లడానికి విల్లేదు అంటున్నారు, ఈ పరిస్థితులలో నెమ్మదిగా విద్యాలయాలు తెరవడానికి ప్రయత్నం చేస్తూవున్నాం; చేసినాము. ఒక నెల రోజులుగా మా యీ ప్రయత్నం సాగుతూ వున్నది; అంచెలవారీగా మొదట ఒక స్టాయికి, రెండు యింకొకస్థాయికి, తరువాత మూడవస్థాయికి, యీ స్థాయిలలో యీ విద్యాలయాలు తెరవడం జరుగుతూ వున్నది. ఇప్పటికి విద్యార్థి లోకానికి నేను ఒక మనవి చేయదలచుకున్నాను. తెలంగాణా రీజినల్ కమిటీవారు యిదివరకే ఒక అప్పీల్ చేసి వున్నారు. అంటే-తెలంగాణా శాసన సభ్యులు అంతా కలిసి సామూహికంగా తాము మొన్న పాస్ చేసిన ఒక తీర్మానం ద్వారా విద్యార్థి లోకానికి అప్పీల్ చేయడం జరిగిందియిదివరకే. విజ్ఞప్తి చేసినాడు. 'మీరు వెళ్లండి, మీరు విద్యాలయాలకు వెళ్లి, మీ ఎడ్యుకేషనల్ కెరియర్‌ను పాడుచేసుకోకండి, మీరు మీ విద్యాభ్యాసాన్ని కొనసాగించండి, తక్కిన విషయాలగురించి మేం వున్నాం, వాటి పరిష్కారం కొరకు' అని వారంతా చెప్పారు. ఆ తీర్మానంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తూ, ప్రభుత్వం తరపునకూడా నేను ఒక మనవి చేయదలచుకున్నాను ఇప్పటికైనా, యీనాటికైనా మూడు మాసాలు పోయిన తరువాతకూడా యీనాటినుంచి విద్యాలయాలు సరిగా ప్రారంభమై, అక్కడ చదువు సంధ్యలు నడిస్తే, ఒక సంవత్సరం నష్టం కాకుండా సేవ్ చేయడానికి నేను యిప్పటికి సిద్ధంగా వున్నానని మనవి చేస్తున్నాను ఏవిధంగానయినాసరే, హాలిడేస్ పోగొట్టుకుని, వెకేషన్ పోగొట్టుకుని, స్పెషల్ క్లాసెస్ పెట్టించి, ఉపాధ్యాయులతో ప్రత్యేకమైన కృషి చేయించి, విద్యార్థులతో చేయించి, ఏ విధమైన మార్పులు అయినప్పటికి అడ్మినిస్ట్రేషన్‌లో తేవలసిన అవసరం వుంటే కొత్త యిన్వెస్టిగేషన్స్ చేయవలసిన అవసరం వుంటే, ఎజ్జామినేషన్ సిస్టమ్‌లో ఏమైనా సవరింపులు చేయవలసివుంటే, ఏమైనాసరే, చేయవలసిన కార్యక్రమమంతా చేసి, విశ్వప్రయత్నం చేసి, యిప్పటినుంచి కనుక విద్యాలయాలు సరిగా నడిస్తే వారికి ఒక సంవత్సరం నష్టం కాకుండా చూడడానికి నేను బాధ్యత తీసుకుంటూవున్నానని మనవిచేస్తున్నాను. ఇకమీదటమాత్రం, యింకా రెండు నెలలు పోయిన తరువాత, మూడు నెలలు పోయిన తరువాత అది సాధ్యపడదు. This is the very last occasion and the very last appeal I can make to the students on the floor of the House. అందుకని నేను మనవిచేసేదేమంటే—జరిగినటువంటిది అందరికీ తెలుసు, ఎవరి బాధ్యత, ఎవరి బాధ్యత లేదు అనే విషయంకూడా అందరికీ తెలుసు; నేను చెప్పింది—ఎక్స్, వై, జడ్ అనే పేర చెప్పలేదు. మరి, అది ఎందుకని ఒకరికి ఫిటిన్ కావాలో, ఒకరికి ఫిటిన్ కాకపోవాలో నాకు అర్థం కావడంలేదు. కనుక నేను చెప్పిన విషయంలో అవాస్తవికమైనదేమీలేదని మనవిచేస్తున్నాను. మనమందరం విద్యార్థులకు తలిదండ్రులుగా వున్నాం. అధ్యక్షా, బడికిపోయే పిల్లల తలిదండ్రులుగా వున్నాం. వ్యక్తిగతంగాగాని, సామూహికంగా గాని ఏ విధంగామాచినప్పటికి, యీనాడు యింతకాలంవిద్యాలయాలు మూతపడిఉండడం ఎవరికి హర్షదాయకంకాదు; ఎవరికీ ఆనందదాయకం కాదు కాబట్టి వారు యీ

పరిస్థితులలో యీ విధంగా బాధపడుతూవుంటె మనం మన సమస్యలు పరిష్కరించుకోలేక, వారిని మళ్ళీ బడిలోకి పంపించే ధైర్యం లేక, తెగువ లేక, త్యాగం లేక, వారిని ఎంత సేపటికి యింకా కొంత రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేయడం మంచిది కాదు. నేను ఎవరినీ రెచ్చగొట్టేందుకు మాట్లాడదలచుకోలేదు. విద్యార్థులను నేను ఏ మాత్రం రెచ్చగొట్టవలచుకోలేదు. విద్యార్థులలో నేను ఒకడినని నేను అనుకుంటున్నాను ఇంతకుముందు విద్యార్థులు నా దగ్గరకు వచ్చినపుడు — రాత్రులు పగలు వచ్చినప్పుడు నేను వారి విషయాలను అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేశాను They went away from me satisfied in all cases. But when it happens that people become part of masses their behaviour differs అందుకనే ఏ విధంగా అయినప్పటికీ వారికి నష్టం కాకుండా చూడటం నా విధి అనుకున్నాను, చూడడానికి యిప్పటికీ అవకాశం వుందని నేను మనవి చేస్తున్నాను. తక్కిన విషయాల గురించి నేను క్లుప్తంగా మనవి చేస్తాను, ఇక్కడ గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. ఏ గౌరవసభ్యులు ఏమి చెప్పారో వేరు వేరుగా నేను పేర్లతోకూడా చెప్పడం కష్టం కాని వారు లెయిజ్ చేసిన ముఖ్యమైన పాయింట్లను నేను సమాధానం మనవి చేస్తాను. ఇదివరకు మార్చిలో వోట్ ఆన్ అకౌంట్‌పై చర్చ జరిగినప్పుడు, అంతకు ముందుకూడా ఎన్ని సంవత్సరాలనుంచి శాసనసభలు పనిచేస్తున్నా యో అప్పటినుంచీ ప్రతిసారీకూడా విద్యా సంబంధమైన పద్దు వచ్చినప్పుడు యీ విద్యా విధానం బాగా లేదు, ప్రతి మంత్రిగారూ ఒక కొత్త విద్యావిధానం తనకు తోచింది తెస్తున్నారు అని ఒక ఆరోపణచేయడం దాదాపు పరిపాటిఅయిపోయింది. నేను ఆనాడు మనవి చేశాను, ఈనాడు మనవి చేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించినంతవరకు నేనేకాదు, నాకు పూర్వం విద్యామంత్రిగా వున్న వారిని గురించికూడా నేను మనవి చేస్తున్నాను; విత వుట్ ఎనీ ఫియర్ ఆఫ్ కాంట్రడిక్షన్. ఏ మంత్రి తన పెట్ స్కీము తీసుకొని రాలేదు. దానిని ఇక్కడ రుద్దడానికి ప్రయత్నం చేయలేదు. యావద్భారత దేశంలో యీ నాడు విద్యనుగురించి ఒక బ్రహ్మాండమైన ఆలోచన జరుగుతున్నది విద్యా వేత్తలు ఎప్పటికప్పుడు ఆలోచనలు మారుస్తున్నారు. ఎందుకు మారుస్తున్నారంటే పరిస్థితులు మారుతున్నాయి కాబట్టి ఇవి మారక తప్పదని చెబుతున్నారు. కనుక, వారు ఏ మార్పు సూచించినా, ఆ మార్పులలో వున్నదే కాకుండా పరిస్థితినిబట్టి బాగా వుండాలనే ఉద్దేశంతో ఆమార్పులను మనం తేవడానికి ప్రయత్నం చేస్తున్నామేగాని ఇక్కడ వచ్చే విద్యామంత్రి ఏదో తన ఇంటినుంచి ఒక స్కీము తయారు చేసుకొని ఇక్కడకువచ్చి శాసనసభమీదనో, ప్రజలమీదనో, విద్యార్థుల మీదనో, విద్యాలయాలమీదనో వేసేస్తున్నాడు, రుద్దుతున్నాడు అనుకోవడం పొరపాటని మనవి చేస్తున్నాను. అదృష్టవశాత్తు 20 సంవత్సరాల మథన తరువాత ఒక నేషనల్ పాలసీ అఫ్ ఎడ్యుకేషన్ 68వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన విషయం సభవారి దృష్టికి తెస్తున్నాను. ఈ నేషనల్ పాలసీ అనేది తరచి తరచి మథన జరిగిన తరువాతనే వచ్చినది ఎడ్యుకేషన్ కమిషన్ వారు-కొఠారి కమిషనువారు ఒక బృహద్గ్రంథముగా వేయిపేజీల తమ నివేదికను

సమర్పించారు. వారు అతి సూక్ష్మమైన విషయాలను కూడా వదిలిపెట్ట కుండా అన్నిటినీ పరిశీలించి ఒక నివేదిక సమర్పించారు. ఆ నివేదికలో వున్న ముఖ్యమైన అంశాలను తీసుకొని యీ నేషనల్ పాలసీ ఆన్ ఎడ్యుకేషన్ రూపొందించబడింది. ఈ నేషనల్ పాలసీని గత సంవత్సరమే కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం, అది మనకు పంపించడం, మనం కూడా కేంద్ర ప్రభుత్వంతో ఏకీభవించి దానికి సంబంధించిన మార్పులు ఏమైనా అవసరం వుంటే అవి చేసుకోవడం జరుగుతున్నది. ఈ నేషనల్ పాలసీలో వున్న ఒక విషయం ఏమంటే — మూడు నాలుగు ముఖ్యమైన విషయాల స్ట్రక్చరుగురించి చెప్పారు. పాటర్న్ ఆఫ్ ఎడ్యుకేషన్ 4-3, 3-2, అనేపాటరన్ — ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ 7 సం.లు, తరువాత సెకండరీ ఎడ్యుకేషన్ 3 సం.లు తరువాత ఇంటర్‌మీడియేట్ 2 సం.లు, తరువాత గ్రాడ్యుయేషన్ అనే పాట్రన్ యీనాడు మనం తీసుకున్నటు వంటిది వారు చెప్పడం మూలంగానే తీసుకున్నాము. ఎడ్యుకేషన్ కమిషను వారు చెబుతారనే విషయం తెలుసుకొని, మనం అంతకంటె ముందునుంచే 1960 నుంచీ మనం ఒక యూనిఫారం సిస్టం తేవడానికి ప్రయత్నం చేశాము అని నేను గౌరవ సభ్యులకు జ్ఞాపకం చేస్తున్నాను. 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు తెలంగాణా ప్రాంతములో విద్యా విధానం వేరు, ఆంధ్ర ప్రాంతములో విద్యా విధానం వేరుగా వుండేది. ఆక్కడ ఎలక్టివ్ సిస్టం వున్నది, అక్కడ నాన్ ఎలక్టివ్ సిస్టం వున్నది. దీనికీ, దానికీ ఎక్కడా పొంతన కుదరకపోతే ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. కనీసం మన రాష్ట్రంలో అయినా ఒక విద్యావిధానం మనం ఏర్పాటు చేసుకోవడం మంచిదని — క్లాస్ 1 నుంచి విద్యావిధానాన్ని యూనిఫై చేయాలని ప్రయత్నంలో 1960 సంవత్సరంలో....

Sri D Venkatesam —Have all the States accepted this policy I was told that the Madras Government has bluntly refused this policy,

(శ్రీ పి. వి. నరసింహారావు —చెప్పాను కదా. యాక్సెప్ట్ చేసిన స్టేట్స్ చాలా వున్నాయి. కొద్ది స్టేట్స్ మాత్రం చేయడంలేదు. దానికి వారు కారణాలు చెబుతున్నారు. Most of the States have accepted. Some of the States are in the process of accepting. Some others, a few others, are still resisting. All States are expected to fall in line early or late.

Sri C. V K. Rao —Do you understand the mind of the States which say they cannot accept this system?

Sri P V. Narasimha Rao —One State for instance says that it requires 6 crores of rupees, additionally, in order to change from one system to another They go to the centre and say: "will yoube able to give us 6 crores? The centre says 'No', and this goes on. ఈ విధంగా నడుస్తోంది కాని చాలా వరకు దీనిని యాక్సెప్ట్ చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోందని మనవి చేస్తున్నాను. ఇది యీనాటిది కాదు. 60 లో మనం ప్రారంభించింది, 64 లో తెచ్చుకున్న యీ సిస్టం నడుస్తున్నది గాని యీ నాడు యీ విద్యా మంత్రిగాని, ఇంతకంటె ముందువున్న విద్యా మంత్రిగాని కొత్తగా

తెచ్చి పెట్టింది ఏమీ లేదని మనవి చేస్తున్నాను. ఈ నేషనల్ పాలసీ ఆఫ్ ఎడ్యుకేషన్ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు అందరూ ఒప్పుకోడానికి జరిగే ప్రయత్నం దృష్ట్యా కొంత కాలం వరకు అయినా ఒక ఫైనాలిటీ వచ్చిందని నేను అనుకోంటున్నాను.

(శ్రీ) సి. వి. కె రావు :—ఇందులో వారికి ఒరిజినాలిటీ ఏమీ లేదన్న మాట

Sri P. V. Narasimha Rao :— This is the pooled wisdom· మనకుంతా చెబితేనే ఇది వచ్చింది. ఇదంతా ఒరిజినాలిటీ యే. ఇది ఆకాశం నుంచి ఊడిపడింది కాదు. కొఠారి కమీషను విద్యా వేత్తలందరితో సంప్రదించి, ఒక్కొక్క రాష్ట్రానికీ వారు వెళ్ళి, కాష్ట్రాల నుంచి వారి దగ్గరకు పిలిపించుకొని మనం చెప్పిన విషయాలు చూచి. బాగా వారు తరచి తరచి చూచి ఇందులో పొందుపరచారు, మన భాగం ఏమీ లేకుండానే, మన కంట్రిబ్యూషను లేకుండానే ఇదంతా రాలేదు. ఇన్ యూజ్ ది వూల్డ్ విజ్డమ్. ఇండియా అంతా వున్న విద్యా వేత్తలను కలిసి, అందరినీ సంప్రదించి, కొందరి అభిప్రాయాలు తీసుకొని, కొన్నిటితో ఏకీభవించి, కొన్ని టిలో ఏకీభవించలేక కూడా—చివరకు ఒక కాన్సెన్సస్ తీసుకువచ్చి పెట్టారు. కాబట్టి ఇప్పటికైనా ఒక ఫైనాలిటీ వచ్చిందని నేను ఆశిస్తున్నాను. ఇది మనమంతా హర్షించదగిన విషయం 20 సంవత్సరాల వరకూ—వాక్ వర్డ్ కంట్రీ ఇప్పుడిప్పుడే వర్ధమానపథంలున్న యీ దేశంలో విద్యా విధానం ఎట్లా వుండాలనే దానిని గురించి రెండు సంవత్సరాల వరకు తరచితరచి ఒకసారికంటె ఎక్కువ సార్లు ఎక్స్‌పెరిమెంటేషను చేసి చివరకు ఒక నిర్ణయానికి రావడం జరిగింది. ఈ నిర్ణయానికి వచ్చిన తరువాతనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా గౌరవ సభ్యులు ఇవి మంత్రులు తీసుకు వస్తున్న కొత్తకొత్త పద్ధతులు అని అనుకోకూడదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) కె. గోవిందరావు :—ఇది ఆఖరి ఎక్స్‌పెరిమెంటు అని భావించవచ్చా ?

(శ్రీ) పి వి. నరసింహారావు :—అఖరంటే దేనికి అఖరు ? According to the theory of relativity, there is nothing first, nothing last I only said there is some finality about it· రెండు మూడేండ్లకు, మూడు నాల్గు ఏండ్లకు మారుస్తూవుండే పరిస్థితి—ఇంతవరకూ వున్నది. కాకుండా—కొంత కాలం వరకూ అయినా యీ నేషనల్ పాలసీని మనం అమలు చేద్దామనే ఉద్దేశంతోనే దీనిని ఆమోదించడం జరిగింది This is the first national policy of education ever accepted, eder adopted by the Central Government. This is one thing to be noted. అందుకని దీనికి ఒక ఫైనాలిటీ ఉందని ఆశించవచ్చునని మనవిచేస్తున్నాను. ఈ పాలసీలో నాలుగవ తరగతి వరకు లాంగ్వేజి లోడ్ పెట్టవద్దు అన్నారు. ఇందులో చిన్న మార్పులు చేయవలసి వస్తున్నది, మూడవ తరగతిలో ఇంగ్లీషు

ఐదవ తరగతిలో హిందీ మొదలు పెట్టాము. అంటే ప్రైమరీ స్కూలు దాకే లోపలనే పిల్లవానికి తెలుగు ప్రారంభించి తెలుగు సరిగా రాకపూర్వమే ఇంగ్లీషు వానిపై రుద్ది, ఇంగ్లీషు ఎ బి సి.డిలు హిందీ వానిపై రుద్ది మూడు భాషలలో త్రిభాషా పండితుణ్ణి చేయడానికి ఏ ప్రయత్నమైతే చేస్తున్నామో అది సరియైనది కాదని ఇప్పుడు విద్యావేత్తలు చెప్పారు. ఒకప్పుడు అనుకున్నాము-ఇంగ్లీషు మనకందరకు అవసరం కాబట్టి ఇంగ్లీషు ఎంత తొందరగా ప్రవేశపెడితే అంత ఎక్కువగా నస్తుంచని అనుకున్నాము. విద్యావేత్తలు చెప్పింది ఏమిటంటే-ఇంగ్లీషు మాతృ భాష కాని ఏ సంఘంలోనైనా ఐదు సంవత్సరాల ఇంగ్లీషు చాలును, పది సంవత్సరాల ఇంగ్లీషు అవసరం లేదు. ఇంగ్లీషులో అవసరమైన పరిజ్ఞానం రావాలంటే ఐదు సంవత్సరాలు చాలును. పది సంవత్సరాలు అవసరం లేదని రష్యన్ ఎక్స్‌పర్ట్స్. ఇతరులు చెబుతున్నారు. మూడు సంవత్సరాలలో డిప్లమా కోర్సు పూర్తి చేస్తున్నారు ఫ్రెంచి ఎక్స్‌పర్ట్స్ అదే చెబుతున్నారు. మూడు సంవత్సరాలలో మెట్రిక్యులేషన్‌కు సమానమైన పరిజ్ఞానం రష్యన్ భాషలో వస్తుంటే ఇంగ్లీషులో ఎందుకుగాదు? పాశ్చాత్య భాషలు తెలిసిన విద్యావేత్తలు చెబుతున్న మాటలివి. అందువలన ఫారిన్ లాంగ్వేజిని మూడవ క్లాసు నుంచి ప్రారంభించడం అవసరమని పునరాలోచన చేయవలసి వచ్చింది. మూడవ క్లాసులో మనం ఇంగ్లీషును ఇంట్రడ్యూస్ చేశాము. మన పరిస్థితి ఎమిటో మనకు తెలుసును మన వద్ద వస్తితి ఏమిటి? ఐదవ క్లాసు వరకు ఉన్న ప్రైమరీ స్కూల్సులో సగానికి సగం సింగిల్ టీచర్ స్కూల్సు. ఆంధ్రప్రదేశ్‌లో సింగిల్ టీచరు స్కూల్సు 20 వేలున్నాయి. ఒకే ఉపాధ్యాయుడు ఐదు తరగతులవరకు మూడు భాషలు, ఏడెనిమిది సబ్జక్టులు చెబుతున్నాడనుకోడం ఏ మాత్రం వాస్తవికంగా లేదు. అనుభవంకూడా ఆ విధంగానే ఉంది. దీనిని కొంతవరకు మార్చుకోవలసి ఉన్నది. తెలుగుకు అన్ని భాషల కంటె ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంది. అది అవసరం, అనివార్యం. అది రాజ్య భాష, మాతృ భాష. అన్నింటికీ పనికి వచ్చేది కనుక నాలుగవ తరగతిలోపల మరొక భాష ప్రవేశపెట్టక పోవడం మంచిదని పెద్దలు చెబుతున్నారు. దీనితో గౌరవ సభ్యులు చాలా మంది ఏకీభవిస్తారనుకుంటాను. ఏకీభవించేటప్పుడు, యథార్థం అనుకుంటున్నప్పుడు, ఇదివరకు మనం ఏ ఉద్దేశంతో ఐతే చేశామో దానిని మార్చుకొని ప్రూవ్ చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను ఒక హిందీ గురించి-ఐదవ క్లాసునుండి హిందీ ప్రవేశపెట్టాలంటే మన వద్ద ఉన్న ప్రైమరీ స్కూల్సు అన్నింటికి 40 వేలమంది గ్రేడు 2 హిందీ పండిట్స్ కావాలి. అంతమంది హిందీ పండిట్స్ మనవద్ద లేరు ఒకవేళ మనం తీసుకువచ్చినా, అంతమందికి డబ్బు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం వారు తయారుగా లేరు. హిందీని అప్పర్ ప్రైమరీలో ఇంట్రడ్యూస్ చేస్తే the number will be reduced to one-third or one fourth. మనకు పదివేల మంది చాలును. హిందీ నేర్చుకోవడంలో ఐదవ క్లాసు బదులు ఆరవ క్లాసులో ప్రారంభిస్తే నష్టం లేదు. ఇండియను లాంగ్వేజి కనుక దీనిని నేర్చుకోవడం మరింత సులభం కాబట్టి ఐదవ క్లాసులో ప్రారంభించి పదవ క్లాసు వరకు ఆవసరం లేదని విద్యావేత్తలు చెబు

తున్నారు. అడ్మినిస్ట్రేటివ్‌గా చూచినా మనసౌకర్యాలు దృష్ట్యా అదే మంచిదని అనుకుంటున్నారు. ఈ రెండు మార్చుకోకతప్పదు. ఇక ఐదవ క్లాసును ఎందుకు మారుస్తున్నారు అన్నారు. సింగిల్ టీచర్స్ స్కూల్సుమాట గౌరవ సభ్యులు చెప్పారు. ఈ బాధ ఎంతకాలం ఉంటుందని అడిగారు. సింగిల్ టీచర్ స్కూల్సు బాధ ఇప్పట్లో తప్పేది కాదు పూర్తిగా అని చెబుతున్నాను. మనకు 20 వేల స్కూల్స అటువంటివి ఉన్నాయి. అన్నింటిని కన్‌వర్ట్ చేయడానికి 10,15 సంవత్సరాలయినా పడుతుంది. నాలుగవ ప్రణాళికలో ఐదు వేలు స్కూల్సు కనువర్ట్ చేయాలని నిర్ణయం తీసుకున్నాము ఒక్కొక్క సింగిల్ టీచర్ స్కూలుకు ఒక్కొక్క ఉపాధ్యాయుని అదనంగా ఇవ్వాలని అనుకున్నాము దీనికే డబ్బు తలకు మించిన భారంగా కనబడుతోంది. సింగిల్ స్కూల్సునుడబ్బు కొరత, కొరత అని చూడకుండా తప్పక చేయాలనే ఉద్దేశంతో ఉన్నాము ఐదు తరగతులకు ఒకే ఉపాధ్యాయుడు చదువు చెప్పాలంటే కాదు ఐదునుంచి నాలుగైతే to the extent the work load of the teacher is reduced. అప్పర్ ప్రైమరీలో రెండు సంవత్సరాలలో అ పరిజ్ఞానం ఇవ్వలేము. రెండు సంవత్సరాలు తరువాత హైస్కూల్సుకు వెళ్ళేటప్పటికి తల ఎరువు ఐపోతోంది. సిలబస్ చాలా భారం ఐపోతోంది. కొఠారి కమిషన్ వారు పెద్దలు చెప్పారు. అప్పర్ ప్రైమరీకి వెళ్ళే ముందు, నాలుగవ క్లాసువరకు మాతృభాషలో కావలసిన గ్రౌండింగ్ ఇచ్చి బేసిక్ లిటరసీని క్రియేట్ చేసి... so that he does not relapse into illiteracy. Later on if he will have to leave the study, he does not relapse into illiteracy. ఆ పరిస్థితులలో కనీసం మాతృభాషలో నాలుగు సంవత్సరాలు గట్టి ఫౌండేషన్ ఇచ్చి వదలివేస్తే ఐదవ సంవత్సరంనుంచి ఇతర భాషలు ప్రారంభించి 5, 6, 7 క్లాసులు అప్పర్ ప్రైమరీ అంటే భాషలను ఇంట్రడ్యూస్ చేసేసౌకర్యం ఎక్కువగా ఉంటుందని మనవిచేస్తున్నాను ఐదవసంవత్సరంలో ఇంగ్లీషు, ఆరవ సంవత్సరంలో హిందీ ఇంట్రడ్యూస్ చేయవచ్చును. ఇప్పుడున్నంత దుష్కరం కాకుండా ఇవి అన్నీ చేయడానికి అవకాశముంటుంది. త్రీ లాంగ్వేజి ఫార్ములాను అందరూ అంగీకరించి ఉన్నాము. ఎక్కడ ఇంట్రడ్యూస్ చేయడం అనేదే సమస్య. ఐదారు క్లాసులు బాగుంటాయని పెద్దలు చెబుతున్నారు. ఇది కరోలరీగా వచ్చిందే కాని విద్యావిధానం ప్రత్యేకంగా కాదు. ఏ సిద్ధాంతాలు అనుకున్నామో ఆ ప్రకారం చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ వాసిలాల గోపాలకృష్ణయ్య :—భాష విషయం చెప్పింది బాగానే ఉంది. దానికి తగిన రిక్వయిర్ మెంట్స్ ఉన్న టీచర్లు క్లాసులో లేకుండా అన్నీ ఎరుగుతున్నాయి అని స్వయం వంచన చేసుకుంటున్నాము. అది లేకుండా చేస్తే బాగుంటుంది.

శ్రీ పి. వి. నరసింహారావు :—స్వయం వంచన చేసుకుంటూ 40వేలమంది హిందీ పండిట్స్ ఉన్నారనుకోడంకంటె ఐదువేలే ఉన్నారనుకుంటే ఏ స్వయం వంచన ఉండదు. ఉన్నా మూడుపాళ్లు తగ్గుతుంది మన స్థోమతు కెపాసిటీ ఏమిటి అనేది ఆలోచించి ఇవన్నీ చేయడం జరుగుతోంది.

శ్రీ సి. వి. కె. రావు :—తమరు ఒక స్టేటుమెంటు చేశారు — 'literates relapsing into illiteracy'.

శ్రీ పి వి నరసింహారావు :—ఐదవ క్లాసు తరువాత ఆరవ క్లాసుకు వెళ్ళడానికి ఆర్థిక స్థోమతు లేకపోతే గ్రామాలలో జరిగేది ఏమిటి అని మనవి చేస్తున్నాను. మూడు భాషలు రావాలని ప్రయత్నించేసి తక్కిన రెండుభాషల మీద ఉండే మోజుతో మొదటి భాషే రాకుండా పోయి — they are relapsing into illiteracy, Sir. This is happenning వాడికి గదువుసంధ్యలలో సంబంధించిన విద్య లేకపోతే ఐదారుసంవత్సరాల తరువాత నిరక్షరాస్యుడుగా తయారుకావడం మనం ప్రత్యక్షంగా చూస్తున్నాము నాలుగు సంవత్సరాలవరకు మాతృభాషద్వారా అక్షరాలు కలిగించి వదిలిపెడితే తనకు తాను ఇంప్రూవ్ కావడానికి వీలుంటుంది నిరక్షరాస్యుడు అవడానికి అవకాశం తగ్గుతుందని మనవి చేస్తున్నాను. ప్రతిచోట ఇంట్రడ్యూస్ చేయడం సాధ్యపడదు. అనేకమంది, ఐదవ క్లాసు ఉన్న గ్రామాలు అనేకం ఉన్నాయి, దానిని నాలుగవ క్లాసు చేస్తే ఒక క్లాసు తగ్గించడంకాదా అని అడిగారు. ఐదవ క్లాసుకే మూడు మైళ్ళు నడిచి వెళ్ళాలంటే ఆ మేరకు ఇబ్బంది కాదా అన్నారు. అయిదవ క్లాసుకి నాలుగవ క్లాసుకి సిలబస్ దృష్ట్యా ఏమీ భేదం ఎక్కువ ఉండదని చెబుతున్నాను ఎందుకంటే అయిదవ క్లాసు అంటే పాత సిలబసు ప్రకారంగా క్రొత్త సిలబసు ప్రకారంగా నాలుగవ క్లాసులో పరిజ్ఞానం దిసమ్ టోటల్ ఆఫ్ నాలెడ్జు ఎది యిస్తున్నామో మునపటి దానికంటె ఏమీ తక్కువ లేదు ఏమి యినా ఉన్నప్పటికి ఎక్కువ వ్యత్యాసాలు లేవు ఈ రెండింటిలో. అందుకని అంచెలవారీగా పెట్టదలచుకున్నాము. హైదరాబాదులో 600 స్కూల్సు ఉన్నాయనుకుంటాను. ఈ 600 స్కూల్సులో ఏ వ క్లాసు ఉన్న స్కూల్సు కనీసం ప్రక్క స్కూలుకు అటాచ్ చేస్తున్నాం. రి. 7 తరగతులు ఉన్న స్కూల్సులో ఏ వ క్లాసు యిస్తున్నాం. వాటికి యిబ్బంది లేదు గుంటూరులో యిబ్బంది లేదు. విశాఖపట్టణంలో యిబ్బంది లేదు. విజయవాడలో యిబ్బంది లేదు. డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సులో లేదు. అందుకని అంచెలవారీగా పెట్టాలని .....

శ్రీ పి సుబ్బయ్య :—గ్రామాలలో యిబ్బంది ఉంది కదా.

ఒక గౌరవ సభ్యుడు :—మంత్రిగారు చెప్పిన తరువాత గౌరవ సభ్యులు ప్రశ్నలు వేస్తే బాగుంటుంది.

శ్రీ పి. వి. నరసింహారావు :—అందుకని ఈ యిబ్బందిని గుర్తించి ఒకేసారి 40 వేల ఊళ్లలో ఈపని చేస్తామని చెప్పలేదు. We are doing it in a phased Programme and in a very carefully phased programme. గ్రామాలలో యిబ్బంది ఉంటుంది అనుకున్నామో, అక్కడ ఏ వ క్లాసు ఉంది అనగానే కాని ఏ వ క్లాసు ఫంక్షను చేయడంలేదు. అది గౌరవ సభ్యులకు తెలుసు ననుకుంటాను. ఫంక్షను చేస్తున్న చోట ఒక ఉపాధ్యాయుడు కాక యిద్దరు ముగ్గురు ఉపాధ్యాయులు ఉంచి ఏ వ క్లాసు సరిగా ఫంక్షను చేస్తున్న

చోట యిబ్బంది అవుతుంటే దానిని తగ్గించడానికి ప్రక్క ఊరిలోనే కాకుండా ఆ ఊరిలోనే దానిని అప్‌గ్రేడు చేయవచ్చును కదా ఏ క్లాసును అప్‌గ్రేడు చేయటం కూడా జరిగింది అప్పర్ ప్రయిమరీ స్కూల్స్ పెట్టడం జరిగింది. అందువల్ల ఎడ్యుకేషనల్ పిరమిడ్‌లో ఆలిండియా సర్వేప్రకారం చూసినా అనుభవం ప్రకారం చూసినా గాని హైస్కూల్సు సంఖ్య బాగానే ఉంది కళాశాలల సంఖ్య బాగానే ఉంది ప్రయిమరీ విద్యాలయాల సంఖ్య బాగానే ఉంది. ఈ రెండింటికి మధ్య నడుం చాలా సన్నం అయిపోయింది. నడుం అంటే అప్పర్ ప్రయిమరీ స్కూల్స్ అన్న మాట. నడుం సన్నం కావడం ప్రబంధ సౌందర్యంలో బాగానే ఉంటుంది కాని విద్యా సౌష్టవంలో బాగా ఉండదు కనుక అప్పర్ ప్రయిమరీ స్టేజిలో చాలా తక్కువ అయిపోయింది విద్యావేత్తలు చేస్పేది ఏమిటంటే.. .

శ్రీ సి. వి. కె రావు :— అది క్లారిఫై చేయండి.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఫరవాలేదు. తరువాత చూసుకుందాము. విద్యావేత్తలు చెప్పేది ఏమిటంటే ప్రతి మూడు లేక నాలుగు ప్రాథమిక పాఠశాలలకు ఒక అప్పర్ ప్రయిమరీ ఉండాలని ఖచ్చితంగా చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 10 లేక 11 ప్రాథమిక స్కూల్సుకి కూడా ఒక అప్పర్ ప్రయిమరీ లేదు. అందుకని నడుం చాలా సన్నం అయిపోయింది. దానిని కాస్త లావుచేయవలసి ఉంది. అందుచేత కనీసం, ముడు, నాలుగు, అయిదుపేల అప్పర్ ప్రయిమరీ స్కూల్సు ప్రారంభించవలసిన అవసరం ఉంది, కనుక అప్పర్ ప్రయిమరీ స్కూల్సు సంఖ్య కూడా పెరుగుతుంది. ఈ యిబ్బంది ఉండదు. ప్రమేణా యిబ్బంది తగ్గిపోతుంది. సాధారణమైన షేటర్న్ వస్తుందని మనవిచేస్తున్నాను. ఇంక సెకండరీ విద్య గురించి గౌరవసభ్యులు ఏమీ చెప్పలేదు. బిల్డింగ్స్ లేవని అన్నారు లేని మాట వాస్తవమే. అటువంటి బిల్డింగ్సు ఒక పాఠశాలలకే కాదు. దేనికీ బిల్డింగ్స లేనటువంటి ఆర్థిక పరిస్థితి మనకు వచ్చింది. అన్ని బిల్డింగ్సుతో పాటు పాఠశాలల బిల్డింగ్సు కూడా కొంతవరకు నిర్మాణం కుంటు పడిసమాట వాస్తవం. ఈ సంవత్సరం బడ్జెటులో ఆంధ్రప్రాంతానికి సంబంధించి చాలా తక్కువగా డబ్బు కేటాయించడం జరిగింది. తెలంగాణా స్పెషల్ డెవలప్మెంటులో 120 అమలు కావచ్చు, కేటాయించడం జరిగింది. మరి వెనుక బడిన ప్రాంతాలలో బిల్డింగ్సు కొన్ని నిర్మించడానికి కొంత అనువు అవుతుంది. స్పెషల్ డెవలప్మెంటు క్రింద అని మనవి చేస్తున్నాను అన్నింటికంటె ముఖ్యమైనది, అందరి దృష్టికి ఆకర్షించినది అనేక గౌరవ సభ్యులు చాలా గట్టిగా తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చినది జూనియర్ కాలేజెస్‌కి సంబంధించినటువంటిది. ఈ జూనియర్ కాలేజెస్ ఒక వ్యాపార సరళిలో చేశారని డబ్బు తీసుకొనడానికి మాయచేసినట్లుగా ఉన్నారు, 12 క్లాసులు ఉన్నచోట రెండు తగ్గించి రెండు పెంచి మొదటి 12 చేసి 50 వేలు అడుగుతున్నారు అని అటువంటి అభిప్రాయాలు వెలిబుచ్చడం జరిగింది. నేను మనవిచేసేది ఏమిటంటే నాకు వ్యాపారము చేసి డబ్బు సంపాదించుకోవాలనే ఉద్దేశము ఏకోశానా లేదు.

శ్రీ జి శివయ్య :—మీ డిపార్టుమెంటుకి

ప్రాథమిక—పూర్వవిద్య —ఆర్థికవనరుల కొరతమూలంగాను, ప్రాథమిక విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంమూలంగాను రాష్ట్రప్రభుత్వం ప్రాథమిక—పూర్వవిద్యాభివృద్ధికి ప్రత్యక్షంగా తగినంత సహాయం అందివ్వడానికి సాధ్యపడలేదు. అందుచేత ప్రాథమిక—పూర్వ పాఠశాలలు ముఖ్యంగా ప్రయివేటు రంగంలో—అందులోను ప్రత్యేకించి ప్రజాభిమానాన్ని పురస్కరించుకొని పట్టణ ప్రాంతాలలో—వృద్ధిచెందాయి, ఇందులో కొన్ని పాఠశాలలు ప్రభుత్వ పరిగణను, సహాయాన్ని పొందుతున్నాయి. అయితే అనేక ప్రాథమిక—పూర్వపాఠశాలలు ప్రభుత్వ పరిగణన, సహాయం పొందకుండానే కొనసాగుతున్నాయి.

ప్రాథమనవిద్య. సాధారణ : ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక విద్యా కాల పరిమితి 7 సంవత్సరాలు (1 నుంచి 7వ తరగతివరకు) ఇది రెండుషిపదశలుపగా విభజించబడింది. దిగువ ప్రాథమిక పాఠశాలలలో 1 నుంచి 5 వరకు తరగతులుంటాయి. ఎగువ ప్రాథమిక పాఠశాలలలో 6, 7 తరగతులుంటాయి.

ఈపద్ధతి ఎక్కువ అనుకూలంగాలేదు. దీనివలన పరిపాలనా సంబంధంగాను, విద్యా విషయికంగాను ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి. ఆకారణంచేత. విద్యాసంఘంవారు విఫారసు చేసిన పద్ధతిని అనుసరించడం వాంచనీయంకాగలదు. దీనిప్రకారం దిగువ ప్రాథమిక
పాఠశాలలలో 1 నుంచి 4 వ తరగతులుంటాయి. ఎగువ ప్రాథమిక పాఠశాలలలో 5 నుంచి 7 వరకు తరగతులుంటాయి. ఈ క్రొత్త ఏర్పాటు వల్ల దిగువ తెల్పిన ప్రధాన ప్రయోజనాలు చేకూరగలవు :—

(1) ఏకోపాధ్యాయ పాఠశాలలలో (ఇందులో ఎక్కువ భాగం రాబోయే కొన్ని సంవత్సరాలపాటు కొనసాగగలవు) ఉపాధ్యాయుడు పెక్కు తరగతులకు బోధించే భారం తగ్గుతుంది. తద్వారా సామర్థ్యం ఇనుమడిస్తుంది.

(2) 6, 7 తరగతులుండే ఎగువ ప్రాథమిక విభాగం మిత వ్యయంతో కూడినట్టిదిగాని, సమర్థవంతమైనట్టిదిగాని కాదు. ఎగువ ప్రాథమిక దిశలో మూడు తరగతులను చేర్చినట్లయితే తక్కువ వ్యయంతో ఉత్తమ బోధనా సదుపాయాలను సమకూర్చడానికి సాధ్యమవుతుంది. క్రొత్త ఖాళీల బోధనను ప్రవేశపెట్టడానికి కూడ ఇది ప్రత్యేకించి అనుకూలంగా వుంటుంది.

ఈ క్రొత్త పద్ధతిని అనుసరించడం వల్ల ఆచరణరీత్యా ఏర్పడగల చిక్కు ఏమంటే-ప్రస్తుతం 5 వ తరగతికి విద్యాసౌకర్యం కలిగి ఉన్న పెక్కు గ్రామాలు ఆ సౌకర్యాన్ని కోల్పోతాయి. అయితే, ఎగువ ప్రాథమిక పాఠశాలల సంఖ్యను పెంచడం ద్వారా ఈ చిక్కును తొలగించడానికి వీలున్నది. అప్పుడు ప్రతి గ్రామం నుంచి విద్యార్థులు నడచి వెళ్ళగలంత దూరంలోనే 5 వరగతికి విద్యా సౌకర్యం ఒనగూరుతుంది. ఇది సత్వరం జరుగవలసివున్న సంస్కరణ దినికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించడానికి సంకల్పిదగబడింది.

ప్రాథమిక విద్యాదశలో పార్యప్రణాళికలు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలందు వేర్వురుగా ఉండేవి. అందుచేత, 1958 లో రాజ్యమందలి అన్ని ప్రాంతాలతోను ప్రాథమిక దశలో మొదట 1 వ తరగతికి ఒకే విధమైన క్రొత్త పార్యప్రణాళిక ప్రవేశ పెట్టబడింది దీనిని క్రమంగా యేటేటా పై తరగతులకు కూడ విస్తరింపచేయడం జరిగింది. ఆ విధంగా, ఈ నాడు ఉభయ ప్రాంతాలందును ప్రాథమిక దశ అంతటికి ఒకే విధమైన పార్యప్రణాళిక ఉన్నది.

ప్రాథమిక పాఠశాలల నిర్వహణకు ఒకేవిధమైన పద్ధతి ప్రవేశ పెట్టబడింది. ఆంధ్రప్రాంతంలో, పూర్వపు మదరాసు రాజ్యంలో వున్న పద్ధతి ననుసరించి, ప్రాథమిక పాఠశాలల్లో 72 శాతం మాత్రమే రాజ్య ప్రభుత్వంచే నిర్వహించబడుతుండేవి. 385 శాతం పాఠశాలలలుప్రయివేటు యాజమాన్యం క్రింద వుండేవి. 1954 లో కుప్పుస్వామి సంఘంవారి నివేదికను పురస్కరించుకోని ఆంధ్రప్రాంతంలోని ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల లన్నిటిని స్వాధీనం చేసుకోవాలని రాజ్యప్రభుత్వం 1956 లో నిశ్చయించింది. ఈ పథకం బాగా విజయవంతమైంది, ప్రయివేటు సంస్థలు, వ్యక్తులు, దశాబ్దాల తరబడి నడుపుతూ వచ్చిన ఎయిడెడ్ పాఠశాలలు దాదాపు అన్నిటిని స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించారు. అప్పుడు అవి పట్టణ ప్రాంతాల్లోని పురపాలక సంఘాల నియంత్రణ క్రిందకు బదిలీచేయ బడ్డాయి. గ్రామీణ ప్రాంతాల్లో అవి మొదట జిల్లా బోర్డులకు బదిలీచేయబడ్డాయి. ఆ సిమ్మట ప్రజాస్వామిక వికేంద్రీకరణ పథకం క్రింద 1959 లో పంచాయితి సమితులకు బదిలీచేయ బడ్డాయి. తెలంగాణా ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలలు చాలా వరకు రాజ్య ప్రభుత్వ నిర్వహణ క్రింద ఉండేవి. వాటిని కూడా 1959 లో పంచాయితీ సమితులకు బదిలీ చేయడం జరిగింది. ఈ విధంగా దాదాపు రాజ్య మంతటా ప్రాథమిక పాఠశాలలు పంచాయితీ సమితుల నిర్వహణ క్రిందికి తీసుకు రావడం జరిగింది. రాజ్యంలో ప్రాథమిక పాఠశాల లన్నింటికి ఒకే విధమైన వేతనశ్రేణులు, పదవీ విరమణ తదుపాయాలు లభిస్తున్నాయి. రాజ్యప్రభుత్వం వాటిని అప్పుడప్పుడు నిర్ణయిస్తూ ఉంటుంది. వారివేతన శ్రేణుల విషయంలో సమానత వుండాలన్న సూత్రాన్ని ప్రభుత్వం సాధారణంగా ఆమోదించింది. ఎవరి యాజమాన్యం క్రింద పనిచేస్తున్నప్పటికీ ప్రాథమికోపాధ్యాయులకు చెల్లిస్తున్న వేతనశ్రేణులు ఇంచుమించు ఒకే విధంగా వున్నాయి.

అయితే నిర్బంధ హాజరీకి సంబంధించిన చట్టములలో కొంత వ్యత్యాసం వున్నది. ఆంధ్ర ప్రాంతంలో 1920, మద్రాసు ఎలిమెంటరీ విద్యా చట్టము

అమల్లో వుండగా తెలంగాణా ప్రాంతంలో 1952, హైదరాబాదు నిర్బంధ ప్రాథమిక విద్యాచట్టము అమలునందున్నది. ప్రాథమిక దశలో నిర్బంధ హాజరీని అమలుపరచడంకోసం ఏక రూపమైన ఒక శాసనాన్ని ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోబడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో విద్యవసన్ను విధింపు విషయంలోనూ పట్టణ ప్రాంతాల్లో ప్రాథమిక విద్యా పరిపాలన విషయంలోనూ ఉభయ ప్రాంతాల మధ్య ఏకరూపత అవసరమైవున్నది.

ప్రాథమిక విద్యకు సంబంధించిన ప్రధానాంశాలను దిగువపేర్కొనడం బరిగింది.

(1) దిగువ ప్రాథమిక పాఠశాలలు 22,247 నుండి 37,220 కు పెరిగాయి ఎగువ ప్రాథమిక పాఠశాలల పెరుగుదల యింకా ఎక్కువగా ఉంది. 1950–51 లో ఎగువ ప్రాథమిక పాఠశాలలు 229 మాత్రమే వుండేవి. ఈ పాఠశాలల సంఖ్య చాలా తక్కువగా వుండడం చేత వాటి విస్తరణ పట్ల ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహించింది. ఇది ఎంతైనా సముచితం. అందువల్లనే ఈ పాఠశాలల సంఖ్య 1965–66 లో 2,578 కి పెరిగింది ఇంత అభివృద్ధి జరిగినప్పటికీ ఎగువ ప్రాథమిక పాఠశాలల కొరత ఇంకా తీరలేదు. ముఖ్యంగా బాలికల ఎగువ ప్రాథమిక పాఠశాలలను అధికం చేయవలసి ఉంది. 1950–51 లో ఈ పాఠశాలలు 55 వుండగా 1965–66 లో 82 కు మాత్రమే పెరిగాయి.

(2) విద్యార్థుల సంఖ్యకూడా అదే దామాషాలో పెరిగింది. దిగువ ప్రాథమిక దశలో మొత్తం పిల్లల సంఖ్య 17.87 లక్షలు (6.11 లక్షల మంది బాలికలు) నుండి 37.69 లక్షలకు (17.23 లక్షల మంది బాలికలు) పెరిగింది. 6–11 వయోవర్గంలోని మొత్తం పిల్లల 6–11 వయోవర్గంలోని మొత్తం పిల్లల సంఖ్యలో 6–8 తరగతుల్లో చేరినవారి శాతం 12 86 (19.22 బాలురు, 5.31 బాలికలు) నుండి 25 01 కి పెరిగింది (36.49 బాలురు, 13 48 బాలికలు).

(3) దిగువ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య 63.4447 (ఇందులో 10,201 మంది స్త్రీలు) నుండి 79.923 (ఇందులో 16,670 మంది స్త్రీలు) కు పెరిగింది. శిక్షణ పొందిన ఉపాధ్యాయుల శాతం కూడా 79 2 నుండి 92 8 కి పెరిగింది. శిక్షణ పొందిన ఉపాధ్యాయుల శాతం ఇంకా బాగా పెరిగింది. అదేవిధంగా ఎగువ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య 3,129 (673 మంది స్త్రీలు) నుండి 20,209 (4 710 మంది స్త్రీలు) కి పెరిగింది. శిక్షణ పొందిన ఉపాధ్యాయుల శాతం 58.33 నుండి 85.90 కు పెరిగింది.

సార్వత్రిక ప్రాథమిక విద్యాకార్యక్రమంలో తొలి చర్యగా తగిన సదుపాయాలను ఏర్పాటు చేయవలసి వున్నది. ఇందుకుగాను ప్రతి గ్రామానికి ఒక

మైలు దూరంలోపల ఒక దిగువ ప్రాథమిక పాఠశాల (1-4 తరగతులు), ప్రతి గ్రామానికి 3 మైళ్ల దూరంలోపల ఒక ఎగువ ప్రాథమిక పాఠశాల (5-7 తరగతులు) వుండాలని సాధారణంగా అంగీకరించబడింది ఈ దృష్టితో చూసినట్లయితే దిగువ ప్రాథమిక పాఠశాలలను సంబంధించినంత మట్టుకు మన రాజ్యంలోని పరిస్థితి ఎంతో సంతృప్తికరంగా వున్నది. అయితే ఎగువ ప్రాథమిక పాఠశాలల విషయంలో ఇంకా ఎంతో అభివృద్ధిని సాధించవలసి వున్నది.

సెకండరీ విద్య

రెండవ అఖిల భారత విద్యా పరిశీలన నివేదిక ననుసరించి స్థానికంగానీ ఐదుమైళ్ళ దూరంలోపల గాని సెకండరీ విద్యా వసతులు గల ప్రదేశాల సంఖ్య రాజ్యంలో 34,670 (గ్రామీణ ప్రదేశాల్లో 64.36 శాతం). అయితే మొదటి పరిశీలన ద్వారా నిర్ణయించిన లక్ష్యం 41,745 అంటే 7,000 ప్రదేశాలలో ఈ వసతులు కల్పించలేకపోయామన్నమాట. 1339 ప్రదేశాలలో సెకండరీ విద్యా సౌకర్యాలు ఏర్పాటు చేయడం లక్ష్యంగా మొదటి పరిశీలన నిర్ణయించింది. రెండవ పరిశీలన అఖరుకు వున్న అట్టి ప్రదేశాల సంఖ్య 1595. ఈ విధంగా లక్ష్యాన్ని అధిగమించడం జరిగింది. కాగా ఏజన్సీ తదితర వెనుకబడిన ప్రాంతాలను మినహాయిస్తే మొత్తంమీద రాజ్యంలో దాదాపు అన్ని ప్రదేశాలకు తగినంత చేరువలో సెకండరీ పాఠశాలలు ఉన్నాయని చెప్పవచ్చు.

రాజ్యంలో సెకండరీ విద్యా పాలన ప్రభుత్వం, ప్రయివేటు ఏజన్సీలు—స్థానిక సంస్థల మధ్య భాగస్వామ్యంగా కొనసాగుతున్నది. అయితే ప్రయివేటు ఏజన్సీలు లేక స్థానిక సంస్థలు (జిల్లా పరిషత్తులు, పురపాలక సంఘాలు) సెకండరీ విద్యావ్యయంలో తగినంత భాగాన్ని భరించలేక పోతున్నాయి అందుచేత రాజ్యప్రభుత్వమే ఈ వ్యయంలో అధిక భాగాన్ని భరిస్తున్నది. 1969-69 లో కొన్ని ఉన్నత పాఠశాలలు మాత్రం ప్రభుత్వానికి ఎట్టి ఖర్చు లేకుండానే పై స్థాయికి పెంచబడ్డాయి. యాజమాన్యం వారే వాటి యావత్తు వ్యయాన్ని భరించడం జరిగింది.

1952 లోని సెకండరీ (మొదలియార్) విద్యాసంఘం చేసిన సిఫారసులను పురస్కరించుకొని రాజ్యమంతటా కొన్ని ఉన్నత పాఠశాలలను ఉన్నత సెకండరీ, బహుప్రయోజక పాఠశాలలుగా మార్పు చేసి, వైవిధ్యంగల పాఠ్యాంశాలను ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ పద్ధతి ననుసరించి ఐదు సంవత్సరాలపాటు దిగువ సెకండరీ విద్య. నాలుగు సంవత్సరాలపాటు వైవిధ్యంగల పాఠ్యాంశాలతో ఉన్నత విద్య గరపబడుతుంది. ఉన్నత సెకండరీకోర్సు పాఠ్య ప్రణాళికలు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు వేరువేరుగా ఉన్నాయి. 233 సంస్థలను ఉన్నత సెకండరీ, బహుప్రయోజక పాఠశాలలుగా మార్చడం జరిగింది. విద్యార్థులను ఈ పాఠశాలల్లోకి ప్రవేశపెట్టడం వివిధ తరగతిలో ప్రారంభమైంది. 7+3+2 గా సవరించిన నూతన విధానాన్ని ప్రవేశపెట్టడంతో మొదటి 10 సంవత్సరాల పాఠశాల విద్యలో ఎంపికకు అవకాశం లేదు. అందుచేతం రెండవ విద్యాసంఘంవారి సిఫారసులను పురస్కరించుకొని ప్రారంభించిన ఉన్నత సెకం

డరీ, బహుప్రయోజక పాఠశాలలు నిరుపయోగ మౌతున్నాయి. సెకండరీ పాఠశాలలలో విద్య, వృత్తి సలహా సేవలను దశలవారీ కార్యక్రమం ప్రకారం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 1957లో స్థాపించిన రాజ్య విద్యావృత్తి సలహాసంస్థ ఇపుడు సలహా శాఖగా రాజ విద్యా పరిశోధన, శిక్షణ మండలిలో ఒక భాగంగా ఉన్నది. అది రాజ్యంలోని కొన్ని సెకండరీ పాఠశాలల సలహా సిబ్బందికి శిక్షణ కోర్సులను నిర్వహించింది. అంతే కాకుండ కొద్ది సెకండరీ పాఠశాలలోని సలహా యూనిట్లకు పర్యవేక్షక, సంప్రదింపుల సేవలను లభ్యం చేసింది. అయినప్పటికీ, ఈ విషయంలో మనం చేయవలసింది ఇంకా ఎంతో వున్నది. కాలక్రమేణా సెకండరీ పాఠశాల లనేకం విద్యార్థులకు సలహా సేవలను లభ్యంచేయగల స్థితిలో ఉండగలవని ఆశించబడుతున్నది.

సెకండరీ విద్యకు సంబంధించిన పాఠ్యప్రణాళికను అభివృద్ధి చేయడానికి అనువైన పాఠ్యగ్రంథాలను తయారుచేయడానికి కృషి జరుగుతున్నది. వివిధ పాఠ్యాంశాల శోధనలోని ఆధునిక ధోరణులను, ప్రగతిశీలకమైన నవీన విధానాలను, గణిత, భౌతిక, రసాయనిక, జీవ, వృక్ష శాస్త్రాలను రివ తరగతినుంచే ప్రత్యేక అంశాలుగా బోధించవలసిన ఆవశ్యకతను దృష్టిలో నుంచుకొని రాజ్య విద్యా పరిశోధన శిక్షణమండలివారు రివ తరగతికి ఈ నాలుగు విషయాలకు పాఠ్య ప్రణాళికలను రూపొందించి పాఠ్యగ్రంథాలను కూడ సిద్ధం చేశారు. ఈ గ్రంథాలను ప్రయోగాత్మక ప్రాతిపదికపై రాజ్యంలోని 20 సెకండరీ పాఠశాలలలో ప్రవేశపెట్టడం జరుగుతుంది. 7వ తరగతికి కూడ ఈ నాలుగు విషయాలలో పాఠ్యప్రణాళిక రూపొందించడం పూర్తయింది. పాఠ్యగ్రంథాలు త్వరలో వెలువరించబడతాయి. పాఠ్యప్రణాళిక అత్యాధునికంగాను పాఠ్యగ్రంథాలు, అధ్యాపకులు, విద్యార్థులు, ఈ ఉభయులకు మరింత ఉపయుక్తంగాను ఉండేడట్లు చూడడంకోసం ఉన్నత తరగతుల విషయంలో కూడా అదేవిధమైన చర్య తీసుకోబడుతున్నది.

సెకండరీ విద్యారంగంలో పాలనను, పర్యవేక్షణను వేరుచేసి పర్యవేక్షణకై పాఠశాలల చీఫ్‌లెడ్ ఇనస్పెక్టర్ల పదవులను సృష్టించడంద్వారా ఆ రంగంలో అభివృద్ధిని సాధించడం జరిగింది. విద్యావిషయకంగా పర్యవేక్షణ జరపడమే ఈ ఇనస్పెక్టర్ల ప్రధాన కర్తవ్యంగా ఉంటుంది. వారు ఈ విషయంలో వృత్తిపరంగా నాయకులుగా ఉండి ఉత్తేజం కలిగించవలసి ఉంటుంది. సుమారు 40 సెకండరీ పాఠశాలలకు ఒక చీఫ్‌లెడు ఇనస్పెక్టరును నియమించడం జరుగుతుంది. కనుక ప్రతిపాఠశాలను ఏటా తనిఖీ చేయడం తేలికవుతుంది. అయితే ఈ విషయంలో అభివృద్ధికి ఇంకా ఎంతో అవకాశం ఉంది. సెకండరీ పాఠశాల స్థాయిలో పర్యవేక్షక వ్యవస్థ సామర్థ్యాన్ని గరిష్ఠతమంగా పెంపొందించేందుకు గట్టి చర్యలు తీసుకోబడతాయి.

పెక్కు సెకండరీ పాఠశాలలకు, ముఖ్యంగా ఇటీవల సంవత్సరాలలో స్థాపించిన వాటికి తగిన భవనాలుగాని, పరికరాలుగాని లేవు. గ్రంథాలయాలను, ప్రయోగశాలలను చాలా అభివృద్ధి చేయవలసి వున్నది. ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నందున ప్రభుత్వం వాటికి తగినంత ఆర్థికసహాయాన్ని అందజేయలేక

పోయింది. పరిస్థితి అంత సంతృప్తికరంగా లేదు. ఇది అదృష్టవశాత్తు భావిలో మెరుగుపడే అవకాశం ఎక్కువగా లేదు. అందుచేత అటువంటి పాఠశాలలలు విద్యాస్థాయిలో ఆవసరమైన ప్రమాణాలను పెంపొందించుకోడానికి వీలుగా ఆ పాఠశాలలకు కావలసిన వాటి నన్నింటినీ సమకూర్చుకునేందుకు గాను స్థానిక సహకారాన్ని సమాయత్త పరచడానికి ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. పాఠశాల విద్యలో వృత్తివిద్యకు ప్రాధాన్యం ఇవ్వడం అనేది అతి ముఖ్యమైన అంశాల్లో ఒకటి. విద్యా సంస్కరణలలో దీనికి అధిక ప్రాముఖ్యం ఉన్నది భావి పాఠశాల విద్య, ప్రధానంగా సాధారణ విద్య, వృత్తి విద్య ప్రయోజనాత్మకంగా సమ్మిళితమై వుండే విధానంమీదనే ఆధారపడి వుండాలి. సాధారణ విద్యలో వృత్తి పూర్వ విద్యకు, సాంకేతిక విద్యకు సంబంధించినవి కొన్ని అంశాలు, వృత్తి విద్యకు సాంకేతిక విద్యకు సంబంధించిన అంశాలు కొన్ని ఉండాలి. అదే విధంగా వృత్తి విద్యలో సాధారణ విద్యకు సంబంధించిన అంశాలు కూడా ఉండాలి. 6 తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యాప్రమాణాలు కలిగి ఉండే పిల్లలకు, యునిసెఫ్. ఐ. ఎల్. ఓ., యు నెస్కో వంటి అంతర్జాతీయ సంస్థల సహాయంతో 11–14 మధ్య వయస్సు వారికి వృత్తి పూర్వ విద్యా శిక్షణ కేంద్రాలు నడప బడుతున్నాయి. దీని మూలంగా కలిగిన అనుభవం ఆసక్తి జనకంగా ఉంది. 1963 నుండి నడపబడుతూన్న అటువంటి 6 కేంద్రాలు పిల్లలకు వృత్తి విద్యా శిక్షణ అవసరం అనే విషయాన్ని విదితం చేశాయి. సాంకేతిక ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేయడానికి ఇటువంటి చర్యలే తీసుకోవలసి ఉన్నది. వాటి మూలంగా పారిశ్రామిక శిక్షణ సంస్థలకు, సాధారణ విద్యా పాఠశాలలకు ప్రత్యామ్నాయంగా వాటిని అభివృద్ధి చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. సెకండరీ పాఠశాలల (8, 9, 10 తరగతుల) మూడు సంవత్సరముల కోర్సుకు అనుగుణంగా తయారైన పని, యంత్రపు పని, అమరిక పని, లోహపు రేకులను అతుకు పని, లోహపు పనివంటి వృత్తులను మూడు సంవత్సరముల కోర్సులో ప్రవేశపెట్టవచ్చును. ఎలెక్ట్రీషియను, ఆటోమోబైలు మెకానికు, రిఫ్రిజిరేషను మెకానికు, ఏయిర్ కండిషను మెకానికు, గాజు, పింగాణీల మెకానికువంటి వృత్తులకు, ఆయా ప్రాంతాలలో గిరాకీ గల ఇతర వృత్తులను అంతిమంగా బోధించడానికి వీలుగా సాంకేతిక ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేయవచ్చును. రాజ్యంలో ప్రస్తుతం 12 సాంకేతిక పాఠశాలలున్నాయి. అందులో 11 పాఠశాలలు పాలిటెక్నికులకు అనుబంధింపబడ్డాయి. ఈ సాంకేతిక ఉన్నత పాఠశాలలను కొన్నాళ్ళకు పెంచు చేయవలసివస్తుంది.

మొత్తం మీద సెకండరీ విద్యకు సంబంధించి మన రాజ్యం సాధించిన ప్రగతి గణనీయంగానే ఉన్నది. దగ్గరలో సెకండరీ పాఠశాలలు లేని కొన్ని ప్రాంతాలు ఉన్నప్పటికీ, మొత్తం మీద సెకండరీ విద్యనభ్యసించే వయస్సులోని విద్యార్థులందరికీ ఆ విద్య అంటుబాటులో ఉన్నదని గట్టిగా చెప్పవచ్చును. యాజమాన్య వర్గాల సహకారంతో రాజ్యంలోని సెకండరీ పాఠశాలలు సాధన సామగ్రి నంతటినీ ఇంకా ఎక్కువగా సమకూర్చుకొని కాల క్రమేణా మంచి భవనాలను ఏర్పరచు కొంటాయని ఆశింపబడుతున్నది. ఇవి రాజ్యంలోని విద్యార్థులకు అత్యంత ఆకర్షణీయమైన విజ్ఞాన పీఠాలుగా రూపొందగలవు.

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య

ఆంధ్ర ప్రదేశ్ అవతరణ సంవత్సరంలో 3 విశ్వవిద్యాలయాలు, 53 సాధారణ విద్యా కళాశాలలు (సంఘటక, అనుబంధ)—పురుషుల కళాశాలలు 48, స్త్రీల కళాశాలలు 5, ప్రాచ్య విద్యా కళాకాలలు 14, ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలు 8 ఉండేవి వ్యవసాయ విశ్వవిద్యాలయంతో సహా ప్రస్తుతం 4 విశ్వవిద్యాలయాలు : ఉస్మానియా, ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాలు వరుసగా వరంగల్లు, గుంటూరు, అనంతపురంలలో నిర్వహించే 3 పోస్టు గ్రాడ్యుయేటు (పట్టభద్రానంతర) కేంద్రాలు, 157 సాధారణ విద్యా కళాశాలలు (విశ్వవిద్యాలయ, సంఘటక, అనుబంధ)—పురుషుల కళాశాలలు 132, స్త్రీల కళాశాలలు 25, ప్రాచ్యవిద్యా కళాశాలలు 37, ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలు 11, వ్యాయామవిద్యా కళాశాలలు 2 ఉన్నాయి.

విశ్వవిద్యాలయాలు

ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినప్పటినుండి ఉస్మానియా, ఆంధ్ర శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాలు చెప్పుకోదగినంతగా విస్తరింపజేయబడినాయి. అవి పెక్కు పాఠ్యాంశాలలో పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులను ఏర్పాటు చేయడమే కాకుండా అనేక ప్రత్యేక శాఖలలో పరిశోధన సదుపాయాలను కూడా సమకూర్చాయి. ఈ క్రింద తెలిపిన సంఖ్యలు వాటి అభివృద్ధిని సూచిస్తాయి.

[పట్టిక

విశ్వవిద్యాలయం పేరు	విద్యార్థులసంఖ్య అధ్యాపకుల సంఖ్య				విద్యార్థుల సంఖ్య		అధ్యాపకుల సంఖ్య	
	పురుషులు	స్త్రీలు	పురుషులు	స్త్రీలు	పురుషులు	స్త్రీలు	పురుషులు	స్త్రీలు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)
(1) ఉస్మానియా విశ్వవిద్యాలయం పాంతం					2121	668	280	13
(2) ఆంధ్ర విశ్వవిద్యాలయ పాంతం	2077	133	234	5	1619	239	227	13
(3) శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయ పాంతం					820	133	158	13

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆవరణయందలి కళాశాలలకుతోడు ఆవరణ వెలుపలి సంఘటక కళాశాలలు కూడా ఉన్నాయి. మిగతా రెండు విశ్వవిద్యాలయాలలో అటువంటి సంఘటక కళాశాల లేవి లేవు.

పోస్టుగ్రాడ్యుయేటు కేంద్రాలు

పోస్టుగ్రాడ్యుయేటు కోర్సు విద్యార్థుల ప్రవేశాల విషయంలో రాష్ట్ర మందలి 3 విశ్వవిద్యాలయాలు నిర్ణయించుకున్న పరిమితిని చేరుకున్నందువల్ల, డిగ్రీస్థాయిలో చేర్చుకోబడుతున్న విద్యార్థుల సంఖ్యలో పెరుగుదలను, అభివృద్ధికరమైన వివిధ రంగాలలోని అంగబలం అవసరాలను దృష్టియందుంచుకొని 1967-68 లో ప్రతి విశ్వవిద్యాలయ ప్రాంతంలోని ఈ క్రింది స్థలాలలో ఒక్కొక్కటి చొప్పున మూడు పోస్టుగ్రాడ్యుయేటు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంతంలో వరంగల్లు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతంలో గుంటూరు.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంతంలో అనంతపురం.

ప్రతి పోస్టుగ్రాడ్యుయేటు కేంద్రాన్ని అందుకు సంబంధించిన విశ్వవిద్యాలయం నడుపుతున్నది. విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం నుండి, రాష్ట్ర ప్రభుత్వంనుండి లభించే ఆర్థిక సహాయంతో ఈ కేంద్రాలు అభివృద్ధిచెందుతున్నాయి. ఒక్కొక్క పోస్టుగ్రాడ్యుయేటు కేంద్రానికి రాజ్యప్రభుత్వం రూ. 25 లక్షలు ఇవ్వాలని సంకల్పించింది.

ప్రతి పోస్టుగ్రాడ్యుయేటు కేంద్రంలోను, గణితశాస్త్రం, ప్రాతిపదిక విజ్ఞానశాస్త్రాలు, కొన్ని హ్యుమానిటీ పాఠ్యాంశాలలో పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులు ఏర్పాటు చేయబడినాయి. పోస్టుగ్రాడ్యుయేటు కేంద్రాలయందు 1968-69 లో చేర్చుకోబడిన విద్యార్థుల సంఖ్యా వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

[పట్టిక

పోస్టుగ్రాడ్యుయేటు కేంద్రంవున్న స్థలం పేరు	1968-69			
	విద్యార్థులు		అధ్యాపకులు	
	పురుషులు	స్త్రీలు	పురుషులు	స్త్రీలు
వరంగల్లు	159	26	8	1
గుంటూరు	269	90	25	—
అనంతపురం	108	8	25	1

సాధారణ విద్యా కళాశాలలు

5 విశ్వవిద్యాలయ ఆవరణ కళాశాలలు (ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని 2 కళాశాలలు, ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని 2 కళాశాలలు, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని 1 కళాశాల), 3 పోస్టుగ్రాడ్యుయేటు కేంద్రాలు మినహా సాధారణ విద్య కోసం 149 కళాశాలలు ఉన్నాయి. ఇందులో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన సంఘటక కళాశాలలు కూడా చేరతాయి. ఇందులో పురుషుల కళాశాలలు 124, స్త్రీల కళాశాలలు 25.

[పట్టిక

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుండి జరిగిన విస్తరణ కార్యక్రమాన్ని ఈ క్రింది సంఖ్యా వివరాలు సూచిస్తాయి.

	1956-57				1968-69			
	విద్యార్థులు		అధ్యాపకులు		విద్యార్థులు		అధ్యాపకులు	
	పురుషులు	స్త్రీలు	పురుషులు	స్త్రీలు	పురుషులు	స్త్రీలు	పురుషులు	స్త్రీలు
పురుషుల కళాశాలలు	39983	2060	2938	220	90274	5715	4722	296
స్త్రీల కళాశాలలు	—	2015			—	12387	28	820

ఆంధ్రప్రదేశ్‌లో కళాశాలలేని జిల్లా ఏదీలేదు. అయితే ప్రస్తుతం జిల్లాలలో అంటే— అంధ్రప్రాంతంలోని కడప జిల్లా, తెలంగాణా ప్రాంతంలోని హైదరాబాదు జిల్లా (రాజ్య రాజధాని మినహా), నల్గొండ, మహబూబు నగరు, మెదకు, కరీంనగరు, ఆదినాబాదు జిల్లాలలో స్త్రీల కళాశాలలు లేవు. ఈ సంవత్సరంలో కడపలో స్త్రీలకోసం ప్రభుత్వ జూనియరు కళాశాల ఒకటి స్థాపించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 1969-70 లో కరీంనగరు, మహబూబునగరు, నల్గొండలలో స్త్రీలకోసం ప్రభుత్వజూనియరు కళాశాలలను స్థాపించడానికి సంకల్పించబడింది.

ఆంధ్రప్రదేశ్‌లో అధిక సంఖ్యలో కళాశాలలు ఉన్నప్పటికి వాటిలో ఎక్కువ భాగం విద్యార్థుల గరిష్టసంఖ్య 1000 ని అందుకోవలసివున్నది. కళాశాలలసంఖ్య, వాటిలోవుండే విద్యార్థులసంఖ్యా వివరాలు ఈ క్రిందివిధంగా ఉన్నయి.

1,000 మందికిపైగా విద్యార్థులున్న కళాశాలలసంఖ్య	44
750 నుండి 1,000 వరకు విద్యార్థులున్న కళాశాలలసంఖ్య	22
500 నుండి 750 వరకు విద్యార్థులున్న కళాశాలలసంఖ్య	28
300 నుండి 500 వరకు విద్యార్థులున్న కళాశాలలసంఖ్య	20
300 లోపు విద్యార్థులున్న కళాశాలలసంఖ్య	.. 48

జనసమ్మర్ధముగల పట్టణ కేంద్రాలలో మాత్రమే విద్యార్థుల ఒత్తిడి ఎక్కువగా వున్నది. వీటిని మినహాయిస్తే ఇప్పుడు లభ్యమవుతున్న సౌకర్యాలదృష్ట్యా మన రాష్ట్రంలో కళాశాల విద్యావసరాలను తీర్చడానికి కావలసినన్ని సౌకర్యాలు ఉన్నాయనే సంగతిని గమనించవలసి ఉంటుంది. ఇప్పుడు గరిష్ట పరిమితికంటె తక్కువ సంఖ్యలో విద్యార్థులున్న కళాశాలలన్నీ అపరిమితులను చేరుకునేందుకు అవసరమైన సదుపాయాలను ఇతోధికం చేసినట్లయితే వాస్తవానికి క్రొత్త డిగ్రీ కళాశాలలు ప్రారంభించవలసిన అవశ్యకత ఎంతమాత్రం ఉండబోదు. ప్రతి జిల్లాను ఒకయూనిటుగా తీసుకొని జిల్లాలో సౌకర్యాలను సమానంగా లభింపజేసే నిమిత్తం జూనియరు కళాశాలలను స్థాపించడం జరుగుతున్నది.

ఉపాధ్యాయశిక్షణ కళాశాలలు

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన సంవత్సరంలో ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలు 8 ఉండేవి. వాటిలో చేర్చుకోబడుతున్నవారి మొత్తం సంఖ్య 500. ప్రస్తుతం మనరాజ్యంలో 11 ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలు—ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రాంతంలో 5 (స్త్రీల కళాశాల ఒకటి), శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాంతంలో 2, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రాంతంలో 4 (స్త్రీల కళాశాల ఒకటి) ఉన్నాయి. పురుషుల కళాశాలల యందుగల సీట్ల సంఖ్యలో 20 శాతం మేరకు స్త్రీలను కూడా చేర్చుకోవడం జరుగుతున్నది. ఈ శిక్షణ కళాశాలలన్నీ బి.ఇడి. కోర్సులో శిక్షణనిస్తాయి. వీటిలో రెండు కళాశాలలలో

అంచే హైదరాబాదులోని ఉస్మానియా బిఎస్సి కళాశాలలోను, రాజమండ్రిలోని ప్రభుత్వ శిక్షణ కళాశాలయందును ఎం ఇడి. కోర్సు కూడా ఉన్నది.

గణితం, విజ్ఞాన శాస్త్రాలపాధ్యాయుల అవసరం ఉన్నందున గణిత విజ్ఞాన శాస్త్రాలకు, హ్యుమానిటీ పాఠ్యాంశాలకు మధ్య సీట్ల దామాషా నిర్ణయించ బడింది. ఆ దామాషా ఆంధ్రప్రాంతంలో 2:1 తెలంగాణా ప్రాంతంలో 1:2 ప్రకారం ఉన్నది.

మామూలు ఒక సంవత్సరపు బి ఇడి, కోర్సుకుతోడు, 5 మాసాల స్వల్ప కాలవ్యవధితోకూడిన బి.ఇడి. కోర్సుకూడా రాష్ట్రంలో ఈ క్రింద తెలిపిన 4 ప్రభుత్వ శిక్షణ కళాశాలలలో ఏర్పాటు చేయబడింది.

ఆంధ్ర ప్రాంతము :—ప్రభుత్వ శిక్షణ కళాశాల, రాజమండ్రి. ప్రభుత్వ శిక్షణ కళాశాల, కర్నూలు.

తెలంగాణా ప్రాంతము :— ప్రభుత్వ శిక్షణ కళాశాల, హైదరాబాదు, ప్రభుత్వ శిక్షణ కళాశాల, వరంగల్లు.

ప్రతి కేంద్రంలో ఏటా ఒక్కొక్క బ్యాచులో 100 మంది చొప్పున రెండు బ్యాచులు ఈ కోర్సులో శిక్షణ ఇవ్వబడుతుంది. పట్టభద్రులైయుండి ఇదివరకే ఉద్యోగములో వున్న ఉపాధ్యాయుల ప్రయోజనార్థం ఈ కోర్సు ఉద్దేశించబడినది. అటువంటి ఉపాధ్యాయులలో చెక్కుమంది హ్యుమానిటీ పాఠ్యాంశాలలో డిగ్రీ పొందియున్నారు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో శిక్షణ పొందకుండా మిగిలివున్న అత్యధిక సంఖ్యాకులైన ఉపాధ్యాయులకు శిక్షణ గరపడంలో ఈ చర్య మిక్కిలి దోహదం చేస్తున్నది.

రాష్ట్రంలోని శిక్షణ పొందకుండా మిగిలివున్న ఉపాధ్యాయుల ప్రస్తుత సంఖ్య, అదనంగా కావలసివున్న శిక్షణ పొందిన పట్టభద్రులైన ఉపాధ్యాయుల సంఖ్యా వివరాలు ఈ క్రింద ఇవ్వబడినాయి.

ప్రాంతం	సంఖ్య	అదనపు వివరాలు
ఆంధ్రప్రాంతం సుమారు	2,500	సుమారు 500
తెలంగాణాప్రాంతం "	5,500	" 2,000

ఒక ఏడాది బి. ఇడి. కోర్సులో సుమారు 1,800 స్థానాలు, స్వల్పకాలిక బి. ఇడి. కోర్సులో 400 స్థానాలు మన రాజ్యంలో ఉన్నాయి. ఉపాధ్యాయ అభ్యర్థుల కోసం ప్రతి కళాశాలలోను కొన్ని స్థానాలు ప్రత్యేకించడముతో ప్రస్తుతం ఉన్న సదుపాయాలు ఈ ప్రాంతపు అవసరాలను తీర్చడానికి సరిపోతాయి. తెలంగాణా ప్రాంతానికి సంబంధించినంతవరకు, ఒక ఏడాది బి.ఇడి. కోర్సులో ప్రస్తుతం ఉన్న 700 స్థానాలు (వీటిలో 225 స్థానాలు ఉపాధ్యాయ అభ్యర్థులకు కేటాయించబడ్డాయి.) స్వల్పకాలిక బి. ఇడి. కోర్సులో వున్న 400 స్థానాలు ఈ ప్రాంతపు అవసరాలను తీర్చడానికి చాలినంతగా లేవు. అందుచేత ప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలో క్రొత్తగా రెండు శిక్షణ కళాశాలలను నెలకొల్పడానికి మంజూరు ఇచ్చింది. వీటిలో ఒక్కొక్క కళాశాలలో ఒక ఏడాది బి. ఇడి. కోర్సులో 200 స్థానాలు ఉంటాయి. ఈ రెండు శిక్షణ కళాశాలలోను స్వల్పకాలిక బి. ఇడి. కోర్సు కూడ ఉంటుంది. ఒక్కొక్క జట్టులో 150 మంది అభ్యర్థులు చేర్చుకోబడుతారు. అనగా ఏటా ఒక్కొక్క కళాశాలలో 2 జట్లకు శిక్షణ ఈయబడుతుంది. ప్రస్తుతం హైద్రాబాదు, వరంగల్లులో వున్న ప్రభుత్వ శిక్షణ కళాశాలలో కూడ స్వల్పకాలిక బి. ఇడి. కోర్సు జట్టులోని స్థానాల సంఖ్యను 100 నుండి 150 కి పెంచడము జరుగుతుంది. ఈ చర్య ఫలితంగా ఒక ఏడాది బి. ఇడి. కోర్సులో మొత్తము 1100 మంది అభ్యర్థులను (ఇందులో 425 స్థానాలు ఉపాధ్యాయ అభ్యర్థులకు కేటాయించబడ్డాయి), స్వల్పకాలిక బి. ఇడి. కోర్సులో 1200 మంది అభ్యర్థులను చేర్చుకోడానికి వీలుకలిగింది. దీనిమూలంగా సుమారు ఐదేండ్ల కాలంలో ఈ కొరతను తీర్చడమే కాకుండా అదే కాలపరిమితిలో అవసరమై వుండే శిక్షణ పొందిన అదనపు పట్టభద్రులైన ఉపాధ్యాయుల అవసరాన్ని కూడా తీర్చడానికి వీలౌతుంది.

బోధనావృత్తికి పోస్టుగ్రాడ్యుయేట్లను, గణితశాస్త్రపట్టభద్రులను, విజ్ఞానశాస్త్ర పట్టభద్రులను ఆకర్షించడానికిగాను రాజ్యంలో ఏటా 450 మంది అభ్యర్థులకు నెలకు రూ. 75 ల చొప్పున ఉపకార వేతనాలు మంజూరు చేయబడుతున్నాయి. ఉపాధ్యాయులుగా పనిచేయడానికి అంగీకరించిన గణితం లేదా భౌతికశాస్త్రము చదివే ఎంపికచేయబడిన స్త్రీ అభ్యర్థులకు విద్యార్థి వేతనాలు మంజూరు చేసే పథకం కోసం ఈ సంవత్సరం ప్రణాళికలో కేటాయింపు చేయబడింది. బి. ఇడి. కోర్సు పూర్తిచేసేవరకు పి. యు. సి. స్థాయిలో 40 విద్యార్థి వేతనాలు మంజూరు చేయబడుతాయి. పోస్టుగ్రాడ్యుయేటు అధ్యయనాలకు సంబంధించి ఏటా 4 విద్యార్థి వేతనాలు ఉంటాయి.

ప్రాచ్య విద్యాకళాశాలలు

రాజ్యంలో ప్రస్తుతం 87 ప్రాచ్య విద్యాకళాశాలలు పని చేస్తున్నాయి. ఇందులో 3 మహిళా కళాశాలలు. మూడు విశ్వవిద్యాలయాలలో బోధించే కోర్సులు ఈ క్రింద వివరించబడినాయి:—

ఆంధ్ర విశ్వవిద్యాలయం :	విద్యాప్రవీణ (సంస్కృతం) భాషాప్రవీణ (తెలుగు) శిరోమణి (సంస్కృతం)
శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం:	విద్వాన్ ఎ (తెలుగు) విద్వాన్ బి (తెలుగు) శిరోమణి (సంస్కృతం)
ఉస్మానియా విశ్వవిద్యాలయం :	బి. ఓ. యల్. (తెలుగు, సంస్కృతం, ఉర్దూ). బి.ఓ.యల్. లో (తెలుగు, సంస్కృతం ఉర్దూ) ఎం. ఓ. యల్. (తెలుగు, సంస్కృతం ఉర్దూ) డి. ఓ. యల్. లో చేర్చుకొనేందుకు ప్రవేశ పరీక్షలో సంస్కృతం, ఉర్దూ.

ప్రాచ్య విద్యాకళాశాలలకు సదుపాయాల విస్తరణను గురించి ఈ క్రింది వివరాలు తెలియజేస్తున్నాయి:—

పాఠశాలల రకాలు	1963–57				1968–69			
	విద్యార్థులు		ఉపాధ్యాయులు		విద్యార్థులు		ఉపాధ్యాయులు	
	పురుషులు	స్త్రీలు	పురుషులు	స్త్రీలు	పురుషులు	స్త్రీలు	పురుషులు	స్త్రీలు
పురుషుల పాఠశాలలు	803	40	93	7	2298	494	254	10
స్త్రీల పాఠశాలలు	—	41			—	112	10	5

సెకండరీ పాఠశాలలలో భాషా పండితుల అవసరం ఉన్నది కనుక ప్రాచ్య విద్యా కోర్సులకు గిరాకీ ఉన్నది. భాషా పండితుల గిరాకీ తీర్చడంకోసం తగినంత మంది అభ్యర్థులను ఆకర్షించడానికి ప్రత్యేక విద్యార్థి వేతనాలు మంజూరు చేయబడుతున్నాయి.

వ్యాయామ విద్య

రాష్ట్రంలో రెండు వ్యాయామ విద్యా కళాశాలలు పనిచేస్తున్నాయి. వాటిలో ఒకటి హైదరాబాదు (ప్రభుత్వ కళాశాల) లోను, మరొకటి ఏలూరు సమీపంలోని పెదవేగి (ప్రైవేటు కళాశాల) లోను వున్నాయి. హైద్రాబాదులోని కళాశాలలో వ్యాయామ విద్యలో డిగ్రీకోర్సు, అండర్ గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులు ఉన్నాయి. డిగ్రీ కోర్సులో 60 స్థానాలు, డిప్లొమాకోర్సులో 200 స్థానాలు వున్నాయి. ఈ కళాశాలలో స్త్రీ, పురుషులకు ప్రవేశము వుంటుంది. పెదవేగిలోని ప్రైవేటు కళాశాలలో మాయ్యర్ గ్రేడు సర్టిఫికేటుకోర్సు (అండర్ గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సుగా మీఱువబడాలని సంకల్పించబడింది) వున్నది. దీనిలో ఏటా పదిమంది చేర్చుకోబడతారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయుల శిక్షణకై ప్రస్తుతమున్న సదుపాయాలు రాష్ట్రంలోని అవసరాలను తీర్చడానికి చాలినంతగా వున్నాయి.

జూనియర్ కళాశాలలు

రాష్ట్రంలోని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ప్రస్తుత పాఠశాల విద్యా విధానములో (ఆంధ్ర ప్రాంతంలో ఎస్. ఎస్: ఎల్, సి., హయ్యర్ సెకండరీ అనైచ్ఛిక విధానం, తెలంగాణా ప్రాంతంలో హెచ్.ఎస్ సి., హయ్యర్ సెకండరీ ఐచ్ఛిక విధానం) తేడా వుంది. కాబట్టి రాష్ట్రమంతటా ఒకే విధమైన విద్యా విధానాన్ని అవలంబించటం అవసరమైంది. రాష్ట్రంలో 1969-60 లగాయితు మొదటి పరిణామంలో రాష్ట్రమంతటికీ ఉమ్మడిగావుండే ఏకీకృత పాఠ్య ప్రణాళిక ప్రవేశపెట్టబడింది. అది ఒక తరగతి తర్వాత మరొక తరగతికి విస్తరింపజేయబడుతూ వచ్చింది. 1964 లో (అంటే భారత ప్రభుత్వం నియమించిన విద్యానిపుణ సంఘం తన పనిని ప్రారంభించినపుడు) రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాలనూ పరిశీలించి, రాష్ట్రానికి అనువైనదిగావుండే విద్యావిధానాన్ని సిఫారసు చేయడానికిగాను ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసింది. విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు, భారత ప్రభుత్వ ప్రతినిధులు, ప్రముఖ విద్యావేత్తలు, రాజ్యవిధాన మండలి ప్రతినిధులు, విద్యాసంస్థల పరిపాలకులు ఈ సమావేశానికి హాజరైనారు. దీనికి ముఖ్యమంత్రిగారు అధ్యక్షత వహించారు. ఈ సమావేశం సుదీర్ఘమైన చర్చల అనంతరం, రాష్ట్రానికి 10 సంవత్సరాల విద్యా కార్యక్రమ స్వరూపాన్ని, విధానాన్ని సిఫారసు చేసింది. ఇందులో 5 సంవత్సరాల ప్రాథమిక దశ, 3 సంవత్సరాల ఎగువ ప్రాథమిక దశ, 3 సంవత్సరాల ఉన్నత పాఠశాల దశ, 2 సంవత్సరాల ఉన్నత సెకండరీ దశ, 3 సంవత్సరాల డిగ్రీదశ చేరి వుంటాయి. రాష్ట్రమంతటికీ కలిపి 10, 12 తరగతులకు ఆఖరున ఉమ్మడిగా పబ్లిక్ పరీక్షలు జరుపబడతాయి. రెండేళ్ళ హయ్యరు సెకండరీ కోర్సును ఒకే పాఠ్య ప్రణాళికతో కళాశాలలలోను, ఎంపిక చేసిన సెకండరీ

పాఠశాలలలోను నిర్వహించవచ్చునని, ఒక స్వతంత్ర మండలిచే రాజ్యమంతటికి ఒకే పరీక్ష నిర్వహించవచ్చునని ఆ సమావేశం సిఫారసు చేసింది. రాజ్యప్రభుత్వం ఈ సిఫారసులను ఆమోదించి, నూతన విద్యా సంస్కరణ స్వరూపాన్ని, విధానాన్ని అవలంబించింది. 10 వ తరగతి దశవరకూ విద్యావిధానం అనైచ్ఛికంగా వుంటుంది. 10వ తరగతి దశనుండి త్రిభాషా సూత్రం రద్దవుతుంది. ఇప్పుడున్న డిగ్రీ కళాశాల లన్నిటిలోను రెండేండ్ల ఇంటర్మీడియేట్ కోర్సు ప్రవేశపెట్టబడింది. ఆంధ్రప్రాంతంలో జూనియర్ కళాశాలలను ప్రారంభించటానికి ప్రభుత్వం మంజూరు ఇచ్చింది. ఆ కోర్సులలో విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతున్నది. తెలంగాణా ప్రాంతంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరిగిన తరువాత జూనియరు కళాశాలలు ఏర్పాటుపుతాయి

డిగ్రీ కళాశాల అయినప్పటికి, జూనియరు కళాశాల అయినప్పటికి ఇంటర్మీడియేటు కోర్సులో విద్యాబోధన తెలుగులోనే వుంటుంది. ప్రభుత్వ పూర్వానుమతితో, తెలుగు బోధనా భాషకాని భాషలో అర్హత పరీక్ష ఉత్తీర్ణులైనవారి సౌకర్యార్థం ముఖ్యంగా పెద్ద పెద్ద పట్టణాలలో ఇప్పుడున్న డిగ్రీ కళాశాలల్లో ఇంగ్లీషు మీడియం సెక్షను/సెక్షన్లుకూడా నిర్వహించటానికి ఏర్పాటు చేయబడింది. జూనియరు కళాశాలలలో అవసరాన్నిబట్టి బోధనాభాషగా ఇతర భారతీయ భాషలలో కొన్ని సెక్షన్లు నడపటానికి అనుమతించబడుతుంది. రెండేండ్ల ఇంటర్మీడియేటు కోర్సుకు సంబంధించి ప్రవేశార్హతలు, బోధన రుసుములు, తదితర రుసుముల రేట్లను గురించి (పాఠ్య ప్రణాళిక, భాషలు, పాఠ్యాంశాలు, అధ్యయన సముదాయాలు వగైరాలతోసహా) ప్రిన్సిపాలులకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి.

జూనియరు కళాశాలలను రాజ్యప్రభుత్వంవారు, ప్రయివేటు యాజమాన్యం వారు నిర్వహిస్తారు. ఎంపిక చేసిన జిల్లా పరిషత్తుల, పురపాలక సంఘాల సెకండరీ పాఠశాలలను రాజ్యప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. ప్రభుత్వ యాజమాన్యంలో నెలకొల్పబడిన జూనియరు కళాశాలలలో ప్రిన్సిపాలులను, లెక్చరర్లను నియమించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది.

ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం

విశ్వవిద్యాలయాలు:— రాజ్యంలోని విశ్వవిద్యానిలయాలకు రాజ్యప్రభుత్వం బ్లాకు గ్రాంటులను మంజూరు చేస్తుంది. ప్రతి ప్రణాళికాంతమున విశ్వవిద్యాలయాల రాబడులను, ఖర్చులను, వాటి వనర్లను, అవి అమలు పరచిన ప్రణాళికా పథకాలకు సంబంధించి నిర్ణయించిన మొత్తాలను దృష్టిలో వుంచుకొని సాధారణంగా అయిదేళ్ళ కొకసారి పై గ్రాంట్లు నిర్ణయించబడతాయి. రాజ్యంలోని విశ్వవిద్యాలయాలకు మంజూరు చేసిన బ్లాకు గ్రాంట్ల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి —

(రూపాయలు లక్షలలో)

	1956-57	1968-69
ఉస్మానియా విశ్వవిద్యాలయం	54.22	99.68
ఆంధ్ర విశ్వవిద్యాలయం	13.80	35.26
(శ్రీ) వేంకటేశ్వర విశ్వవిద్యాలయం	3.50	28.37

అనుబంధ కళాశాలలు

అనుబంధ కళాశాలలకు సంబంధించి ఉన్నత విద్యా వ్యయంలో చెరుగుదల ఏ విధంగా వున్నదో క్రింది అంకెలు తెలుపుతాయి :—

	(రూపాయలు లక్షలలో)	
	1956-57	1968-69 బడ్జెటు అంచనా
1. ప్రాచ్య కళాశాలలతో సహా సాధారణ విద్య గరిపే ప్రభుత్వ కళాశాలలు	12 86	15.00
2. వ్యాయామ విద్యా కళాశాలలతో సహా ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలు		25 00
3. ప్రాచ్య కళాశాలలతో సహా సాధారణ విద్య గరిపే ప్రయివేటు ఎయిడెడు కళాశాలలు		170.00
4. వ్యాయామ విద్యా కళాశాలలతో సహా ప్రయివేటు ఎయిడెడు ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలు	17,90	5.40

రాష్ట్రప్రభుత్వ యాజమాన్యంలోని కళాశాలల నిబ్బందికి, నిర్వహణకు అయ్యే యావత్తు ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తు-ది. 1965-66 లగాయతు క్రొత్తగ నెలకొల్పబడిన ప్రభుత్వ కళాశాలలకు భవనాలను వెంటనే సమకూర్చ వలసిన అగత్యం ఎంతైనా వుంది. ఇప్పుడున్న కళాశాలలలో కొన్నిటికి అదనపు వసతి కల్పించవలసివుంది. చౌకరకం డిజైన్లను అనుసరించినట్లయితే భవనాలకు అయ్యేఖర్చు సుమారు ఒక్కొక్కటి రూపాయలు వుంటుంది. ఇప్పుడున్న కళాశాలలలో చెక్కింటికి హాస్టలు భవనాలు కావలసి వున్నాయి. ఇందులో కళాశాలల భవనాలకు ప్రాధాన్యత ఇవ్వవలసివుంది.

ప్రయివేటు యాజమాన్యంలోని కళాశాలలకు సంబంధించి సహాయక గ్రాంటు విధానాన్ని అనుసరించి ఈ క్రింద తెలిపిన పరిమాణంలో ఆర్థిక సహాయం చేయబడుతున్నది.

1968-64 కు పూర్వంవున్న సహాయకగ్రాంటు విధానాన్ని అనుసరించి, లోటులో మూడింట రెండింతలు మాత్రమే బోధనా గ్రాంటుగా చెల్లించవలసి వుంది పై విధానాన్ని అనుసరించి ప్రయివేటు యాజమాన్యాలు కరువు బత్తెంలో 50 శాతం భరించ వలసివుండేది. ఒక ఏడాది వి. యు. సి; రెండేండ్ల డిగ్రీ కోర్సును అమలు పరచడం. ఆ పిమ్మట 1-8-1961 నుంచి విశ్వవిద్యాలయ

విద్యాశాఖ సంఘం వారి సిఫార్సులను అమలుపరచడంలో ప్రయివేటు యాజమాన్యాలు తమ కళాశాలలను నిర్వహించవలసిందే స్థితికి వచ్చాయి. సహాయకగ్రాంటు విధానాన్ని సవరించవలసిందిగా ప్రయివేటు విద్యాసంస్థలు పలుమారులు విజ్ఞప్తి చేసినందున సమస్యలను పరిశీలించి, విధానాన్ని సవరించటానికి సూచనలు చేయడంకోసం డాక్టర్ డి. ఎన్. రెడ్డి అధ్యక్షతన ఒక సంఘాన్ని రాజ్యప్రభుత్వం నియమించింది. ఈ విధానాన్ని అనుసరించి నికరమైనలోటు మేరకు పరిస్తుతం బోధనాగ్రాంటు ఎంజూరు చేయబడుతున్నది. ఆంధ్రప్రదేశ్ విద్యానియమావళి ననుసరించి విద్యానిమిత్తంగా నడుపుకొన్న సొంత భవనాలపల్లరుసుములరాబడిలో వచ్చిన నష్టంక్రింద ఇచ్చే పూర్తి నష్టపరిహారం ఇందులోచేరి వుంటుంది. అదే పరిణామంలోవున్న ప్రభుత్వ కళాశాలలదృష్టిలో పుంచుకొని నిర్ణయించిన పరిధులకు లోబడి ఇచ్చే ఆగంతుక వ్యయం కూడా ఇందులో చేరి వుంటుంది ఒక్కొక్క సైన్సు విద్యార్థికి ఏడాదికి ఐదు రూపాయల చొప్పున ప్రత్యేకంగా సైన్సుగ్రాంటు కూడా చెల్లించబడుతున్నది పాలక వర్గాలు బోధన రుసుమును శాఖానుమతితో ఎక్కువచేసి. దానిమీద వచ్చిన అదనపు రాబడిని మూల నిధిని పెంపొందిక చేయడానికి లేక అభివృద్ధి కార్యాలకు వినియోగించటానికి అనుమతి పొందాయి. ఈ కొత్త విధానం 1963-64 నుంచి అమలులోకి వచ్చింది. 1665-66 నుంచి కళాశాలలకు బోధనా గ్రాంటును ముందుగా చెల్లించే విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది సిబ్బందికి వేతనాలను చెల్లించడంలో ఆలస్యం జరగకుండా ప్రయివేటు పాలక వర్గాల సహకారం పొందడంకోసం ఈ చర్య తీసుకోబడింది. అలా ముందుగాఇచ్చే గ్రాంటు అసలు చెల్లించవలసిన బోధనా గ్రాంటులో అధికభాగంగా వుంటుంది, పాలకవర్గాలు ఈ సహాయాన్ని వినియోగించుకొని తమసిబ్బంది వేతనాలను ప్రముఖంగా, పూర్తిగాను చెల్లించవలసివున్నది. కళాశాలలకు ఇవ్వవలసిన మిగతా గ్రాంటును ఆ ఏడాది ఖాతాలను ఆడిటుచేసిన మీదట నిర్ణయించి చెల్లించడం జరుగుతుంది.

ప్రయివేటు పాలకవర్గాలపైభారి, సహాయకగ్రాంటు విధానాన్ని సవరించవలసిన అవసరం

సహాయకగ్రాంటు విధానాన్ని సడలించడంతో ప్రయివేటు పాలకవర్గాలకు చెప్పుకోదగ్గ సౌకర్యం ఒనగూరింది. దానితో కళాశాలల నిర్వహణకు అవృత్త వ్యయం భరించవలసిన ప్రయివేటుపాలకవర్గాల బాధ్యత తీరిపోయింది. ఈ సదుపాయంవల్ల వారు ఈ క్రింద తెలిపిన బాధ్యతలను పూర్తిగా నెరవేర్చగలరని ఆశించబడుతున్నది :—

(1) సిబ్బందికి వేతనాలను కాలంలో చెల్లించడం.

(2) సంస్థలు సక్రమంగా పనిచేసేటట్లు చూడడంకోసం, సాధ్యమైనన్ని ఎక్కువ భౌతిక సౌకర్యాలను కల్పించటానికి, నియమిత కాలికంగా సంస్థల ఆవరణలను అభివృద్ధి చేయడానికి తామే స్వచ్ఛందంగా కృషిజరపడం.

పైన తెలిపిన రెండు ఆశయాలు కొన్ని సందర్భాలలో పాటింపబడనట్లు అనుభవంవల్ల తెలుస్తున్నది. అడ్వాన్సుగా ఇచ్చేగ్రాంటు, ఇవ్వవలసిన మొత్తంలో అత్యధికభాగంగా వుంటుంది. కళాశాలలకు ఇవ్వవలసిన మిగిలిన మొత్తం మరుసటి సంవత్సరం అకౌంట్లను ఆడిటుచేసిన మీదట మాత్రమే చెల్లించబడుతుంది. పెక్కు-పాలక వర్గాలు స్వయంగా తామేమీ కృషిచేయకుండా, ప్రభుత్వగ్రాంట్లు అందినప్పుడు మాత్రమే వేతనాలను చెల్లించడం జరుగుతున్నది. ఇది నిర్లక్ష్యంతప్ప మరేమీకాదు. కళాశాలలను అనుబంధించడానికి నిబంధనల పరికారం భౌతిక సౌకర్యాలను ఏర్పాటు చేసినవనడానికి తగిన ఆధారాలేమీలేవు. అందుచేత ప్రయివేటు పాలకవర్గాలు తాము నెలకొల్పిన కళాశాలల నిర్వహణ బాధ్యతను తామే వహించాలని గుర్తింపు జేసేటట్టుగా మొత్తం సహాయక్రగాంటు విధానాన్ని తిరిగి పరిశీలించడం అవసరమని భావించబడింది.

జిల్లాపరిషత్తులు, పంచాయితీ సమితులు కూడా చొరవతీసుకొని తమ బాధ్యతను నిర్వహించేటట్లు చూడవలసివున్నది. ఇందుకు అవసరమైతే శాసనం కూడా చేయాలి. ప్రభుత్వం ఏటా ఈ సంస్థలకు బ్లాకు గ్రాంట్లు ఇస్తూ, కళాశాలల విస్తరణకు కావలసిన అదనపు నిధులను సేకరించడంలో వాటికి స్వేచ్ఛ ఇచ్చి, అదనపు తరగతులు, సెక్షన్లు ప్రారంభించడం వంటి మామూలు విషయాలలో వాటికి ఇతోధిక నిర్ణయాధికారాలు కల్పించాలనే ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. విద్యకు సంబంధించిన ఒక సమగ్ర శాసనానికి శాఖవారు తుదిరూపమిస్తున్నారు. అందులో ఈ అంశాలన్నిటిని చేర్చడం జరుగుతుంది. ఈ బిల్లు సాధ్యమైనంత త్వరలో ప్రవేశపెట్టబడుతుంది.

తెలుగు అకాడమీ

కళలు, విజ్ఞానశాస్త్రం, వాణిజ్యకోర్సులకు ప్రాంతీయ భాషను బోధనా భాషగా ప్రవేశపెట్టి 1969-70 మొదటి సంవత్సరం ఇంటర్మీడియేటు తరగతి నుండి ఇందుకు సంబంధించిన పథకాన్నొకదాన్ని ప్రారంభించడానికి రాజ్యంలోని మూడు సాధారణ విశ్వవిద్యాలయాలు నిర్ణయించడం, ఉన్నత విద్య విషయంలో గమనించదగ్గ పరిణామం అని చెప్పాలి. గ్విన్ సంఘంవారి సిఫార్సులను పురస్కరించుకొని స్వయం పరిపాలనాధికారంగల తెలుగు అకాడమీ నెలకొల్పబడింది. ఇంటర్మీడియేటు తరగతులకు నిర్ణయించిన కోర్సు లన్నింటికి వర్తించే విధంగా ప్రాంతీయ భాషలో ఇంటర్మీడియేట్ కోర్సుకు పాఠ్యపుస్తకాలను తయారు చేసే బాధ్యతను ఇతర విషయాలతోపాటు ఈ సంస్థకు అప్పగించడం జరిగింది. తెలుగు అకాడమీ ఆధ్వర్యాన ప్రామాణికమైన 22 పాఠ్యపుస్తకాలు ఇది వరకే ప్రచురించబడ్డాయి. విశ్వవిద్యాలయ ఆచార్యులు, అధ్యాపకులు, తదితర నిపుణులు ఇందుకు ఎంతో కృషిచేశారు. వచ్చేసంవత్సరాలలో డిగ్రీ తరగతులకు ప్రాంతీయ భాషనే బోధనా భాషగా క్రమంగా ప్రవేశపెట్టడం జరుగుతుంది కనుక, ప్రాంతీయ భాషలో పాఠ్యపుస్తకాలను, నిర్దేశక గ్రంథాలను కూడ సమకూర్చాలని అకాడమీ ఆశిస్తున్నది. తెలుగు భాషాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయల దత్తవ్యసహాయాన్ని అందజేయడానికి సమ్మతించింది. ఈ సహాయం వచ్చే 6 ఏండ్లకు వర్తించగలదు. మొట్టమొదట రు. 10 లక్షల

మొత్తాన్ని కేంద్రం విడుదల చేసింది. ఇటీవల మరో రు. 28 లక్షలు మంజూరు చేసింది. ఉన్నత విద్యలో పాలనా భాషను బోధనా భాషగా చేయడానికి మున్ముందు తెలుగు అకాడమీ అధిక ప్రాముఖ్యాన్ని సంతరించుకోగలదు. రానున్న సంవత్సరాలలో రాజ్య ప్రభుత్వం ఈ సంస్థను పరిపాలనా విషయకంగాను, విద్యావిషయకంగాను కూడ పటిష్టం చేయడానికి ఉద్దేశిస్తున్నది.

విద్యాస్థాయి

విద్యావ్యవస్థాస్వరూపంలో ఇంతవరకు చర్చించిన అభివృద్ధి విషయాలు ముఖ్యమైనవే అయినప్పటికి విద్యాప్రమాణాన్ని మెరుగుపరిచడమనేది తప్పనిసరి అవుతుంది. విద్యా విషయకమైన కృషి అంతటిలోను అతి ప్రధానమైనదిగా దీనిని పరిగణించాలి. అందులోను ముఖ్యమైన పాఠశాల విద్యాదశలో ఇది మరింత ప్రాధాన్యత వహిస్తుంది. ఎదుచేతనంలేని పాఠశాల విద్య నశ్యసించే పిన్న వయస్కులు అధిక సంఖ్యాకులుగా వుంటారు. రాష్ట్ర విద్యాసంస్థ, విజ్ఞాన శాస్త్ర విద్యా విభాగం, ప్రగతి నిర్ధారక విభాగం సలహా సంస్థ ఈ విషయంలో ఇంతవరకు జరిగిన కృషి ప్రశంసనీయంగా వుంది. విద్యాపరిశోధన, శిక్షణ రంగంలో ఈ సంస్థలు జరిపిన ఉపయోగకరమైన కృషిని పటిష్టంచేసి, సమన్వయ పరచే ఉద్దేశంతో రాజ్యప్రభుత్వం ఇటీవల రాజ్య విద్యావిషయక పరిశోధన, శిక్షణ మండలి అనే సంస్థక్రిందకు ఈ నాలుగు విభాగాలను తీసికొని వచ్చింది రాజ్య స్థాయిలోని ఈ సంస్థ, స్వరూపాన్నిబట్టి, విద్యా విషయక లక్ష్యాన్నిబట్టి కేంద్ర స్థాయిలోని జాతీయ విద్యావిషయక పరిశోధన, శిక్షణ మండలిని పోలివుంటుంది. ఈ సంస్థ విద్యాశాఖ సంచాలక కార్యాలయానికి విద్యా విషయక విభాగంగా పని చేయడానికి ఉద్దేశించబడింది. విద్యావిషయక పరిశోధన, శిక్షణ విషయంలో ఈ సంస్థకు తన విధానాలను రూపొందించుకోవడానికి తగినంత అవకాశాన్నిచ్చే నిమిత్తం చట్టబద్ధమైన ప్రతిపత్తిని కల్పించాలని ఉద్దేశించబడింది ఈ విధంగా చేయడంవల్ల, ఈ సంస్థ పనిని గురించి ప్రతి సంవత్సరం విధాన మండలికి తెలియ జేయడానికి వీలుంటుంది. ఆ ప్రకారం విధాన మండలి ఎదుట అతిత్వరలో ఉంచనున్న ముసాయిదా విద్యాబిల్లులో సముచితమైన నిబంధనలు చేర్చబడ్డాయి. ఈ సంస్థలో ప్రస్తుతమున్న విద్యావిషయక పరిశోధన శాఖకు అదనంగా పాఠ్య పుస్తకాలు, వివిధ భాషలబోధన, పాఠ్యప్రణాళిక తయారీ, ఉపాధ్యాయవిద్య, మనస్తత్వశాస్త్ర విషయాలు వంటి విద్యా విషయక పరిశోధనలోని ముఖ్యమైన ఇతర రంగాలను ఈ సంస్థలో ప్రవేశ పెట్టడానికి సంకల్పించబడింది. ప్రతి శాఖలోను, ప్రతిస్థాయిలోను ఇటువంటి సంస్థను ఏర్పాటు చేసి విద్యాశాఖలోని అధికారులలో విద్యా విషయకంగా, సమగ్ర విషయజ్ఞానం కలిగివుండి ప్రతిభావంతులైనవారిని సిబ్బందిగా వేయాలనికూడా సంకల్పించబడింది. ఢిల్లీలో వున్న జాతీయ విద్యా విషయక పరిశోధన, శిక్షణ మండలి ప్రస్తుత సహకార పద్ధతిని పటిష్టం చేయడానికి ఆ సంస్థ సిబ్బందిలోగల జాతీయ, అంతర్జాతీయ నిపుణులనుండి వీలైనంత సహాయాన్ని పొందడానికికూడ ఉద్దేశించబడింది. పాఠశాల ఉపాధ్యాయులకు అన్ని స్థాయిలలోను ప్రత్యేకించి ఇప్పుడు సెకండరీ

పాఠశాలలకు నిర్ణయించిన ఏకీకృత పాఠ్యప్రణాళిక కుపయోగపడడానికి బోధనాత్మకమైన పద్ధతులను, ప్రగతి నిర్ధారక పద్ధతులను రూపొందించడానికికూడ ఈ సంస్థ సరియైన కార్యక్రమాన్ని చేపట్టుతుందని ఆశింపబడుతున్నది. ఈ లక్ష్య సాధనకోసం ఏకీకృత సదస్సుల పద్ధతులపై సదస్సులను ఏర్పాటు చేయవలసిందిగా ఈ సంస్థకు సలహా యివ్వబడుతుంది. ఇటువంటి ఏకీకృత సదస్సులను 1967 లో శాఖ జయప్రదంగా నిర్వహించింది. ఈ సంస్థకు ఒక సలహా మండలికూడ ఏర్పాటు చేయబడుతుంది. దానికి విద్యామంత్రి అధ్యక్షులుగా ఉంటారు. ప్రముఖ విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, ఇతర నిపుణులు అందులో ఉంటారు.

పరిపాలన, ప్రణాళిక

ఆంధ్రప్రదేశ్‌కు కాకలుదేరిన గట్టి పరిపాలనా యంత్రాంగం ఉన్నది. ఉమ్మడి మద్రాసు, కర్నూలు రాజధానిగాగల ఆంధ్ర, హైదరాబాదు-వెనుకటి యీమూడు రాజ్యాల సంచితానుభవాన్ని ఈ యంత్రాంగం సంక్రమింప చేసుకొన్నది. ఈ యంత్రాంగం కొంతవరకు ప్రాతకాలపు నాటిది కావడంచేత దాని ఆంతరిక వ్యవస్థా స్వరూపంలో ఎప్పటికప్పుడు హేతుబద్ధమైన మార్పులు అనవసరమైనప్పటికీ, గత పది సంవత్సరాలలో విద్యారంగంలో వచ్చిన పరిణామాల గతివేగానికి అనుగుణంగా వర్తించడానికి ఇది శక్తి సంపన్నమై ఉన్నది. 1965 లో జరిగిన పునర్వ్యవస్థీకరణ మూలంగా ప్రాంతీయ వ్యవస్థ రద్దు పరచబడింది. విద్యాసంబధమైన పరిపాలన, ప్రణాళికల విషయంలో జిల్లా సుస్థిర ప్రాతిపదికపై గూనిటుగా ఏర్పాటు చేయబడింది. దీనిని విద్యావేత్తలు మిక్కిలి వాంఛనీయమైన సంస్కరణగా హర్షించారు. ఈ సందర్భంలో మరొక ఆంశకూడ చెప్పవలసి ఉన్నది. ఈ పునర్వ్యవస్థీకరణలో జిల్లా స్థాయిలో పరిపాలనా కర్తవ్యాలు, విద్యాకర్తవ్యాలు వేరు చేయబడ్డాయి. ఇట్టి సంస్కరణ దేశమందలి మరే రాజ్యంలోగాని జరుగలేదు. అయితే, విద్యా సంబంధంగాను, పరిపాలనా పరంగాను ఈ పరిపాలనా యంత్రాంగంపై భవిష్యత్తులో ఉండగల బాధ్యతలను వహించేందుకు సమర్థమై ఉండడానికి వీలుగా దాని యోగ్యతను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకొంటూ అవసరమైన శక్తి స్తోమతలను దానికి సమకూర్చవలసి ఉంటుంది.

2. పరిపాలనా రంగంలో పరిష్కరించవలసిన అత్యవసర సమస్యలు ఏవంటే - (ఎ) సచివాలయం నుంచి సంచాలక కార్యాలయానికి, (బి) సంచాలక కార్యాలయంనుంచి జిల్లా స్థాయికి ఇంకా ఎక్కువ అధికారాలను ప్రదత్తం

చేయడం. ఈ విషయమై గణనీయమైన పురోగతి సాధించినప్పటికి ఇంకా సంస్కరణ చేయడానికి అవకాశమున్నది. ప్రభుత్వం దీనిని గురించి పరిశీలించ దలుస్తున్నది. భవిష్యత్తులో విద్యా పాలనకు సంబంధించి జిల్లా యూనిటు ప్రధానమైన భాగంగా రూపొందటం అవసరమని గుర్తించబడింది. పరిపాలనా ప్రణాళికలకు సంబంధించి ఆచరణరీత్యా జిల్లా విద్యాధికారి, ఆ ప్రాంతంలో కీలకమైన అధికారిగా వ్యవహరించవలసి వున్నది. ప్రస్తుతం జిల్లా విద్యాధికారుల సహాయకులు, గెజిటెడు ఇన్ స్పెక్టర్లు కేవలం పాఠశాలల వృత్తిగత పర్యవేక్షణకోసమే ఉద్దేశించబడ్డారు. అందుచేత జిల్లా విద్యాధికారులకు పరిపాలనా పరంగా కొంత సహాయం అవసరమై ఉండవచ్చు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో ఒక్కొక్క ఇన్ స్పెక్టరు 40 మొదలు 60 వరకు పాఠశాలలను పర్యవేక్షించవలసి వస్తున్నది. ఇప్పుడు నిర్ణయించిన పాఠశాలల సంఖ్య కార్యనిర్వహణకు సులభమైనదికాదని కనుగొనబడినందున ఇప్పటి పనిభారం గురించి పునఃపరిశీలించడం అవసరం. జిల్లా స్థాయిలో గెజిటెడు ఇన్ స్పెక్టర్లు విషయ ప్రాధాన్యంగల దృక్పథం వహించేటట్లు చేయడంగురించి ప్రభుత్వం పరిశీలించవలుస్తున్నది. డెప్యూటీ ఇన్ స్పెక్టర్లు ఒక్కొక్కరు 60 పాఠశాలలను తనిఖీ చేయవలసివున్నది. కాని ప్రస్తుతం వారిలో చాలా మంది ఇంకా ఎక్కువ పాఠశాలలను తనిఖీ చేయ వలసివస్తున్నది. అందుచేత వారి పని భారాన్నికూడా ఇదేవిధంగా హేతుబద్ధం చేయడం అవసరం.

వెంటనే శ్రద్ధ చూపవలసిన మరొక అంశం విద్యా ప్రణాళికారచన. అవసరమైన వివరాలు ముఖ్యంగా మధ్యమ స్థాయినుంచి, క్రింది స్థాయిలనుంచి అందుతున్నప్పటికి ప్రణాళికా రచన ఎక్కువగా పైస్థాయిలోనే జరుగుతున్నది అయితే అన్ని స్థాయిలలోను ప్రణాళికా అమలుతో సంబంధంగల వారందరికి తగినరీతిగా ప్రణాళికారచనలో భాగంవున్నపే తప్ప ఈ ప్రణాళిక చైతన్యవంతమూ, వాస్తవికమూ అయినది కాజాలదు. అందుచేత విద్యా ప్రణాళికలను జిల్లా స్థాయిలో రూపొందించడానికి తొలి యత్నం జరిగింది. విద్యా ప్రణాళికా రచనను విద్యా సంస్థ స్థాయికి తీసుకవెళ్ళడమే అంతిమ లక్ష్యం. ప్రణాళికా రచనను బుద్ధి కుశలతతోనూ, వాస్తవిక దృక్పథంతోను నిర్వహించడానికి గణాంక వివరాలు అతిముఖ్యమైనవి. అందుచేత విద్యాపరిపాలనలోని అన్ని స్థాయిలందును గణాంక సేకరణ ఏర్పాటును బాగా పటిష్టం చేయవలసి ఉన్నది. కనుక విద్యాశాఖ సంచాలకుని కార్యాలయంలోను, జిల్లా విద్యాధికార్ల కార్యాలయాలలోనుగల గణాంక విభాగాలను పటిష్టం చేయడం గురించి ప్రభుత్వం పరిశీలించ దలుస్తున్నది. వీటిని పటిష్టం చేయడంవల్ల ఆయా స్థాయిలలో

ప్రణాళికా రచనను ఖచ్చితంగాను, అర్థవంతంగాను చేయడానికి వీలుంటుంది. ప్రస్తుతం ప్రణాళికా రచన ఉపాధ్యాయులు, వస్తుసామగ్రి మున్నగు వాస్తవిక అంశాలను బట్టికాక చేరిన విద్యార్థులను, ఆర్థిక వినియోగాలనుబట్టి జరుగుతున్నది. ఈ పద్ధతిని మార్చటం అవసరమని కూడా భావించబడింది. ప్రణాళికకు ప్రధానమైన పథక యోచన, కార్యక్రమ రచన, అమలు, ప్రగతి నిర్ధారణ అనే అంశాలను దృష్టిలో వుంచుకొని విద్యా ప్రణాళికను సుస్థిరమూ, సమర్థవంతమూ అయిన ప్రాతిపదికపై సాగించడం ఎంతైనా అవసరం.

విద్యావిషయక ఆర్థిక పరిస్థితి

ప్రైవేటు సంస్థలు, స్థానిక సంస్థలు సెకండరీ విద్యావ్యయాన్ని తగినంతగా భరించలేకపోతున్నాయని ఇంతకుముందే చెప్పుకోవడం జరిగింది. విద్యపై అవుతున్న మొత్తంవ్యయం మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో రూ. 10,88,84,122 కాగా 1965-66 ఆఖరుకు రూ. 41,89,65,011 లకు పెరిగింది ఈ పెరుగుదల శాతం 288.5. విపరీతమైన ఈ పెరుగుదల అంతంత మాత్రంగావున్న రాజ్య ఆర్థికవ్యవస్థకు ఒక పెద్దభారం అనడంలో సందేహంలేదు ఈ పెరుగుదల మూలంగా ఉత్పన్నమైన క్లిష్ట పరిస్థితులను ప్రమాదరచవలసి ఉన్నది. పెరుగుదల పరిమాణంపైగాని స్వభావంపైగాని తగు నియంత్రణ లేకుండానే నికరమైన లోటును భర్తీచేసే ప్రస్తుత విధానంవల్ల అభివృద్ధిలో పొచ్చుతగ్గులేర్పడి ఆర్థిక నియంత్రణ కొరవడింది. సమస్థాయిలో క్రమబద్ధంగా విద్య అభివృద్ధి చెందేటట్లు చూడాలి. అంతేకాదు, ఈ అభివృద్ధి ప్రక్రియలో ప్రైవేటు సంస్థలు, స్థానిక సంస్థలు ఇతోధిక బాధ్యతాయుత భావంతో చురుకుగా పాల్గొనేటట్లు చూడాలి. ఇందుకుగాను స్థానిక సంస్థలకు ఇప్పుడు ఇస్తున్న గ్రాంట్లు బ్లాక్ గ్రాంటు రూపంలో వుండాలని ఒక సూచనచేయబడింది ప్రతి సమితికి లేదా పరిషత్తుకు 31-3-1969 నాటికి అయిన వ్యయం లేక గత మూడు సంవత్సరాల సగటు వ్యయం—వీటిలో ఏది ఎక్కువైతే అంత మొత్తం బ్లాకు గ్రాంటుగా ప్రభుత్వం లభింపజేయాలి. ఈ బ్లాకు గ్రాంటు 5 సంవత్సరాల కాలానికి నిర్ణయించబడుతుంది. అయితే ఏటా ఇంక్రిమెంట్లు మొదలైన మామూలు పద్దులక్రింద అయ్యే స్వల్పవ్యయం అదనంగా సమకూర్చబడుతుంది. ఇది మినహా బ్లాకు గ్రాంటులో మార్పు ఉండదు. 5 సంవత్సరాల కొకపర్యాయం దానిని పరిశీలించవచ్చును. ఈ పద్ధతి వల్ల కలిగే మరొక ప్రయోజనం ఏమిటంటే సద్దుబాట్ల విషయంలో స్థానిక సంస్థలకు ఇతోధిక స్వాతంత్ర్యం ఉంటుంది. అవి ప్రతిచిన్న విషయానికి ప్రభుత్వం పద్దకు పోవలసిన పని ఉండదు. ప్రస్తుతం స్థానిక సంస్థలు స్వల్పవిషయాలకు కూడా విద్యాశాఖ సంచాలకుని నుండిగాని, ప్రభుత్వంనుండిగాని ఉత్తరువులను

పొందవలసి ఉన్నది. దీనివల్ల ఎంతో ప్రాధ్యం బరుగుతుండడమే కాకుండ సమయం, శక్తి వృథా అవుతున్నాయి. ప్రజాస్వామిక వికేంద్రీకరణ లక్ష్యంగా పెట్టుకోవడంవల్ల ప్రభుత్వం విధాన సంబంధమైన ముఖ్యవిషయాలను మాత్రమే నిర్ణయించాలని భావించబడింది. స్థూలంగా విద్యాప్రమాణాలు, పాఠ్యగ్రంథాల నిర్ణయం, పరీక్షల నిర్వహణ, అభివృద్ధి సాధారణ నిర్దేశం, విద్యా విధానంవంటి ముఖ్యవిషయాలను ప్రభుత్వం అట్టిపెట్టుకొని మామూలు స్వభావంగల కేవల పరిపాలక విషయాలను పూర్తిగా స్థానిక సంస్థలకు వదలివేయవలసి ఉంటుంది. లెక్కలను సకాలంలో కట్టుదిట్టంగా ఆడిటుచేయడం, ఖ్లాకు గ్రాంటు నిధులను మరేయితర కార్యానికి వినియోగించరాదని శాసనబద్ధంగా నిర్ణయించడం జరిగినట్లయితే గత రెండు సంవత్సరాలలో ఎదురైన ఇబ్బందులనేకం తొలగిపోగలవు.

పైన తెలిపిన వ్యయంలో దాదాపు 90 శాతం ఉపాధ్యాయుల వేతనాలక్రిందనే అవుతుంది. మిగతా 10 శాతం ఆగంతుక వ్యయాలక్రింద ఖర్చవుతుంది. కాబట్టి రాజ్య వనరులనుండి విద్యను ప్రమాణవంతమూ అర్థయుక్తమూ చేయడానికి సంబంధించిన అంశాలపై ఖర్చుపెట్టేందుకు మిగిలేది అత్యల్పం—అని స్పష్టమవుతూనే ఉన్నది. విద్య విషయంలో ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి వున్నప్పటికీ, సమాజం విద్యాకార్యక్రమంతో సన్నిహిత సంబంధం ఏర్పరచుకొని శక్తికొలది తోడ్పాటు ఇవ్వటం ఆవశ్యకమనడం నిర్వివాదం. అందుచేత పాఠశాల అభివృద్ధి విషయంలో మునుపటికంటె పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని ప్రారంభించి అమలుపరచడం అవసరం. దీనిదృష్ట్యా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని మరింత శక్తివంతంగా చేపట్టాలని సంకల్పిస్తున్నది. ఇందుకుగాను తమిళనాడులో పాఠశాల అభివృద్ధి కార్యక్రమాన్ని గురించి అధ్యయనం చేసేనిమిత్తం ఒక అధికారిని పంపడం జరిగింది. వనరులను పెంపుచేసుకోవచ్చును లేదా అదనపు పన్నులను వేయవచ్చుననే సముచిత సూచనకూడా ఉన్నది. ప్రస్తుతం ఆంధ్రప్రాంతంలో రూపాయికి 12 పైసల చొప్పున విద్యా పన్ను విధించబడుతున్నది. తెలంగాణాలోని పంచాయతిసమితి ప్రాంతంలో 20 పైసల చొప్పున స్థానిక పన్ను విధించబడుతున్నది. వీటిని పెంచడం సబబుగా ఉండగలదని భావించబడుతున్నది. ఆంధ్ర ప్రాంతంలోని పురపాలక సంఘాలు విధిస్తున్న మాదిరిగా తెలంగాణాలోని పురపాలక సంఘాలు విద్యాపన్నును విధించడంలేదు. స్థానిక సంస్థలు తమ ఆదాయాలను పెంపు చేసుకోడానికి గల అవకాశాన్ని పరిశీలించడంద్వారా విద్యనిమిత్తం అదనపు వనరులను ఏర్పరచుకొనే విషయం గురించి పరిశీలించడానికి ప్రభుత్వం సంకల్పిస్తున్నది. త్వరలో ప్రభుత్వం విధానమండలికి సమర్పించదలచుచున్న ముసాయిదా విద్యాబిల్లులో ఈ విషయమై ప్రారంభకృషి జరిగింది.

Government are also giving serious consideration to the question of implementing further measures of Land Reform. Regulations have been made for the abolition of the Muttadari and Malguzari tenures which are prevalent in the Visakhapatnam and East Godavari districts and in the Bhadrachalam area of the Khammam district, and with these we have completed measures for the abolition of all intermediary tenures in the State. The taking over of surplus lands under the Andhra Pradesh Ceilings on Agricultural Holdings Act is also being included in the Annual Plan for 1970-71. Government have also decided to suitably amend the Tenancy Law in the Andhra area of the State so as to achieve considerable reduction in the level of rents payable by the tenants and to confer certain other benefits on them and to bring forward legislation in this regard in the current session.

When I last addressed you of the firm resolve of the Government to safeguard the legitimate interests of the people of Telengana region and to promote the development of that region and of the eight point programme announced by the Prime Minister in this regard. The various measures undertaken in pursuance of the eight point programme are under implementation and the Government, for their part, are anxious to fulfil the programme as expeditiously as possible. In particular, the decisions of the Government of India on the Telengana surpluses and the enlargement of the powers of the Regional Committee are eagerly awaited.

The Central and State Advisory Committees, to whom I had referred in my previous address, have considered representations from 886 Gazetted Officers and 2,718 Non-Gazetted Officers in regard to their grievances relating to equation of posts, preparation of common gradation lists, etc. On the basis of their recommendations the Government of India have communicated their decisions in respect of 630 Gazetted Officers and 2,493 Non-Gazetted Officers, and the State Government are pursuing action in accordace there with. The preparation of common gradation lists has been completed in respect of 2,182 Gazetted Officers and 15,947 Non-Gazetted Officers leaving the services of only 1,374 Gazetted Officers and 131 Non-Gazetted Officers to be integrated.

